‘TELUGU VERSION’

सत्यमेव जयते

Competition Act, 2002

పోటీ చట్టం, 2002

# పోటీ తత్వం



## విశాల హితం కోసం నిష్పాక్షిక పోటీ

Fair Competition
For Greater Good

भारतीय प्रतिस्पर्धा आयोग

COMPETITION COMMISSION OF INDIA

# దార్శనికత

వ్యాపారాలు నిష్పాక్షికంగా, పోటీతత్వంతో మరియు వినూత్నంగా వుండేలా ప్రేరేపించే ఒప్పందాలను కుదుర్చుకొని, అమలు చేయడం ద్వారా పోటీ సంస్కృతికి వీలు కల్పించడం; వినియోగదారుల సంక్షేమాన్ని మెరుగుపరచడం; ఆర్థిక వృద్ధికి మద్ధతును అందించేందుకు దోహదపడే విధానాలను ప్రోత్సహించి, స్థిరపర్చడం.

# మిషన్ 2020

ఈ క్రింది వాటి ద్వారా శక్తివంతమయిన పోటీ వాతావరణాన్ని కల్పించాలని భారత ప్రతిస్పర్ధ సంఘం ఉద్దేశిస్తున్నది.

- ❖ వినియోగదారులు, పరిశ్రమ, ప్రభుత్వం, అంతర్జాతీయ ప్రాధికార సంస్థలతో కలుపుకొని భాగస్వాములందరితో క్రియాశీలకంగా నిమగ్నం కావడం.

- ❖ అత్యధిక సామర్ధ్య స్థాయిలతో ఒక ప్రత్యేక విజ్ఞాన సంస్థగా వుండటం.

- ❖ అమలులో వృత్తిపర నైపుణ్యత, పారదర్శకత, నిర్ణయాత్మకత, జ్ఞానాన్ని కలిగి ఉండటం.

# గమనిక

భారత ప్రతిస్పర్థ సంఘం (సిసిఐ) యొక్క పోటీ వాదం, అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఈ క్విక్ గైడ్‌ను ప్రచురించడమయింది. దానిలోని విషయాంశాలను ఏ విధంగానూ సంఘం అధికారిక అభిప్రాయాలుగా పరిగణించరాదు. ఎప్పటికప్పుడు సవరించబడిన 2002, ప్రతిస్పర్థ చట్టంను జాగ్రత్తగా అధ్యయనం చేయవలసిందిగానూ, అవసరమైన చోట న్యాయ సలహా పొందవలసిందిగానూ పాఠకులకు సలహా ఇవ్వడమయింది.

# పోటీవాదం

## విషయాంశాలు


| | | | |
|---|---|---|---|
| 1. | పోటీ అనువర్తన | | 9 |
| | - | సంస్థలచే అనువర్తన ఏర్పాట్లు | 10 |
| | - | దర్యాప్తుల కోసం ఉద్యోగులను సిద్ధం చేయడం | 17 |
| | - | హానిగల ఉద్యోగుల మరియు డివిజన్లను గుర్తించడం | 18 |
| | - | గోప్యత | 18 |
| 2. | ఏ విధంగా సమాచారాన్ని దాఖలు చేయాలి | | 25 |
| | - | సమాచారాన్ని ఎవరు దాఖలు చేయవచ్చు ? | 26 |
| | - | ఏయే విషయాలపై సమాచారాన్ని దాఖలు చేయవచ్చు ? | 26 |
| | - | పోటీ నిరోధక ఏర్పాట్లపై 2002, పోటీ చట్టంలో ఉన్న నిర్దిష్ట నిబంధనలు ఏమిటి ? (చట్టాన్ని సవరించిన విధంగా) | 26 |
| | - | ఆధిపత్య స్థితి దుర్వినియోగంపై 2002, ప్రతిస్పర్థ చట్టంలో ఉన్న నిర్దిష్ట నిబంధనలు ఏమిటి ? | 27 |
| | - | భారత ప్రతిస్పర్థ సంఘం సమక్షంలో సమాచారాన్ని ఏ విధంగా దాఖలు చేయాలి ? | 28 |
| | - | ఎవరికి పంపాలి మరియు ఎక్కడ దాఖలు చేయాలి ? | 29 |
| | - | చెల్లించాల్సిన రుసుముల వివరాలు ఏమిటి ? | 30 |
| | - | రుసుమును ఏ విధంగా చెల్లించాలి ? | 30 |
| 3. | సంస్థల కూటమి | | 32 |
| | - | ఉపోద్ఘాతం | 33 |
| | - | సంస్థల కూటమి అంటే ఏమిటి ? | 33 |
| | - | అదనపు – ప్రాదేశిక అందుబాటు | 35 |
| | - | సంస్థల కూటములు – ఊహించిన ప్రమాదాలు | 35 |
| | - | సంస్థల కూటముల సాధారణ లక్షణాలు | 36 |
| | - | సంస్థల కూటముల ఏర్పాటుకు అనువైన పరిస్థితులు | 36 |
| | - | సంస్థల కూటములపై విచారణ | 37 |
| | - | సంఘం అధికారాలు | 38 |
| | - | ఉదారత పథకం | 38 |
| | - | మధ్యంతర ఉత్తర్వు | 39 |
| | - | అప్పీళ్లు | 39 |
| 4. | బిడ్ – రిగ్గింగ్ | | 40 |
| | - | ఉపోద్ఘాతం | 41 |
| | - | బిడ్ – రిగ్గింగ్ అంటే ఏమిటి ? | 41 |
| | - | బిడ్ – రిగ్గింగ్ అనేది పోటీ నిరోధకం | 42 |

| | | | |
|---|---|---|---|
| | - | బిడ్ – రిగ్గింగ్ రూపాలు | 43 |
| | - | బిడ్ రద్దు | 43 |
| | - | పరిపూరక బిడ్డింగ్ | 43 |
| | - | బిడ్ రోటేషను | 44 |
| | - | సబ్ – కాంట్రాక్టింగ్ | 44 |
| | - | కొన్ని అనుమానాస్పద ప్రవర్తన నమూనాలు | 44 |
| | - | బిడ్ – రిగ్గింగ్ పై విచారణ | 45 |
| | - | సంఘం అధికారాలు | 46 |
| | - | జరిమానా | 46 |
| | - | మధ్యంతర ఉత్తర్వు | 47 |
| | - | అప్పీళ్లు | 47 |
| 5. | పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ | | 48 |
| | - | పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ | 49 |
| | - | పబ్లిక్ ప్రొక్యూర్ మెంట్‌లో పోటీ సమస్యలు | 49 |
| | - | పబ్లిక్ ప్రొక్యూర్ మెంట్‌లో పోటీ ప్రాముఖ్యత | 51 |
| | - | పబ్లిక్ ప్రొక్యూర్ మెంట్‌లో పోటీ ఏజెన్సీ పాత్ర | 51 |
| | - | కుమ్మక్కు ఒప్పందానికి దోహదపడే పరిశ్రమ, ఉత్పత్తి మరియు సేవల లక్షణాలు | 53 |
| | - | బిడ్ – రిగ్గింగ్ హెచ్చరిక సంకేతాలు | 55 |
| | - | బిడ్ – రిగ్గింగ్ ను కనుగొనడానికి అదనపు చెక్ – లిస్టు | 58 |
| | - | బిడ్ – రిగ్గింగ్ హానిని తగ్గించడానికి కార్యవిధానం | 59 |
| | - | పోటీ వక్రీకరణకు కారణమయ్యే ఇతర అంశాలు | 62 |
| | - | పర్యవసానాలు | 63 |
| 6. | ఆధిపత్యాన్ని దుర్వినియోగపరచడం | | 64 |
| | - | ఉపోద్ఘాతం | 65 |
| | - | ఆధిపత్యం అంటే ఏమిటి ? | 65 |
| | - | సంబంధిత మార్కెట్ | 66 |
| | - | ఆధిపత్య స్థితిని నిర్ధారించే అంశాలు | 66 |
| | - | ఆధిపత్య దుర్వినియోగం | 67 |
| | - | దోపిడి మరియు మినహాయింపు ప్రవర్తన | 68 |
| | - | ఐ.పి.ఆర్.లు మరియు ఆధిపత్య దుర్వినియోగం | 70 |
| | - | ఆధిపత్య దుర్వినియోగంపై విచారణ | 70 |
| | - | సంఘం అధికారాలు | 71 |

| | | | |
|---|---|---|---|
| | - | మధ్యంతర ఉత్తర్వు | 72 |
| | - | అప్పీళ్లు | 72 |
| | - | నష్టపరిహారం (53 ఎన్ విభాగం) | 72 |
| 7. | | కాంబినేషన్లు | 73 |
| | - | ఉపోద్ఘాతం | 74 |
| | - | కాంబినేషను అంటే ఏమిటి ? | 74 |
| | - | చట్టరీత్యా కాంబినేషను పరిధులు | 74 |
| | - | మినహాయింపు ప్రకటనలు | 76 |
| | - | సాధారణంగా నోటీసు దాఖలు చేయాల్సిన అవసరం లేని వాటి విషయంలో కాంబినేషన్లు | 77 |
| | - | కాంబినేషను నోటీసు | 79 |
| | - | పిఎఫ్ఐ.లు, విసిఎఫ్.లు, మొదలైన వాటి ద్వారా సేకరణ లేదా ఆర్థిక సహాయ సదుపాయం | 80 |
| | - | కాంబినేషన్ దర్యాప్తు కోసం కార్యవిధానం | 80 |
| | - | పోటీపై న్యాయంగా విచారించదగిన ప్రతికూల ప్రభావ మదింపు | 81 |
| | - | అప్పీళ్లు | 82 |
| 8. | | ఉదారత | 83 |
| | - | ఉపోద్ఘాతం | 84 |
| | - | ఉదారత కార్యక్రమం | 85 |
| | - | నిబంధన – 2009, భారతీయ ప్రతిస్పర్థ సంఘం (తక్కువ జరిమానా) నిబంధనావళి | 87 |
| | - | గోప్యత | 90 |
| | - | ముగింపు | 90 |
| | - | సంఘాన్ని ఎలా సంప్రదించాలి | 91 |
| | - | అనుబంధం – I | 92 |
| | - | అనుబంధం – II | 94 |
| 9. | | తరచుగా అడిగే ప్రశ్నలు | 101 |
| | - | మార్కెట్ లో పోటీ అంటే ఏమిటి ? | 102 |
| | - | మనకు మార్కెట్ లో పోటీ ఎందుకు అవసరం ? | 102 |
| | - | అనుచిత పోటీ అంటే అర్థం ఏమిటి ? | 102 |
| | - | ప్రతిస్పర్థ చట్టం మరియు విధానంలో ఏమి ఉంటాయి ? | 102 |
| | - | 2002, ప్రతిస్పర్థ చట్టం యొక్క లక్ష్యాలు ఏమిటి ? (సవరించినట్లుగా) (చట్టం) | 103 |
| | - | చట్టంలోని లక్ష్యాలను ఎలా సాధించాలి ? | 103 |
| | - | సిసిఐ కర్తవ్యాలు ఏమిటి ? | 103 |
| | - | చట్టరీత్యా “ఒప్పందం” అంటే ఏమిటి ? | 103 |

| | | | |
|---|---|---|---|
| | - | పోటీ నిరోధక ఒప్పందం అంటే ఏమిటి ? | 104 |
| | - | ఆధిపత్య దుర్వినియోగంలో ఏమి చేరి ఉంటాయి ? | 104 |
| | - | పోటీ నిరోధక ఒప్పందాలు / ఆధిపత్య దుర్వినియోగంపై సంఘం ఎప్పుడు విచారణ ప్రారంభించవచ్చు ? | 105 |
| | - | సమాచారం ఎవరు అందిస్తారు ? | 105 |
| | - | విచారణ కోసం ఎవరు నిర్దేశిస్తారు ? | 105 |
| | - | సంఘం స్వంతంగా విచారణ ప్రారంభించవచ్చా ? | 105 |
| | - | సంఘం విచారణ ఏ విధంగా చేపడుతుంది ? | 106 |
| | - | దర్యాప్తు తరువాత సంఘం ఏమి చేస్తుంది ? | 106 |
| | - | పోటీ నిరోధక ఒప్పందాలు మరియు ఆధిపత్య దుర్వినియోగం అయిన సందర్భంలో సంఘం ఏ ఉత్తర్వులను జారీ చేయవచ్చు ? | 106 |
| | - | చట్టరీత్యా కాంబినేషన్ అంటే ఏమిటి ? | 107 |
| | - | కాంబినేషన్ల విషయంలో పరిధులు ఏమిటి ? | 107 |
| | - | ఒక సంస్థ విలీనానికి ప్రతిపాదిస్తున్నప్పుడు సంఘానికి తెలియజేయాలా ? | 109 |
| | - | కాంబినేషను అమలులోకి రావడానికి నిర్బంధ నిరీక్షణ కాలం ఉంటుందా ? | 109 |
| | - | కాంబినేషన్లను దర్యాప్తు చేయడానికి కార్యవిధానం ఏమిటి ? | 110 |
| | - | ఒక కాంబినేషను విషయంలో సంఘం ఎలాంటి ఉత్తరువులను జారీ చేయవచ్చు ? | 110 |
| | - | పోటీ నిరోధక ఒప్పందంపై సమాచారం ఇచ్చే ఎవరేని వ్యక్తికి సంబంధించి ఏదేని ఉదారతను కల్పించడమవుతుందా ? | 110 |
| | - | పార్టీల తరపున సంఘం సమక్షంలో ఎవరు ప్రాతినిధ్యం వహిస్తారు ? | 110 |
| | - | ఒక పోటీ విధానంపై ఎవరు నిర్దేశం చేయవచ్చు ? | 111 |
| | - | పోటీ అంశంపై ఎవరు నిర్దేశం చేయవచ్చు ? | 111 |
| | - | చట్టబద్ధ ప్రాధికార సంస్థకు ప్రతిస్పర్థ సంఘం నిర్దేశాన్ని చేయవచ్చా ? | 111 |
| | - | ప్రతిస్పర్థ సంఘం యొక్క ఏదేని ఉత్తర్వుపై అప్పీలు నిబంధనలు ఏమిటి ? | 111 |
| | - | సమాచారం ఎలా దాఖలు చేయాలి ? | 111 |
| | - | నిర్ధారిత రుసుములు ఏమిటి ? | 112 |
| భారతీయ ప్రతిస్పర్థ సంఘం ప్రకటించిన నిబంధనలు | | | 113 |

# పోటీ అనువర్తన

# పోటీ అనువర్తన

## సంస్థల కోసం పోటీ అనువర్తన కార్యక్రమం

**2002**, ప్రతిస్పర్థ చట్టం (చట్టం) అనువర్తన కోసం సంస్థలు సూచించిన ఏర్పాటు :

**సంస్థలచే అనువర్తన ఏర్పాట్లు :**

**పోటీ అనువర్తన యొక్క అర్థం, పరిధి :-**

పోటీ అనువర్తన కార్యక్రమం (కాంపిటిషన్ కంప్లియన్స్ ప్రోగ్రాం) అంటే వ్యాపారం జరిగేలా చూడటానికి అంటే; యాజమాన్యం, వ్యక్తిగత ఉద్యోగులు స్వచ్ఛందంగా ప్రతిస్పర్థ చట్టాన్ని అనుసరించడానికి చేసిన ఒక లాంఛనప్రదమైన అంతర్గత రూపకల్పన అని అర్థం. తెలిసో లేదా తెలియకనో చట్టాన్ని ఉల్లంఘించే ప్రమాదాన్ని నివారించడానికి ఉద్దేశించడమయింది. వ్యాధిని నయం చేసుకునే కంటే నివారణయే మెరుగైనది అనే సూత్రంపై ఆధారపడి వుంది.

మార్కెట్ సమర్థతను తగ్గించేవిగా లేదా వినియోగదారునికి నష్టం కలిగించే ధరల నిర్ణయం, ప్రవేశానికి అడ్డంకులు కల్పించడం, దిగుబడిలో స్థిరమైన తగ్గుదల, మార్కెట్ల కేటాయింపు, బిడ్-రిగ్గింగ్, నిబంధనతో కూడిన విక్రయాలు, దోపిడీ ధరలు, విచక్షణాత్మక ధరలు మున్నగు వంటి పోటీ వ్యతిరేక ప్రవర్తనకు సంస్థలు పాల్పడకూడదు.

చట్టం ఆర్థిక ఏజెంట్లందరికి వర్తింపు అవుతుంది అంటే; ఉత్పత్తిదారులు, సర్వీస్ ప్రొవైడర్లు, వ్యాపారులు, విక్రయదారులు, కొనుగోలుదారులకు వర్తిస్తుంది. ఇందులో "సంస్థల సమాఖ్య", వాణిజ్య కార్యకలాపాలలో నిమగ్నమయిన ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ శాఖలు కూడా చేరి వుంటాయి. వ్యాపార సమాఖ్య సభ్యులు ప్రత్యేకంగా పోటీదారులుగా ఉంటారు. సమాఖ్య కార్యకలాపాలలో / సమాఖ్య సమావేశాలలో పాల్గొనేటప్పుడు ప్రతిస్పర్థ చట్టం ఉల్లంఘన ప్రమాద విషయమై జాగ్రత్తగా ఉండాలి. వాటి ప్రవర్తన వల్ల వాటి శాసించే స్థితికి ఎటువంటి భంగం ఏర్పడకుండా శాసించే సంస్థలు ప్రత్యేక బాధ్యత కలిగివుంటాయి. అదేవిధంగా, ఏదేని భాగాన్ని సంపూర్తి చేసే ముందు సంస్థలు చట్టంలోని సముచిత నిబంధనలను కూడా అనుసరించాలి. విచారణ, దర్యాప్తు, తనిఖీ, జప్తు సమయాలలో అనువర్తన కోసం సరియైన ప్రక్రియలను నిర్థిష్టపరచాలి. ఏదేని చట్ట ఉల్లంఘనను గుర్తించిన సందర్భంలో సిసిఐకి సత్వరమే తెలియజేయాలి.

**1) పోటీ అనువర్తన కార్యక్రమం (సిసిపి) అంటే ఏమిటి ?**

జ) చట్టంలోని నిబంధనలను పాటించడానికి సంస్థ తన వంతుగా చేసే క్రియాశీలక ప్రయత్నాలు అనువర్తనలో చేరివుంటాయి. చట్టంలోని నిబంధనలను తెలిసో లేదా తెలియకనో ఉల్లంఘించకుండా చూడటానికి సంస్థ అవసరమైన, పటిష్ట చర్యలను తీసుకుంటే, సదరు సంస్థ సిసిపిని పాటిస్తుందని చెప్పవచ్చును.

**2) సిసిపి లక్ష్యాలు ఏమిటి ?**

జ) దిగువ పేర్కొన్న మూడు ప్రధాన లక్ష్యాలు సిసిపి కలిగివుంటుంది.

(i) చట్టం అంటే 2002, ప్రతిస్పర్ధ చట్టం అందులో నిర్దిష్టపరచిన నియమ, నిబంధనలు ఆదేశాల ఉల్లంఘనను నివారించడం.

(ii) అనువర్తన సంస్కృతిని ప్రోత్సహించడం.

(iii) మెరుగైన కార్పొరేట్ పౌరసత్వాన్ని ప్రోత్సహించడం.

**3) సిసిపిని నిర్వహించడంలో వున్న లాభాలేమిటి ?**

జ) స్థూలంగా, ఈ క్రింది లాభాలు సిసిపి అందిస్తుంది.

- సంస్థ అంతటికి అనువర్తన సంస్కృతిని అలవరుస్తుంది. తద్వారా ఇది వ్యాపార వృద్ధిగా పనిచేస్తూ వ్యాపారానికి అనుకూలమైన ప్రయోజనాలను చేకూర్చుతుంది.
- ముందస్తు దశలోని ఏదేని ఉల్లంఘనను కనుగొనడానికి, వారి ప్రయోజనం మేరకు దిద్దుబాటు చర్యలు తీసుకొనడానికి వీలు కల్పించడం ద్వారా పోటీ ప్రయోజనాలను సంస్థకు సమకూర్చుతుంది.
- పేరు ప్రతిష్టలు పెరగడానికి, సౌహార్ద నిర్మాణానికి సంస్థలకు సహాయపడుతుంది. చట్టపు నిబంధనలను ఉల్లంఘించిన సంస్థలు వారి పేరు ప్రతిష్టలకు నష్టం కలిగిస్తూ సంవత్సరాలుగా శ్రద్ధగా నిర్మించుకున్న మార్కెటింగ్, బ్రాండ్ అభివృద్ధికి విఘాతం కలిగిస్తాయి.
- వ్యాజ్యం, రెగ్యులేటరీ ప్రమేయపు వ్యయాలు, ప్రతికూల ప్రభావాలను నివారిస్తుంది లేదా తగ్గిస్తుంది.

- సంస్థలు సామాజిక స్పృహను, ఆర్థిక నైతికతను, జాతీయ ప్రయోజనాలు కలిగివుండేలా ఏర్పాటు అవుతాయి.
- పటిష్టమైన సిసిపి ఉండటం వల్ల ఉల్లంఘనను నివారించదగు శిక్ష తీవ్రతను పరిమితం చేసే యాజమాన్యం ఆసక్తిని కనబరుస్తుంది.

**4) అనువర్తన లేని పక్షంలో ప్రధాన వ్యయాలలో కొన్ని వ్యయాలేమిటి ?**

జ) అనువర్తన లోపించడం వల్ల సంస్థలకు ఎంతో నష్టం పరిణమించవచ్చును. అనువర్తన లేని సంస్థల విషయంలో దోష నిర్ధారణ అవకాశాలు అధికంగా ఉంటాయి. పర్యవసానంగా సంస్థకు ఈ క్రింద పేర్కొన్న ఏదో ఒక నష్టం వాటిల్లవచ్చు.

- ఎంతో వ్యయ ప్రయాసలతో నిర్మించుకున్న ఖ్యాతికి విఘాతం.
- **భారీ జరిమానాలు** :- గత మూడు సంవత్సరాల ఉల్లంఘనకు, పోటీ వ్యతిరేక ఒప్పందాలకు, ఆధిపత్య దుర్వినియోగానికి టర్నోవర్ సగటులో పది శాతం. సంస్థల కూటమికి సంబంధించి, సంస్థల కూటమిలోని ప్రతి సభ్యునిపై ద్రవ్య జరిమానాను విధించే నిబంధనలు ఉన్నాయి. ఇట్టి జరిమానా ప్రతి సంస్థల కూటమి కొనసాగింపు ప్రతి సంవత్సరం కోసం లాభాలలో మూడు రెట్ల వరకు లేదా అట్టి సంస్థల కూటమి కొనసాగింపు ప్రతి సంవత్సరానికి టర్నోవర్ లో పది శాతం ఏది ఎక్కువైతే దానిని విధించడమవుతుంది. ఎక్సెల్ క్రాప్ కేర్ లిమిటెడ్ వర్సెస్ సిసిఐ & ఏఎన్ఆర్ కేసు (2014లోని నెం. 53-55, 2874, 2922 సివిలు అప్పీళ్లు) లో 08-05-2017 తేదీగల సుప్రీం కోర్టు ఆదేశం దృష్ట్యా, ఉల్లంఘన వల్ల నష్టపోయిన ప్రస్తావనలోని ఉత్పత్తులు, సర్వీసులకు సంబంధించిన సంస్థ టర్నోవర్ పై జరిమానాను విధించడమవుతుంది.
- ఆధిపత్య దుర్వినియోగం వల్ల ఆధిపత్య సంస్థ విభజనకు సంఘం ఆదేశించడానికి కూడా దారితీస్తుంది.
- సంఘం ఉల్లంఘనను నిర్ణయించినట్లయితే నష్టపోయిన పార్టీలు నష్టపరిహారం కోసం జాతీయ కంపెనీ న్యాయ అప్పిలేటు ట్రిబ్యునల్ (ఎన్.సి.ఎల్.ఏ.టి) ని సంప్రదించవచ్చును. ప్రమేయమున్న ఉల్లంఘన తరహా ఆధారంగా పరిహారం చాలా భారీగా ఉండవచ్చును.
- ప్రతిస్పర్థ చట్టపు ఉల్లంఘన కేసులను పరిష్కరించడంలో వనరుల వృథా.
- సమర్థ వినియోగదారులు / పెట్టుబడిదారులు / జాయింట్ వెంచర్ భాగస్వాములు వైదొలగడం వల్ల వ్యాపారంలో నష్టం.

**5) ప్రతిస్పర్థ చట్టం అనువర్తన ప్రయోజనాలు ఏమిటి ?**

జ) అనువర్తన ప్రయోజనాలను దిగువ పేర్కొనడమయింది :

- జరిమానాలను నివారించడానికి లేదా జరిమానా స్థాయిని తగ్గించడానికి తోడ్పడుతుంది.
- చెల్లని సమర్ధ ఒప్పందాలను నివారించవచ్చును.
- నష్టపరిహారం కోసం సమర్ధ కార్యాచరణను నివారించవచ్చును.
- ఇతరత్రా నివారించదగిన అనేక పరోక్ష వ్యయాలను నివారించవచ్చును.
- చట్టంలోని "ఉదారత" నిబంధనల వల్ల ప్రయోజనాలకు తోడ్పడుతుంది.
- ఉద్యోగులలో ప్రతిస్పర్థ చట్టంపై అవగాహనను పెంచడానికి తోడ్పడుతుంది.

**6) సిసిపిలోని అంశాలు ఏమిటి ?**

జ) సరియైన విధంగా రూపొందించిన మరియు తగిన అనువర్తన కార్యక్రమం సంబంధిత సంస్థలు ఎదుర్కొనే వ్యాపార వాస్తవాలను పరిష్కరిస్తుంది.

మార్కెట్ లో పరిస్థితి ప్రధాన అంశంగా వుంటుంది – చట్టంలో నిర్వచించిన విధంగా ఆధిపత్య సంస్థగా వుందా. ఆధిపత్య సంస్థ మార్కెట్‌లో తన ప్రవర్తన గురించి ప్రత్యేకంగా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఆధిపత్య సంస్థల కొన్ని రకాల ప్రవర్తనలను చట్టం స్పష్టంగా నిషేధిస్తుంది. బృంద ఆధిపత్యాన్ని కూడా చట్టం గుర్తిస్తుంది. జాగ్రత్తగా నివారించదగు ప్రవర్తన తరహా గుర్తించి ప్రత్యేకించి సీనియర్ కార్యనిర్వాహకులు, ఉద్యోగులకు అవగాహన కల్పించే అంశాన్ని తప్పనిసరిగా ప్రతి ఆధిపత్య సంస్థ చేపట్టాలి.

ఒప్పందాలు కుదుర్చుకునే సంస్థలు లేదా ఒప్పందాల సంప్రదింపుల ప్రక్రియలో వున్న సంస్థలు, ప్రత్యేకించి పోటీదారులతో ఒప్పందాల విషయంలో చట్టానికి అనుకూలంగా ఒప్పందాలు కుదుర్చుకునేలా చూడటానికి జాగ్రత్తలు చేపట్టాలి.

పరిశ్రమ / వ్యాపార సమాఖ్యల సభ్యులుగా వున్న సంస్థలు ప్రతిస్పర్థ చట్టం గురించి స్పష్టమైన అవగాహన కలిగివుండాల్సిన అవసరం ఉంది.

అనుదిన ప్రాతిపదికన ఆచరణయోగ్యమైనదిగా ఉండేలా చూడటానికి అనువర్తన కార్యక్రమాన్ని అమలుపరచాలి. అనుదిన ప్రాతిపదికన పనిని నిర్వహించే, న్యాయపరంగా శిక్షణలేని ఉద్యోగులకు ఒక ఆధునిక న్యాయ ఒప్పందం సముచితమైన డాక్యుమెంట్ కాకపోవచ్చును.

ప్రతి సంస్థ కోసం అనువర్తన కార్యక్రమం సదరు సంస్థకు సరిపడే విధంగా ఉండాలి, అసంబద్ధ కార్యక్రమం ప్రయోజనాన్ని చేకూర్చడం జరగదు.

కంపెనీ మార్కెటు స్థితిని ప్రతిబింబించే ఆచరణయోగ్యమైన మార్గదర్శకాలు లభ్యంగా ఉండాలి.

మార్గదర్శకాలలో వర్తింపయ్యే కొన్ని అంశాలు :

- ఎప్పటికీ నిషేధించబడే బహిర్గత చర్చల రకాలు (ఉదాః ధరలు).
- న్యాయబద్ధంగా మార్పిడి చేసుకోదగిన సమాచారంపై మార్గదర్శకాలు రహస్యమైన లేదా వాణిజ్యపరంగా సున్నితమైన సమాచారంపై మార్గదర్శకాలు.
- పోటీదారులతో (లేదా సరఫరాదారులు / వినియోగదారులు) సమావేశాల సరియైన నిర్వహణకు మార్గదర్శకాలు.
- ప్రత్యక్ష, పరోక్ష ధరల నిర్ణయంపై మార్గదర్శకాలు (అనువైన చోట పునర్ విక్రయ ధర నిర్వహణతోపాటుగా)
- వినియోగదారులు మరియు / లేదా సరఫరాదారుల నుండి అందే ఫిర్యాదులను ఏ విధంగా పరిష్కరించాలి అనే విషయంపై మార్గదర్శకాలు.
- వినియోగదారులు / సరఫరాదారులతో వ్యవహరించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆధిపత్య కంపెనీలకు మార్గదర్శకాలు.
- కంపెనీ వ్యాపారం నుండి నిజ జీవిత ఉదాహరణలతోపాటుగా ‘‘చేయాల్సినవి, చేయకూడనివి’’ వంటి ఆచరణాత్మక ఉదాహరణలు చాలా సమర్ధవంతంగా పనిచేస్తాయి.

## 7. సిసిపి అత్యవసర లక్షణాలేమిటి ?

జ) పోటీ అనువర్తన కార్యక్రమ ముఖ్య లక్షణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

- అనువర్తన కార్యక్రమానికి సీనియర్ మేనేజ్‌మెంట్ నిబద్ధతను స్పష్టంగా తెలియజేసే వివరణ.
- సంస్థ అనువర్తన విధానం లభ్యత.
- ఉద్యోగుల శిక్షణ, అవగాహన కల్పన.

- అనువర్తన నిబంధనావళి.
- సులభంగా అర్థమయ్యే విధంగా సరళమైన, సులువైన భాషలో అనువర్తన విధానానికి సంబంధించిన ప్రధాన సూత్రాలను నిర్దిష్టపరచాలి.
- అనువర్తన రూపకల్పన పరిధిలోనే వారి వ్యాపార వ్యవహారాలను నిర్వహించడానికి ఉద్యోగుల నుండి ఒక లిఖితపూర్వక ఒప్పందాన్ని కోరడం మరియు ఉద్యోగుల కార్యాచరణ వల్ల చట్టం ఉల్లంఘన జరిగితే అట్టి ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యను తీసుకోవడం వంటి అంశాలు సమర్థ అనువర్తన విధానంలో చేరివుంటాయి.
- సముచిత కార్యవిధానాలు ఒక ప్రత్యేక లావాదేవీ ప్రతిస్పర్థ చట్టాన్ని అనుసరిస్తున్నదా అని సలహా కోరడానికి ఉద్యోగులకు వీలుకల్పించి, చట్టాన్ని ఉల్లంఘించే అనుమానం వారు వ్యక్తపరిస్తే అట్టి కార్యకలాపాలను నివేదించాలి. ప్రతి సంస్థకు సంబంధించిన "అత్యుత్తమ విధానాల" లో ఈ విధానాలను చేర్చాలి.

సమర్థవంతమైన అనువర్తన విధానాన్ని రూపొందించడానికి కీలక అంశాలుగా దిగువ పేర్కొన్న అంశాలను సంస్థ పరిగణించవచ్చును.

- ప్రతిస్పర్థ చట్టాన్ని మరియు ప్రభుత్వం, భారత ప్రతిస్పర్థ సంఘం జారీ చేసిన రెగ్యులేషన్లు, ఉత్తర్వులు, ఆదేశాలను అనుసరించేందుకు నిబద్ధత.
- ఈ విధానంలోనే వారి వ్యాపార వ్యవహారాలను నిర్వహించాలని ఉద్యోగులు, డైరెక్టర్లు అందరిపై విధిని ఉంచుతూ ఆ మేరకు వారి నుండి ఒక లిఖితపూర్వక ఒప్పందాన్ని కోరడం.
- చట్టం నిబంధనల ఉల్లంఘనలో కంపెనీకి ఉద్దేశపూర్వకంగా లేదా అలసత్వంతో ప్రమేయం కల్పించడానికి సంబంధించి ఉద్యోగులు / సిఇఓలు / డైరెక్టర్లు / ప్రొప్రైటర్లు / భాగస్వాములపై క్రమశిక్షణ చర్యను తీసుకోవడానికి నిబద్ధత.

## 8. సీనియర్ మేనేజ్‌మెంట్ నిబద్ధతను ఏ విధంగా స్పష్టం చేయవచ్చును ?

జ) సీనియర్ మేనేజ్‌మెంట్ సహాయం స్పష్టంగా, చురుకుగా, క్రమ విధానంలో బలపర్చబడాలి. అమలు కోసం బాధ్యత తీసుకునేందుకు సీనియర్ మేనేజ్‌మెంట్ నిబద్ధత అత్యున్నత స్థాయి నుండి ఆధారపడి ఉంటుంది. దిగువ పేర్కొన్న వాటితోపాటుగా అనేక మార్గాల ద్వారా నిబద్ధత అంశం సాధించవచ్చును.

- అనువర్తన కార్యక్రమానికి వారి నిబద్ధతను తెలియజేస్తూ సంస్థలోని అనేక సీనియర్ అధికారుల నుండి ఉద్యోగుల వరకు వ్యక్తిగత సందేశం.

- కంపెనీ "మిషన్ స్టేట్‌మెంట్" లేదా ప్రవర్తన నియమావళి, నైతికతలలో అనువర్తన విధానం నిర్దేశం.
- సంస్థ సమగ్ర లక్ష్యాలలో ఒకటిగా కార్యక్రమం కట్టుబడి ఉండేలా చేయడం.
- అనువర్తన కార్యక్రమం దిగువ పేర్కొన్నట్లుగా ఉండేలా చూడటం కోసం (అనువర్తన అధికారి) సమగ్ర బాధ్యతను చేపట్టడానికి సీనియర్ మేనేజ్‌మెంట్ సభ్యున్ని నియమించాలి.
  - సరిగ్గా రూపొందించబడాలి.
  - క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి.
  - సమర్థవంతంగా అమలు చేయాలి.
  - మండలికి క్రమం తప్పని అంతరాలలో నివేదించాలి.

సంస్థ మానవ వనరులు (HR), క్రమశిక్షణ విధానానికి జతచేసినట్లయితే అనువర్తన విధానం సమర్థత పెరుగుతుంది. అనువర్తన అంశం ప్రాముఖ్యతను జోడించడానికి ఉద్యోగులను ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా, పోటీ ప్రాధికార సంస్థకు సంబంధించినంత వరకు అనువర్తనకు యాజమాన్య నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

వివిధ స్థాయిలలో ఉల్లంఘునలను పెరుగుతున్న శిక్షా స్థాయిలతో పరిష్కరించవచ్చును. తద్వారా తుదకు అత్యంత తీవ్రమైన ఉల్లంఘునకు సంబంధించిన కొట్టివేతకు దారితీయవచ్చు.

ఏదేని ప్రస్తుత అనువర్తన ఉల్లంఘున విషయమై వారికి అవగాహన లేదని నిర్ధారిస్తూ ఒక ఫారంపై సంతకం చేయడానికి ఉద్యోగులను క్రమం తప్పకుండా కోరడం వల్ల ప్రస్తుత సిబ్బంది మదింపు విధానాలలో పోటీ అనువర్తనను కూడా నిర్మించవచ్చును. ఇందువల్ల ఏదేని పోటీ వ్యతిరేక విధానం ఉన్నట్లయితే తొలి దశలోనే కనుగొనడానికి సహాయపడుతుంది.

అకౌంటింగ్, పన్ను ప్రయోజనాల నిమిత్తం ఆర్థిక సమాచారం నిలుపుదల కోసం అనేక సంస్థలకు ఒక విధానం ఉంటుంది. ఉల్లంఘునకు సంబంధించిన ఆరోపణ విషయంలో ప్రతివాదనను చేయలేని పరిస్థితి నుండి కాపాడుకోవడానికి ప్రతిస్పర్థ చట్టం నిబంధనలతో సంస్థ, వాటి ఉద్యోగుల అనువర్తనను రుజువు చేసే సంబంధిత డాక్యుమెంట్లను సరిపడ సమయం వరకు భద్రపరచాలి.

**సంస్థ మానవ వనరులు (HR), క్రమశిక్షణ విధానానికి జత చేసినట్లయితే అనువర్తన విధాన సమర్థతను పెంచడమవుతుంది.**

9. **సిసిపిలో శిక్షణ పాత్ర ఏమిటి ?**

జ) కార్పొరేటు అనువర్తనలో నైపుణ్యత, అనుభవం ఉన్నట్టి ప్రావీణ్యత కలిగిన ప్రొఫెషనల్స్ ద్వారా సూచనలు చేరి వున్నట్టి క్రియాశీలక శిక్షణ కార్యక్రమం ఉండేలా సంస్థ యోచించాలి. సంస్థల వాస్తవ అనుభవాల నుండి తీసుకున్న కేస్ స్టడీస్‌తోపాటుగా సాధ్యమైనంత వరకు శిక్షణ ఆచరణీయంగా ఉండాలి. ఉల్లంఘనల పర్యవసానాలను కూడా ఇందులో ముఖ్యంగా పేర్కొనాలి.

వారి వ్యాపారానికి సంబంధించిన చట్ట ఉల్లంఘన కార్యకలాపాన్ని గుర్తించి, తెలుసుకోవడానికి సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి అధికారులు, ఉద్యోగులందరికి వీలు కల్పించడమే లక్ష్యంగా ఉండాలి. సంక్లిష్టమైన న్యాయపరమైన అంశాలు, విషయాలపై తగినంత ఆచరణీయ వివరణ / ఉదాహరణలు అనువర్తన విద్యలో చేరి వుండాలి. కావున, సంస్థ సమగ్ర శిక్షణ, అవగాహన కార్యక్రమంలో భాగంగా అనువర్తన విద్యను సంస్థ ఏకీకృతం చేయాలని సూచించడమయింది.

సంస్థ అనువర్తన విధానం, కార్యక్రమ ఉద్దేశం, అనువర్తన చర్యలకు సంబంధించి అధికారులు, ఉద్యోగులందరికి అనువర్తన విద్య తప్పనిసరి చేయడానికి మొదటిసారి అనువర్తన కార్యక్రమాన్ని ప్రవేశపెడుతున్న సంస్థలకు సూచించడమవుతుంది.

దిగువ పేర్కొన్న అంశాలు దృష్టిలో ఉంచుకొని, అనువర్తన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, అమలు చేస్తున్న సంస్థలు ప్రతి సంవత్సరం అదే ధోరణిని పాటించకుండా కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా సవరించాలి.

- వ్యాపార రంగంలో మార్పులు.
- మార్కెట్ వాటా.
- సంబంధిత మార్కెట్‌లో పోటీ.
- పోటీ విధానంలో మార్పులు.

**దర్యాప్తుల కోసం ఉద్యోగులను సిద్ధం చేయడం :**

విచారణను ఎదుర్కొంటున్నట్లయితే, సదరు పనికి బాధ్యత కలిగిన ఉద్యోగులతో దర్యాప్తుదారులు సంప్రదిస్తారు. అయితే, అట్టి దర్యాప్తుల సాధ్యతను సాధారణంగా ఉద్యోగులు అవగాహన కలిగివుండి, దర్యాప్తు ఏజెన్సీకి సాధ్యమయ్యే సహకారాన్ని అందించాలి.

**హానిగల ఉద్యోగుల మరియు డివిజన్లను గుర్తించడం :**

ప్రతిస్పర్థ చట్టం ప్రమాదాలకు గురికానున్నట్టి ఉద్యోగులను, విభాగాలను గుర్తించడం అవసరం. ఇవి సాధారణంగా :

- విక్రయాలు, మార్కెటింగ్ విభాగాలు.
- పోటీదారులతో నేరుగా సంబంధాలు కలిగివున్నవారు.
- పంపిణీ ఏర్పాట్లను స్థాపించి, వాటి నిర్వహణలో నిమగ్నమైనవారు.
- కాంబినేషన్లతో వ్యవహరించే వ్యూహకర్తలు.

అనువర్తన కార్యక్రమాన్ని ఉద్యోగులు సీరియస్‌గా తీసుకొనడానికి సీనియర్ మేనేజ్‌మెంట్‌ను నియమించడం తప్పనిసరి.

**గోప్యత :**

గోప్యత కలిగివుంటేనే తప్ప, ప్రత్యేకించి తెలిసిన వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లయితే, ఆరోపిత ఉల్లంఘన గురించి తెలియజేయడానికి ఉద్యోగులు సుముఖంగా ఉండరు, మొదటిసారి మౌఖికంగా తెలియజేయడం కోసం అనువర్తన అధికారిని సంప్రదించడం గోప్యతగా పేర్కొనడమవుతుంది. ఈ విషయాన్ని ఉపేక్షించలేదని లేదా మౌనంగా సమ్మతించలేదని పేర్కొనడానికి వీలుగా డాక్యుమెంటేషన్ తోపాటుగా తీసుకున్న చర్య నివేదికను కూడా జత చేయాలి.

**10. క్రియాశీలక ప్రమాద నిర్వహణ (యాక్టివ్ రిస్క్ మేనేజ్‌మెంట్) అంటే ఏమిటి ? అనువర్తనకు ఏఆర్ఎం విధానం ఎందుకు ప్రాముఖ్యతమైనది ?**

జ) సంస్థకు సంబంధించిన అన్ని పర్యవసానాలతో సహా ఉల్లంఘన / అనువర్తన లేకపోవడం వంటి ప్రమాదాలను నివారించడానికి లేదా తగ్గించడానికి, అనువర్తన కార్యక్రమాన్ని ఉద్దేశించడమయింది.

అయితే, చట్టాన్ని రూపొందించేటప్పుడు కార్యవిధానాలు, రెగ్యులేషన్లు క్రమవిధానంలో మెరుగుపరచడం జరుగుతుంది. అంశానికి సంబంధించి అభిప్రాయాలు, దృక్పథాలు మారుతాయి. అనువర్తన కార్యక్రమం ద్వారా ప్రమాద నిర్వహణ నిమిత్తం ఒక స్థిరమైన విధానం ప్రయోజనాన్ని నెరవేర్చదు. ఈ విధానం వ్యతిరేక ఫలితాలకు దారితీయవచ్చును.

గతశీల పర్యావరణానికి చురుకైన ప్రమాద నిర్వహణ అవసరమవుతుంది. నిన్న నియమానుసారంగా ఉన్న ప్రతిస్పర్ధ చట్టం నేడు నియమ విరుద్ధంగా ప్రకటించబడవచ్చును లేదా నేడు ప్రవర్తన పై పరిస్థితులలో నియమానుసారంగా ఉందని పరిగణించిన పరిస్థితులు రేపు భిన్నమైన పరిస్థితులలో నియమ విరుద్ధంగా మారవచ్చును. అందువల్ల, దీనిని క్రియాశీలక ప్రమాద నిర్వహణ అని పేర్కొనడమవుతుంది. ఒప్పందాల విషయంలో ఇది మరింత ముఖ్యమైనది.

**ఒప్పందాలకు సంబంధించి క్రియాశీలక ప్రమాద నిర్వహణ**

- **కంపెనీ కుదుర్చుకున్న ఒప్పందాలన్నింటి రికార్డును కలిగివుండి, పోటీ అనుకూలత నిమిత్తం మదింపు చేయబడి ఉండటం ముఖ్యం. ప్రతిస్పర్ధ చట్టం నిబంధనలను ఒప్పందం ఉల్లంఘిస్తున్నట్లు సంఘం కనుగొంటే, ఇట్టి ప్రమాదం సంస్థకు భారంగా ఉండవచ్చును.**
- **పోటీ కోణం నుండి ఒప్పంద స్థితిని సమీక్షించడం కోసం టైమ్ టేబుల్ ఉండాలి. ఇందుకు సంబంధించి, సంబంధిత అధికారికి గుర్తు చేయడం కోసం ఒక వ్యవస్థ ఉండాలి. ప్రమాద తీవ్రత వాణిజ్య విభాగంపై ఎక్కువ ఉంటుంది కనుక వాణిజ్య విభాగపు సీనియర్ కార్యనిర్వాహకునికి బాధ్యతను అప్పగించవచ్చును.**
- **మార్కెటింగ్ / సేల్స్ / సేకరణ శాఖలు న్యాయ శాఖతో అనుసంధానమై వుండాలి. ప్రతి మూడు నుండి ఐదు సంవత్సరాల వరకు రికార్డులో ఉన్న ప్రతి ఒప్పందం పోటీ సమీక్షకు లోబడి ఉండాలి. ప్రతి పెద్ద సంస్థకు సంబంధించిన అట్టి సమీక్ష సంవత్సరం వారీ ప్రాతపదికన ఉండాలి.**
- **సంస్థలో అట్టి చురుకైన ప్రమాద నిర్వహణ సాధ్యపడనప్పుడు, నైపుణ్యం కలిగిన బయటి ఏజెన్సీల సహాయాన్ని కోరాలి.**

ఒక సమర్ధ అనువర్తన కార్యక్రమంలో ఆడిటు వ్యవస్థ కూడా చేరి వుండవచ్చును. అనువర్తన కార్యక్రమాన్ని ప్రారంభించే సమయంలో ఇ-మెయిల్‌తో పాటుగా కార్యవిధానాలు, డాక్యుమెంట్లలో అంతర్గత ఆడిటును ప్రవేశపెట్టవచ్చును. పాలసీ పనిచేస్తున్నప్పుడు నిర్ధారించడానికి అంతరాలలో దీనిని రిపీట్ చేయవచ్చును. సంబంధిత సంస్థ స్వభావానికి అనుగుణంగా అట్టి ఆడిటు స్వభావం ఉండాలి.

ప్రతి ఒక్క ఉద్యోగి కార్యవిధానాలు, డాక్యుమెంట్లు, ఇ-మెయిల్స్ ఆడిటు చేయడం ఒక భగీరథ ప్రయత్నం అవుతుంది. కనుక, ప్రమాదం అంచున వున్న వ్యక్తులను గుర్తించడం ఎప్పుడూ సాధ్యమవుతుంది. వారి ఇ-మెయిల్స్ ఆడిటును ఏదేని రోజున నిర్వహించాలి. వారి ఉత్తర ప్రత్యుత్తరాలు / ఇ-మెయిల్‌ను ఆడిటు చేసేటప్పుడు సంబంధిత ఉద్యోగికి కలిగే ఇబ్బందిని నివారించడానికి అట్టి ఆడిటింగ్ కోసం బయటి న్యాయ సలహాదారులను నియోగించవచ్చును.

**11. సిసిపిని మదింపు చేసి, సమీక్షించడం అవసరమా ?**

జ) అనువర్తన కార్యక్రమం ప్రస్తుత అత్యుత్తమ పద్ధతులు, సముచితమైనవిగా, సమగ్రమైనవిగా, సమర్థవంతమైనవిగా ఉండేలా చూడాలని సంస్థలకు సూచించడం జరుగుతుంది. సముచితమైనదిగా ఉంచేందుకు నియతికాలిక అనువర్తన కార్యక్రమ మదింపును సూచించడమయింది. ఈ ప్రక్రియలో చట్టం, విధానం, కార్యవిధానాలపై వ్యక్తిగత ఉద్యోగుల అవగాహన మదింపు చేరి వుంటుంది. వ్యక్తిగత, శాఖాపరమైన / విభాగ నిర్వహణ మదింపు కోసం, అనువర్తన విధాన పాటింపును కూడా ఒక అంశంగా మదింపు చేయవచ్చును. మదింపు ప్రక్రియ సాధ్యమైనంత వరకు పారదర్శకంగా, బహిరంగంగా ఉండేలా చూడటం చాలా ముఖ్యం.

ఈ మదింపులో ఆశించిన ఫలితాలను అనువర్తన కార్యక్రమం సాధించిందా, వ్యవస్థ సముచితమైనదా, సమర్థవంతమైనదా అనే అంశాలను కూడా చేర్చాలి. అనువర్తన పర్యవేక్షణ, విద్యా కార్యక్రమాలు, అనువర్తన నిబంధనావళితోపాటుగా సమగ్ర నిర్వహణ వ్యవస్థలో, మదింపులో కనుగొన్న అంశాలను సముచితంగా పర్యాలోచన చేయాలి.

అనువర్తన కార్యక్రమ అమలు మదింపు, అనువర్తన కోసం ప్రేరణ, నాయకత్వ ప్రోద్బలం, అథారిటీ, బాధ్యతల పంపిణీ, మానవ, భౌతిక వనరుల సహకారం, సంస్థలో అంతర్గత కమ్యూనికేషన్ పై ఆధారపడి ఉంటుందని తెలియజేయడం చాలా అవసరం. వారి అనువర్తన విధానానికి అనుగుణంగా మదింపు విధానాన్ని నిర్ణయించాలని సంస్థలకు సూచించడమయింది.

**12. సిసిపి మదింపు కోసం నిర్వహణ సూచికలు ఏమిటి ?**

జ) అనువర్తన కార్యక్రమాన్ని మదింపు చేయడానికి నిర్వహణ సూచికలను రూపొందించేందుకు సంస్థలు దృష్టిసారించవచ్చును. దిగువ పేర్కొన్న విధంగా నిర్వహణ సూచికలో ఉదహరించిన జాబితా చేరి వుండవచ్చును.

- అనువర్తనకు సంబంధించి ముఖ్య కార్య నిర్వాహకుని పట్టుదల, నిబద్ధత గురించి అందరు అధికారులు, ఉద్యోగులు ఏ మేరకు అవగాహన కలిగివున్నారు ?
- ఏ రకమైన ప్రవర్తన ప్రతిస్పర్థ చట్టాన్ని ఉల్లంఘిస్తుందనే స్పష్టమైన అవగాహన అధికారులు, ఉద్యోగులకు వుందా ?

- చట్టం ఉల్లంఘనలను నివారించడానికి ''చేయాల్సినవి, చేయకూడనివి'' గురించి అధికారులు, ఉద్యోగులు సరిగ్గా గుర్తించగలిగారా ?
- అన్ని మేనేజ్‌మెంట్ స్థాయిలలో అనువర్తన జవాబుదారీతనం ఖచ్చితంగా గమనించడం జరిగిందా ?
- ప్రతిస్పర్థ చట్టం నిబంధనలు, ఇతర సంబంధిత రెగ్యులేషన్స్‌కు అనుగుణంగా ఏ మేరకు సంస్థ వ్యాపార విధానాలు ఉన్నాయి ?
- ఒకే వ్యాపార కార్యకలాపాలలో నిమగ్నమయిన మరో సంస్థతో పోల్చుకుంటే సంస్థ అనుగుణ్యత స్థాయి ఎంత అధికంగా వుంది ?
- ఎన్ని ఉల్లంఘనలు చోటు చేసుకున్నాయి, వాటి తీవ్రత ఏ స్థాయిలో ఉంది ?
- ఈ ఉల్లంఘనలపై ఎటువంటి దిద్దుబాటు చర్యను తీసుకోవడమయింది, అవి ఎంత మేరకు సమర్థవంతంగా వున్నాయి ?
- ఎంత తరచుగా అంతర్గత పర్యవేక్షణ చేపట్టడమవుతుంది, ఈ పర్యవేక్షణ చట్టం ఉల్లంఘనలను నివారించి, కనుగొనడానికి ఏ మేరకు సమర్థవంతమైనదిగా రుజువు చేసుకుంది ?
- అనువర్తన అవగాహన ఎవరికి, ఏ మేరకు అందించడమవుతుంది, అవగాహన కార్యక్రమాలు ఏ మేరకు సమర్థవంతంగా ఉన్నాయి ?

**13. వ్యాపార సమాఖ్యలతో వ్యవహరించేటప్పుడు కార్యనిర్వాహకులు / ఉద్యోగులు ఏ విధమైన శ్రద్ధ వహించాలి ?**

జ) వ్యాపార సమాఖ్యలు లేదా పోటీదారులతో వ్యవహరించేటప్పుడు ఈ దిగువ పేర్కొన్న అంశాలను సంస్థ కార్యనిర్వాహకులు / ఉద్యోగులు చర్చించకూడదు.

- గత, ప్రస్తుత లేదా భవిష్యత్ ధరలు.
- ''నిష్పాక్షిక లాభ స్థాయి'' లో వున్న అంశాలు.
- ధరలను నిర్ణయించే విధానం, వ్యక్తిగత సంస్థల వాస్తవ వ్యయాలు.
- ధరలలో సాధ్యమయ్యే పెరుగుదల లేదా తగ్గుదల.
- ధరల ప్రామాణీకరణ లేదా స్థిరీకరణలు.
- ప్రాజెక్టుల కోసం బిడ్డింగ్ ధరలు.
- కుమ్మక్కై టెండర్ వేయడం (బిడ్ రిగ్గింగ్).
- పరపతి, వ్యాపార నియమాల ప్రామాణీకరణ.

- ఉత్పత్తి నియంత్రణ.
- మార్కెట్ల విభజన లేదా కేటాయింపులు.
- పై కారణాల వల్ల వ్యవహరించడానికి లేదా వ్యవహరించకపోవడానికి వినియోగదారుల ఎంపిక.
- మార్కెట్ లో సరఫరా నియంత్రణ.

**14. అనువర్తన అధికారి పాత్ర ఏమిటి ?**

జ) అనువర్తన కార్యక్రమం సమర్థవంతంగా ఉండేలా చూడటానికి, అనువర్తన కార్యక్రమం అమలుకు సముచిత అధికారాల అప్పగింతతో అనువర్తన అధికారిని నియమించడం వాంఛనీయం.

- అనువర్తన, అనువర్తన నిర్వహణలో నిపుణత, ప్రధాన సామర్థ్యంతో అనువర్తన అధికారి ఒక స్వతంత్ర ప్రొఫెషనల్ అయి ఉండాలి.
- ఆయన ప్రధాన ఆకర్షణగానూ, కార్యక్రమ రూపకల్పన ఇన్‌ఛార్జ్ గానూ ఉండి, అధికారులు, ఉద్యోగులకు అవగాహన కల్పిస్తూ, ఏదేని సంబంధిత పరిపాలక / సంస్థాగత అంశాన్ని నిర్వహిస్తూ, అనువర్తన నియమ సంపుటిని, ఆడిటింగ్ అనువర్తనను రూపొందించాలి.

**15. ఏ విధంగా అనువర్తన నియమ సంపుటి ముఖ్యమైనది ?**

జ) అనువర్తనకు వీలు కల్పించడానికి, సంస్థలు ఒక అనువర్తన నియమ సంపుటిని అభివృద్ధి చేసి, చట్టంలోని నిబంధనలతో అనువర్తన కోసం సవివరమైన మార్గదర్శకాలుగా వారి అధికారులకు, ఉద్యోగులకు పంపిణీ చేయాలి.

- పైన నిర్దిష్టపరచిన లక్షణాలను నియమ సంపుటిలో చేర్చి, తమ వ్యాపారాలు, తమ నిర్వహణ వాతావరణం, సంబంధిత పోటీ విధానాలకు సంబంధించి తాజా సమాచారం కలిగివుండాలి.
- నియమ సంపుటిలో సంపూర్ణ, సముచిత, సరియైన సమాచారం కలిగివుండి సరిగ్గా పంపిణీ చేయడం అత్యవసరం.
- అనువర్తన అధికారి సమగ్ర పర్యవేక్షణలో అనువర్తన నియమ సంపుటిని అభివృద్ధి చేసి, పంపిణీ చేసి అమలు చేయాలి.

- అనువర్తన నియమ సంపుటికి సంబంధించిన సబార్డినేట్‌ల అభిప్రాయంతోపాటుగా వ్యాపార రంగంలో, మార్కెట్‌కు సంబంధించి అనువర్తనపై ప్రభావం చూపే ఏవేని మార్పులను అనువర్తన అధికారికి తెలియజేసేలా శాఖలు / విభాగాల ఇన్‌ఛార్జిలపై బాధ్యతను ఉంచాలి.
- వాటి సమర్థతను నియతకాలికంగా సమీక్షించడంతోపాటు అనువర్తన కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి అంతిమ బాధ్యతతో సీనియర్ మేనేజ్‌మెంట్ కలిగినట్టి ఒక అనువర్తన కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా సంస్థలకు సలహా ఇవ్వడమయింది.

# పోటీ అనువర్తన కార్యక్రమం

## చెక్ లిస్ట్

- అనేక అంశాలు ఒకే విధంగా వున్నప్పటికీ ప్రతి సంస్థకు అనుగుణంగా అనువర్తన కార్యక్రమాన్ని రూపొందించడం.
- **అనువర్తన అధికారి** : అనువర్తన కార్యక్రమ అమలు, పర్యవేక్షణను నిర్వహించడానికి ఒక సీనియర్ మేనేజ్‌మెంట్ సిబ్బందిని గుర్తించడం.
- సమర్థవంతమైన ఉల్లంఘనలను గుర్తించడంతోపాటుగా చట్టంలోని అంశాలపై క్రమం తప్పని, తగిన శిక్షణ ఇవ్వడం.
- సాధారణంగా ఉద్యోగులకు అర్థం అయ్యేలా ఒక సమగ్ర అనువర్తన నియమ సంపుటి ఉండాలి. ఇందులో ఉపయోగపడే ఉదాహరణలు ఉండాలి.
- పోటీ నిబంధనల ఉల్లంఘన జరుగుతుందని భయంతో ఉద్యోగుల కార్యాచరణ గురించి అనుమానాలు వున్నప్పుడు, ప్రతి సంస్థకు ఒక మార్గదర్శక, లేదా స్పష్టమైన కార్యవిధానాలు ఉండాలి.
- 2002, ప్రతిస్పర్ధ చట్టంలోని నిబంధనలు, పొందుపరచిన నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూడటానికి న్యాయ శాఖతో సంప్రదించిన మీదట ఒప్పందాలను ఖచ్చితంగా ప్రాసెస్ చేయాలి. పోటీ కోణం నుండి నియతికాలికంగా వీటిని సమీక్షించాలి.
- మౌఖికంగా లేదా లిఖితపూర్వకంగా తెలియజేసేటప్పుడు భాష వినియోగం గురించి ఉద్యోగులకు అవగాహన కల్పించాలి. ఇ-మెయిల్ కమ్యూనికేషన్‌లో వినియోగించే భాష సరియైనదిగా ఉండేటట్లు చూడటానికి ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలి.
- సంస్థ లేదా వాటి ఉద్యోగులు అవిశ్వాస పద్ధతులలో పాల్గొనలేదని సాక్ష్యంగా చూపడానికి సమావేశాలను రికార్డు చేయడం / మినిట్స్‌ను మరియు ఇతర ఈవెంట్లను రూపొందించడం వంటి వాటిని క్రమవిధానంలో నిర్వహించేలా చూడాలి.
- సంస్థ నిర్వహించబడుతున్న అన్ని దేశాలలో పరిస్థితులకు అనుగుణంగా అనువర్తన కార్యక్రమం ఉండాలి.
- అనువర్తన కార్యక్రమంలో చురుకైన / గతిశీలత కలిగిన ప్రమాద నిర్వహణ కార్యక్రమం అత్యవసర అంశంగా ఉండాలి.
- సంస్థ సమగ్ర అనువర్తన కార్యక్రమంలోకి సిసిపిని ఏకీకృతం చేయడం ఆమోదయోగ్యంగా ఉంటుంది.

---

---

## ఏ విధంగా సమాచారాన్ని దాఖలు చేయాలి ?

---

---

**సమాచారాన్ని ఎవరు దాఖలు చేయవచ్చు ?**

- ఎవరేని వ్యక్తి, వినియోగదారు లేదా వాని అసోసియేషన్ లేదా వర్తక అసోసియేషన్ సంఘం సమక్షంలో సమాచారాన్ని దాఖలు చేయవచ్చును. కేంద్ర ప్రభుత్వం లేదా ఒక రాష్ట్ర ప్రభుత్వం లేదా ఒక చట్టబద్దమైన ప్రాధికార సంస్థ విచారణ చేయడానికి సంఘానికి కూడా నిర్దేశించవచ్చును. ''వ్యక్తి'' అనే అర్ధంలో వ్యక్తిగత, హిందూ అవిభాజ్య కుటుంబం (హెచ్.యు.ఎఫ్), సంస్థ, కంపెనీ, స్థానిక ప్రాధికార సంస్థ, సహకారం లేదా ఎవరేని కృత్రిమ న్యాయ సంబంధిత వ్యక్తి మొదలైనవారు చేరి ఉంటారు.

**ఏయే విషయాలపై సమాచారాన్ని దాఖలు చేయవచ్చును ?**

- పోటీ వ్యతిరేక ఒప్పందాలు మరియు ఆధిపత్య స్థానం లేదా కాంబినేషన్ యొక్క దుర్వినియోగం వంటి అంశాలపై సమాచారాన్ని దాఖలు చేయవచ్చును. ఇవి భారతదేశంలోని మార్కెట్‌లలో పోటీ పడటానికి కారణమయ్యే లేదా కలిగించడంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి.

**పోటీ నిరోధక ఏర్పాట్లపై 2002, ప్రతిస్పర్ధ చట్టంలో ఉన్న నిర్ధిష్ట నిబంధనలు ఏమిటి ? (చట్టాన్ని సవరించిన విధంగా)**

- చట్టంలోని 3(1) విభాగం ప్రకారం, సంస్థలు, సంస్థల అసోసియేషన్లు లేదా వ్యక్తి లేదా వ్యక్తుల అసోసియేషన్లు ఉత్పత్తి, సరఫరా, పంపిణీ, నిల్వ, సేకరణ లేదా సరకుల నియంత్రణ లేదా సేవల కేటాయింపు విషయంలో ఏ ఒప్పందాన్ని కుదుర్చుకోకూడదు. ఇవి భారతదేశ పరిధిలో పోటీపై ప్రతికూల ప్రభావం కలిగించేందుకు కారణాలు అవుతాయి.
- పై నిబంధనలకు విరుద్ధంగా కుదుర్చుకున్న ఏ ఒప్పందమూ చెల్లుబాటు కాదు. (విభాగం 3(2) 1).
- చట్టంలోని 3(3) విభాగం ప్రకారం, ఉత్పత్తిదారుల సంఘాలు, సరకుల యొక్క సమానమైన లేదా అనుషంఘిక వర్తకం లేదా సేవలను అందించడంతోపాటు సంస్థలు లేదా సంస్థల అసోసియేషన్లు లేదా వ్యక్తులు లేదా వ్యక్తుల అసోసియేషన్ల మధ్య లేదా ఎవరేని వ్యక్తి మరియు సంస్థ మధ్య లేదా సాగించిన ఆచరణ లేదా ఏవేని సంస్థల అసోసియేషన్లు తీసుకున్న నిర్ణయం లేదా వ్యక్తుల అసోసియేషన్ మధ్య కుదుర్చుకున్న ఏదేని ఒప్పందం. అవిః-

- ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కొనుగోలు లేదా విక్రయాల ధరలను నిర్ణయిస్తుంది.
- ఉత్పత్తి, సరఫరా, మార్కెట్లు, సాంకేతిక అభివృద్ధి, పెట్టుబడి లేదా సేవలను అందించడంపై పరిమితులు లేదా నియంత్రణలు.
- మార్కెటు యొక్క భౌగోళిక ప్రాంతం కేటాయింపు ద్వారా మార్కెటు లేదా ఉత్పత్తి ఆధారం లేదా సేవలను అందించడం, లేదా సరకుల రకాలు లేదా సేవలు, లేదా మార్కెటు లేదా ఇదే విధమైన విధానంలో వినియోగదారుల సంఖ్యను పంచుకుంటుంది.
- పోటీపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం కలిగి ఉండేందుకు బిడ్ రిగ్గింగ్ లేదా కుట్రపూరిత బిడ్డింగులో ప్రత్యక్షం లేదా పరోక్షం ఫలితాలను కలిగివుంటుంది.

- చట్టంలోని విభాగం 3(4) ప్రకారం, క్రింది వాటితోపాటు, సరకులు లేదా సేవలను అందించే విషయంలో ఉత్పత్తి, సరఫరా, పంపిణీ, నిల్వ, విక్రయం లేదా ధర లేదా వివిధ మార్కెట్లను వర్తకం విషయంలో సంస్థలు లేదా ఉత్పత్తి శ్రేణి యొక్క వివిధ దశలు లేదా స్థాయిలలోని వ్యక్తుల మధ్య కుదిరిన ఏదేని ఒప్పందం.

ఎ) టై-ఇన్ ఏర్పాట్లు.

బి) ప్రత్యేక సరఫరా ఒప్పందం.

సి) ప్రత్యేక పంపిణీ ఒప్పందం.

డి) ఒప్పందానికి తిరస్కారం.

ఇ) పునః విక్రయ ధరను నిర్ణయించడం.

ఉప-విభాగా (1) నికి విరుద్ధంగా ఒప్పందం ఉంటే, ఇటువంటి ఒప్పందం కారణమైతే లేదా భారతదేశంలో పోటీపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది.

- చట్టంలోని 3వ విభాగానికి నిర్ణీత మినహాయింపులను విభాగం 3(5) వివరిస్తుంది. ఇతర విషయాలతోపాటు ఇది మేధోసంపత్తి హక్కు చట్టాలకు సంబంధించినది.

**ఆధిపత్య స్థితి దుర్వినియోగంపై 2002, ప్రతిస్పర్ధ చట్టంలో ఉన్న నిర్ధిష్ట నిబంధనలు ఏమిటి ?**

- సంస్థ లేదా గ్రూపు వాటి ఆధిపత్య స్థానాన్ని ఎటువంటి దుర్వినియోగం చేయవు.
- చట్టంలోని 4(2) విభాగం ప్రకారం ఏదేని సంస్థ లేదా బృందం ఉన్నట్లయితే ఆధిపత్య స్థానం యొక్క దుర్వినియోగం ఉంటుంది.

ఎ) ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అనుచిత లేదా వివక్షతని విధిస్తుంది.

(i) సరకులు లేదా సేవల కొనుగోలు లేదా విక్రయాల పరిస్థితి.

(ii) సరకులు లేదా సేవల కొనుగోలు లేదా విక్రయాల (అంతం చేసే ధరతో సహా) ధర.

బి) పరిమితులు లేదా హద్దులు :-

(i) సరకుల ఉత్పత్తి లేదా సేవలను అందించడం లేదా అందుకు సంబంధించిన మార్కెటు లేదా

(ii) వినియోగదారుల ప్రతికూలాభిప్రాయం మేరకు సరకులు లేదా సేవలకు సంబంధించి సాంకేతిక లేదా శాస్త్రీయ అభివృద్ధి లేదా

సి) ఆచరణలో లేదా అభ్యసాలలో పాల్గొన్న ఫలితంగా ఏదేని విధానంలో మార్కెటు ప్రవేశాన్ని నిరాకరించడం లేదా

డి) అనుబంధ బాధ్యతల యొక్క ఇతర పార్టీల అంగీకారానికి లోబడి ఒప్పందాలను పూర్తి చేయడం. ఇది వారి స్వభావం ద్వారా లేదా వాణిజ్య వినియోగాన్ని బట్టి అట్టి ఒప్పందాల విషయంలో ఎలాంటి సంబంధం లేదు.

ఇ) ఒక సంబంధిత మార్కెటులో ప్రవేశించడానికి లేదా ఇతర సంబంధిత మార్కెట్లను రక్షించడానికి దాని ఆధిపత్య స్థానాన్ని ఉపయోగించడం.

**భారత ప్రతిస్పర్థ సంఘం సమక్షంలో సమాచారాన్ని ఏ విధంగా దాఖలు చేయాలి ?**

- మీ న్యాయపరమైన పేరు

  - పిన్ కోడ్, టెలిఫోన్ నెంబరు, ఫ్యాక్స్ నెంబరు అంతేకాక ఎలక్ట్రానిక్ మెయిల్ అడ్రస్‌తోపాటు మీ యొక్క పూర్తి పోస్టల్ చిరునామాను సూచించండి.
  - మీరు సంఘం నుండి ప్రత్యుత్తరం పొందాలని కోరుకునే సేవ యొక్క ప్రాధాన్యతా విధానాన్ని సూచించండి.
  - చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా ఉందని ఆరోపించిన సంస్థల చట్టపరమైన పేరు (లు) మరియు చిరునామా (లు) అంతేకాక కౌన్సిలు లేదా ఇతర అధికార ప్రతినిధి యొక్క ఏవైనా ఉంటే చట్టపరమైన పేరు, చిరునామా (లు) ను పేర్కొనండి.

- సమాచార మూలం.
    - చట్టంలో ఆరోపించిన ఉల్లంఘనల వివరాలతోకూడిన వాస్తవాల పట్టిక నమూనాలో సమాచారం ఉండాలి. అన్ని దస్తావేజులు, అఫిడవిట్లు మరియు సాక్ష్యాలను కలిగివున్న ఒక పూర్తి జాబితాను సందర్భానుసారంగా, ఆరోపించిన ప్రతి ఉల్లంఘన ఆధారంగా కూడా సమకూర్చవచ్చును. ఆరోపించిన వివాదాల ఆధారంగా క్లుప్తమైన కథనం మీ కేసును వేగవంతంగా పరిశీలించడానికి సంఘానికి సహాయపడుతుంది. ఇదే సరైన దృక్పథం.
    - మీరు సంఘం నుండి కోరుకునే ఉపశమనం లేదా మధ్యంతర ఉపశమనాన్ని గురించి సూచించండి.
    - మీరు సమాచారాన్ని సంఘానికి సమర్పించే ముందు అనుబంధాలు, జప్తులతోపాటు సమాచారం పూర్తిగా ఉండి, తగురీతిగా తనిఖీ చేసేటట్లు చూడాలి.
    - సంస్థ యాజమాన్యం యొక్క ఏకైక యజమానితోపాటు హెచ్.యు.ఎఫ్ విషయంలో కర్త మేనేజింగ్ డైరెక్టరు మరియు ఆయన లేదా ఆమె గైరుహాజరు అయినప్పుడు ఒక కంపెనీ విషయంలో డైరెక్టర్ల బోర్డుచే యథాక్రమంగా అధికారమీయబడిన ఎవరేని డైరెక్టరు, ఆయన / ఆమె స్వయంగా సంతకం చేసి సమాచారాన్ని దాఖలు చేయాలి. ఒక అడ్వకేటు ద్వారా ఒక న్యాయ సమ్మతమైన వకలాట్ నామాను దాఖలు చేయాలి.
    - సందర్భానుసారంగా, మీ న్యాయవాది సమాచారం లేదా నిర్దేశానికి ఆయన / ఆమె సంతకాన్ని కూడా జతచేయవచ్చు.

**ఎవరికి పంపాలి మరియు ఎక్కడ దాఖలు చేయాలి ?**

- సంఘానికి పంపే సమాచారం లేదా నిర్దేశం లేదా సమాధానాలను కార్యదర్శికి లేదా అధీకృత అధికారికి లేఖ వ్రాస్తూ వ్యక్తిగతంగా లేదా రిజిస్టరు పోస్టు లేదా కొరియర్ సర్వీసు లేదా నమూనా ట్రాన్స్‌మిషన్ ద్వారా పంపాలి.
- ఏమైనప్పటికీ, సాధారణ సమావేశం తేదీకి కనీసం ఏడు రోజులు ముందు, అట్టి సర్వీసు డాక్యుమెంటరీ రుజువుతో, ఇతర పార్టీల కార్యవర్తనలకు సదరు దస్తావేజుల ప్రతులను ఇచ్చిన మీదట మీరు సమాచారం లేదా నిర్దేశం మద్దతుగా ఆధారపడే ఏదేని ప్రత్యేక లేదా అదనపు దస్తావేజులు "పేపర్ బుక్" రూపంలో దాఖలు చేయాలి. అట్టి దస్తావేజులు వరుస క్రమంలో లెక్కించబడాలి, సూచిక ద్వారా ప్రాధాన్యతనివ్వాలని, ధృవీకరించడం ద్వారా మద్దతు ఇవ్వాలి.

- సంఘానికి దాఖలు చేయాల్సిన అవసరమున్న సమాచారం లేదా నిర్దేశాలు లేదా ప్రత్యుత్తరాలు లేదా ఇతర దస్తావేజులన్నింటిని, ఎ4 సైజు (210x297 ఎంఎం లేదా 8.27''x11.69'') తెల్లని బాండ్ పేపరు ఒక వైపున ఏరియల్ 12 ఫాంట్స్ లో డబల్ స్పేస్ లో ఎడమ వైపున 2'' మార్జిన్, అన్ని వైపులా 1'' మార్జిన్‌తో టైపు చేయాలి.
- నిజ ప్రతులుగా ధృవీకరించిన చక్కగా, స్పష్టంగా ఉన్న ఫోటో కాపీలు లేదా స్కాన్ చేసిన దస్తావేజులు మాత్రమే కోర్టులో హాజరు పరచవలసిన పత్రాలు లేదా అనుబంధాలుగా దాఖలు చేయవచ్చును.

**చెల్లించాల్సిన రుసుముల వివరాలు ఏమిటి ?**

- క్రింది విధంగా సంఘానికి మీరు దాఖలు చేసే సమాచారంతోపాటు రుసుం చెల్లించినట్లు రుజువు ఇవ్వాలి.

ఎ) సంబంధిత చట్టాలు క్రింద తగురీతిగా రిజిస్టరు చేస్తూ, వ్యక్తిగతంగా లేదా హిందూ అవిభాజ్య కుటుంబం (హెచ్.యు.ఎఫ్), లేదా ప్రభుత్వేతర సంస్థలు (ఎన్.జి.ఓ) లేదా వినియోగదారు సంఘం లేదా సహకార సంఘం లేదా (ట్రస్టుల విషయంలో రూ.5000/- లు (అయిదు వేలు మాత్రమే)

బి) క్రిందటి సంవత్సరంలో ఒక కోటి రూపాయాల వరకు టర్నోవర్ కలిగిన సంస్థలు, కంపెనీల విషయంలో రూ.20,000/- లు (ఇరవై వేలు మాత్రమే).

సి) పై ఖండం (ఎ) లేదా (బి) క్రింద వర్తింపు కాని వాటి విషయంలో రూ.50,000/-లు (యాభై వేలు మాత్రమే).

**రుసుమును ఏ విధంగా చెల్లించాలి ?**

డిమాండు డ్రాఫ్ట్ లేదా భారతీయ ప్రతిస్పర్ధ సంఘం, న్యూఢిల్లీ పేరిట డిమాండు డ్రాఫ్టు లేదా పే ఆర్డరు లేదా బ్యాంకర్స్ చెక్కు ఇవ్వడం ద్వారా ఫీజు చెల్లించవచ్చు లేదా ఎలక్ట్రానిక్ క్లియరెన్స్ సర్వీసు (ఇసిఎస్) ద్వారా భారతీయ ప్రతిస్పర్ధ సంఘం (పోటీ నిధి) కు నేరుగా జమ చేయవచ్చును. లేదా

అకౌంట్ నెం. 1988002100187687, పంజాబ్ నేషనల్ బ్యాంకు, బికాజి కామా ప్రదేశం, న్యూఢిల్లీ – 110066 లేదా

అకౌంట్ నెం. 037303801100002, కార్పొరేషన్ బ్యాంకు, బికాజి కామా ప్రదేశం, న్యూఢిల్లీ – 110066

**సహాయం కోసం :** సందేహం లేదా మీకు ఏదేని సహాయం కావాల్సినప్పుడు ఎప్పుడైనా సంఘం సచివాలయాన్ని సంప్రదించవచ్చును.

సంఘం కార్యదర్శి – **23704651**
(అంతర్జాతీయ కోడ్ + **91 11 ;** జాతీయ ఎస్.టి.డి. **011**)

**సంప్రదింపు కోసం :**

- విచారణ మరియు దర్ఖాస్తులకు సంబంధించిన ప్రక్రియల వివరాల కోసం దయచేసి **2009**, మే **21** తేదీగల **2009** లోని **2**వ నిబంధనను, మరియు **2009**, ఆగస్టు **20** తేదీగల **2009** లోని **5**వ నిబంధనను చూడండి. (అంతేగాక, www.cci.gov.in సిసిఐ వెబ్ సైట్ లో లభ్యంగా ఉన్నది)
- విభిన్న పోటీ వ్యతిరేక విధానాలకు సంబంధించిన నిబంధనలపై అడ్వకేసి సిరీస్‌ల బుక్‌లెట్ లను కూడా సంఘం ప్రచురించింది. వీటిని సంఘం వెబ్ పోర్టల్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. లేదా భారతీయ ప్రతిస్పర్ధ సంఘం సదుపాయ విభాగం నుండి హార్డ్ కాపీలను పొందవచ్చును.

-----

# సంస్థల కూటమి

# సంస్థల కూటమి

**ఉపోద్ఘాతం :**

**2002**, ప్రతిస్పర్థ చట్టం (చట్టాన్ని సవరించినట్లుగా) ఆధునిక ప్రతిస్పర్థ చట్టాల తత్త్వ శాస్త్రాన్ని అనుసరిస్తున్నది. పోటీని ప్రోత్సహించడంపై మరియు సంస్థల పోటీ నిరోధక విధానాలకు వ్యతిరేకంగా భారతీయ మార్కెట్లను రక్షించే లక్ష్యంతో ఉంటుంది. భారతదేశంలో పోటీపై ప్రతికూల ప్రభావం లేకుండా చూసే ఉద్దేశంతో, చట్టం పోటీ నిరోధక విధానాలను, సంస్థల ఆధిపత్య స్థాన దుర్వినియోగాన్ని నిషేధిస్తుంది మరియు కాంబినేషన్లను క్రమబద్ధీకరిస్తున్నది. (విలీనాలు, సమ్మేళనాలు మరియు సముపార్జనలు).

భారతదేశంలోని మార్కెట్లలో పోటీపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని కలిగించే లేదా అందుకు కారణమయ్యే ఏదైనా ఒప్పందాన్ని చట్టం నిషేధిస్తున్నది. ఏదేని అట్టి ఒప్పందం ఏదీ చెల్లుబాటు కాదు.

ఒక ఒప్పందం సమాన స్థాయి సంస్థల మధ్య అంటే సంస్థలు, వ్యక్తులు, అసోసియేషన్స్ మొదలైన వాటి మధ్య సరకుల సమరూప లేదా సారూప్యత వర్తకంలో లేదా సర్వీసుల కేటాయింపులో నిమగ్నమై ఉండవచ్చు. లేదా ఇది వివిధ స్థాయిలలోని అంటే వివిధ మార్కెట్లలో వేర్వేరు దశలలో లేదా వరుస ఉత్పాదక స్థాయిలలో ఉన్న సంస్థల లేదా వ్యక్తుల మధ్య ఉండవచ్చు.

చట్టంలోని 3వ విభాగం క్రింద పోటీపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని కలిగివున్నట్లు భావించబడే సమాంతర ఒప్పందాలలో సంస్థల కూటమీకరణ ఒకటి.

**సంస్థల కూటమి అంటే ఏమిటి ?**

చట్టంలోని 2వ విభాగం, 'సి' ఖండంలో సంస్థ కూటమిని నిర్వచించడమయింది.

**"సంస్థల కూటమి" లో ఉత్పత్తి, పంపిణీ, విక్రయం లేదా ధరలను నియంత్రించడానికి లేదా నియంత్రించే ప్రయత్నంలో తమను తాము ఒప్పందంలో నిర్దేశించిన ఉత్పత్తిదారులు, విక్రయదారులు, పంపిణీదారులు, వర్తకులు లేదా సర్వీసు ప్రొవైడర్ల సంఘం వాణిజ్య వస్తువులు లేదా సేవలను అందించడం వంటివి చేరి వుంటాయి.**

ధర, ఉత్పత్తి (సరకులు మరియు సర్వీసుతో సహా) లేదా ఖాతాదారుల విషయంలో పోటీపడకుండా ఉండటానికి సంస్థల (ఒక వ్యక్తి, ఒక ప్రభుత్వ శాఖ మరియు వ్యక్తుల / సంస్థల అసోసియేషన్లతోపాటు) మధ్య కుదుర్చుకునే ఒప్పందాలనే సంస్థల కూటమి అంటారు. విభాగం 2 (హెచ్) లో చట్టం ఒక సంస్థ యొక్క వివరణాత్మక నిర్వచనం ఇస్తుంది. పోటీ స్థాయిలకు మించి ధరను పెంచడం సంస్థల కూటమి ఉద్దేశ్యం. ఫలితంగా, వినియోగదారులకు మరియు ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లుతుంది. వినియోగదారుల విషయంలో, అధిక ధరలు, తక్కువ నాణ్యత మరియు సరకులు లేదా సర్వీసులకు తక్కువ లేదా ఎటువంటి ఎంపిక ఉండకుండా పోవడానికి దారితీస్తుంది.

ధరలను నిర్ణయించడానికి, ఉత్పత్తి మరియు సరఫరాను పరిమితం చేయడానికి, మార్కెటు వాటా లేదా విక్రయాల కోటాలను కేటాయించడానికి లేదా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మార్కెట్లలో మోసపూరిత బిడ్డింగ్ లేదా బిడ్ – రిగ్గింగ్‌లలో పాల్గొనడానికి రెండు లేదా అంతకంటే ఎక్కవ సంస్థలు స్పష్టమైన లేదా అవ్యక్త ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు సంస్థల కూటమి ఉంటుందని చెప్పడమయింది. పోటీ సంస్థల మధ్య పోటీ పడకూడదు లేదా పోటీని నియంత్రించకూడదు అనేదే సంస్థల కూటమికి సంబంధించిన నిర్వచనంలో ఒక ముఖ్యమైన పరిమాణంగా ఉంది.

ఒక సంస్థల కూటమిలోని అన్ని సంస్థలు ఒకే దేశానికి సంబంధించినవైనప్పుడు లేదా సంస్థల కూటమి ఒకటి కంటే ఎక్కువ దేశాల మార్కెట్లను ప్రభావితం చేసినప్పుడు అది ఒక అంతర్జాతీయ సంస్థల కూటమిగా ఉందని చెప్పడమయింది.

దిగుమతి సంస్థల కూటమి దేశంలోకి దిగుమతుల ఉద్దేశం కోసం కలిసి పనిచేసే సంస్థల (సంస్థల అసోసియేషన్‌తో సహా) ను కలిగివుంటుంది.

ఇతర దేశాలలోని మార్కెట్లను సంస్థల కూటమిగా ఏర్పాటు చేయడానికి ఒక ఒప్పందంతో ఒక దేశం ఆధారంగా ఎగుమతి సంస్థల కూటమిని రూపొందించడమయింది. చట్టంలో పోటీ నిరోధక ఒప్పందాలకు సంబంధించిన నిబంధనల నుండి మినహాయించబడిన భారతదేశం నుండి ఎగుమతుల కోసం మాత్రమే సంస్థల కూటమిని ప్రత్యేకంగా ఉద్దేశించడమయింది.

**అదనపు ప్రాదేశిక అందుబాటు :**

సంస్థల కూటమితో సహా పోటీ నిరోధక కార్యకలాపాలు, భారతదేశానికి వెలుపల జరుగుతున్నప్పటికీ, భారతదేశంలో పోటీపై ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇద చట్టం యొక్క పరిధిలో ఉంటుంది. వీటిని సంఘం విచారణ చేయవచ్చు. అయితే, ఈ చట్టం అదనపు ప్రాదేశిక అందుబాటును కలిగివుంది. (విభాగం 32).

**సంస్థల కూటములు – ఊహించిన ప్రమాదాలు :**

చట్టంలో పేర్కొన్న నాలుగు రకాల సంస్థల కూటములతో కలుపుకొని సరకుల ఆనుషంగిక లేదా సారూప్య వర్తకం లేదా సర్వీసుల ఏర్పాటులో (సాధారణంగా సమాంతర ఒప్పందాలుగా పిలిచే) సంస్థల కూటములతో సమానంగా నిమగ్నమై ఉన్న సంస్థల మధ్య ఒప్పందాలు, పోటీపై తీవ్ర ప్రభావాన్ని చూపించవచ్చునని భావించడమయింది మరియు అందుచేత, అవి పోటీ నిరోధకమైనవి, చెల్లనివి.

అయితే, జాయింట్ వెంచర్స్ ద్వారా కుదుర్చుకున్న ముందు పేరాలలో పేర్కొన్న పై నాలుగు రకాల సమాంతర ఒప్పందాలు, పోటీపై తీవ్రమైన ప్రభావాన్ని కలిగివుండవని భావించినప్పుడు లేదా మరియు అవి ఉత్పత్తి, సరఫరా, పంపిణీ, నిల్వ సరకుల సేకరణ లేదా నియంత్రణ, లేదా సేవలను అందించడంలో సామర్థ్యాన్ని పెంచినట్లయితే చట్టంలోని 3వ విభాగం (3) ఉప-విభాగం లోని పై నిబంధనల నుండి మినహాయించడమయింది.

క్రింది వాటితోపాటు చట్టంలోని 3వ విభాగం (3)వ ఉప-విభాగం వర్తింపు కాని ఒప్పందాలు

- టై-ఇన్ ఏర్పాట్లు.
- ప్రత్యేక సరఫరా ఏర్పాట్లు.
- ప్రత్యేక పంపిణీ ఒప్పందం.
- ఒప్పందం నిరాకరణ.
- తిరిగి అమ్మకపు ధర నిర్వహణ.

పోటీపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని కలిగివుంటుందని భావించరాదు మరియు 'కారణాల నియమం' పద్ధతిని ఉపయోగిస్తూ వాస్తవాలపై ఆధారపడి సంఘం అంచనా వేస్తుంది.

**సంస్థల కూటముల సాధారణ లక్షణాలు :**

- సాధారణంగా సంస్థల కూటములు గోప్యంగా పనిచేస్తాయి.
- సంస్థల కూటమి సభ్యుని సంఘం గుర్తించడాన్ని నివారించడానికి దాదాపు తమ కార్యకలాపాలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తారు.
- ప్రతీకార బెదిరింపుల ద్వారా సంస్థల కూటమి నిరంతరం ఉండేలా చూస్తుంది. ఎవరేని సభ్యుడు మోసం చేసినట్లయితే వ్యాపారానికి దూరంగా ఉంచడానికి లేదా మోసం చేసే సభ్యుని ఒంటరిని చేయడానికి తాత్కాలిక ధర తగ్గింపు ద్వారా సంస్థల కూటమి సభ్యులు ప్రతీకారం తీర్చుకుంటారు.
- పరిహార పథకంగా పేర్కొనే మరొక పద్ధతి మోసాన్ని నిరుత్సాహపరచేందుకు వీలుగా ఉంటుంది. ఈ పథకం క్రింద సంస్థల కూటమిలోని ఒక సభ్యుడు తమకు కేటాయించిన వాటా కంటే ఎక్కువకు విక్రయించారని కనుగొన్నట్లయితే దానిని ఇతర సభ్యులకు నష్టపరిహారంగా చెల్లించాల్సి ఉంటుంది.

**సంస్థల కూటముల ఏర్పాటుకు అనువైన పరిస్థితులు :**

మార్కెటులో సమర్థవంతమైన పోటీ ఉన్నట్లయితే, సంస్థల కూటమిని ఏర్పాటు చేయడం, కొనసాగించడం చాలా కష్టంగా ఉంటాయని కనుగొనడమయింది. సంస్థల కూటమిని ఏర్పాటు చేయడానికి సహాయపడే కొన్ని పరిస్థితులు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

- అధిక ఏకాగ్రత – కొంతమంది పోటీదారులు.
- అధిక ప్రవేశం – నిష్క్రమణ అడ్డంకులు.
- ఉత్పత్తుల సజాతీయత (అదేవిధమైన ఉత్పత్తులు)
- అదేవిధమైన ఉత్పత్తి వ్యయాలు.
- అధిక సామర్ధ్యం.
- ఉత్పత్తిపై వినియోగదారుల అధిక విశ్వసనీయత.
- రహస్య ఒప్పంద చరిత్ర.
- క్రియాశీల వర్తక సంఘం.

**సంస్థల కూటములపై విచారణ :**

చట్టంలోని 10వ విభాగం క్రింద సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని, ఇతర వాటితోపాటు సంస్థల కూటములను నిషేధించే చట్టంలోని 3వ విభాగంలోని నిబంధనలకు సంబంధించిన ఏదేని ఆరోపిత ఉల్లంఘనను సంఘం దర్యాప్తు చేయవచ్చును.

సంస్థల కూటముల ఒక ప్రధమ దృష్ట్యా నమ్మదగిన కేసు ఉందని సంతృప్తి చెందడంపై, దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించవలసిందిగా సంఘం డైరెక్టర్ జనరల్‌ను ఆదేశించాలి. అవసరమైన దస్తావేజుల పరిశోధన, మరియు దస్తావేజులను సమర్పించమని కోరుతూ మరియు అఫిడవిట్లపై సాక్ష్యాలను స్వీకరిస్తూ, ఎవరేని వ్యక్తిని ఆహ్వానిస్తూ లేదా హాజరు కావాలని ఒత్తిడి చేస్తూ మరియు ప్రమాణపూర్వకంగా ఆయనను పరిశీలించడం వంటి అంశాలకు సంబంధించి పౌర న్యాయ ప్రక్రియ స్మృతి క్రింద సివిల్ కోర్టులో సంక్రమించిన అధికారాలను సంఘం కలిగివుంటుంది. డైరెక్టరు జనరల్‌కు, దర్యాప్తులను జరిపే ఉద్దేశ్యం కోసం, ''అన్వేషణ మరియు జప్తు'' నిర్వహించే అధికారాలే కాకుండా సివల్ కోర్టు అధికారాలను సంక్రమింప చేయడమయింది.

**గమనిక :-** విచారణ, దర్యాప్తులకు సంబంధించిన కార్యవిధానాల వివరాల కోసం, **2009**, మే **21** తేదీగల **2009**, భారతీయ ప్రతిస్పర్ధ సంఘం (జనరలు) రెగ్యులేషన్‌ను దయచేసి చూడండి. (సిసిఐ వెబ్‌సైట్ www.cci.gov.in లో కూడా లభ్యంగా ఉంది).

## సంఘం అధికారాలు :

హెచ్చు ధరల కోసం ఏర్పడిన సంస్థల కూటమిని (కార్టల్) విచారించి, అట్టి ఒప్పందం కొనసాగిన ప్రతి సంవత్సరానికి దాని లాభంలో 3 రెట్ల వరకు లేదా అట్టి ఒప్పందం కొనసాగిన ప్రతి సంవత్సర టర్నోవరులో 10 శాతం వరకు ఏది ఎక్కువైతే ఆ మొత్తానికి జరిమానాగా విధించడానికి సంఘానికి అధికారమివ్వడం జరిగింది. ఒక వ్యాపార సంస్థ 'కంపెనీ' అయినప్పుడు, అపరాధానికి పాల్పడిన దాని డైరెక్టర్లు / అధికారులపై కూడా చర్య తీసుకొనబడుటకు బాధ్యలై ఉంటారు.

దీనికి అదనంగా, ఇతర విషయాలతోపాటు ఈ క్రింది ఉత్తర్వుల (27వ విభాగం) లో ఏవేని లేదా అన్నింటిని జారీ చేయడానికి సంఘానికి అధికారం ఉంది.

- అట్టి ఒప్పందాన్ని నిలిపివేయమని మరియు తిరిగి ఒప్పందం కుదుర్చుకొనవద్దని సంస్థల కూటమి ఒప్పంద పార్టీలను ఆదేశించడం.
- ఒప్పందాన్ని మార్పు చేయడానికి సంబంధిత వ్యాపార సంస్థలను ఆదేశించడం.
- సంఘం జారీ చేయునట్టి ఇతర ఉత్తర్వులకు కట్టుబడి ఉండమని మరియు ఖర్చులు ఏవైనా ఉంటే వాటి చెల్లింపుతో సహా ఉత్తర్వులను పాటించమని సంబంధిత  వ్యాపార సంస్థలను ఆదేశించడం.
- అది ఉచితమని భావించినట్టి ఇతర ఉత్తర్వులను జారీ చేయడం లేదా అట్టి ఆదేశాలను జారీ చేయడం.

## ఉదారత పథకం :

సంస్థల కూటమికి సంబంధించిన పూర్తి, వాస్తవమైన మరియు కీలకమైన సమాచారాన్ని అందించే సంస్థల కూటమి సభ్యునిపై తక్కువ జరిమానాను విధించడం ద్వారా ఉదారతను మంజూరు చేయడానికి చట్టంలోని 46వ విభాగం సంఘానికి అధికారమిస్తుంది. సంస్థల కూటములను కనిపెట్టి విచారణ జరపడంలో సహాయపడటానికి సభ్యులను ప్రోత్సహించడానికిగాను ఈ పథకాన్ని రూపొందించడం జరిగింది. సంస్థల కూటమిని విజయవంతంగా ప్రాసిక్యూట్ చేయడానికి సంస్థల కూటమికి చెందిన సభ్యుడు అందజేసిన సాక్ష్యం అవసరమవుతుందన్న ఆధారాంశంపై ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. అదేవిధమైన ఉదార పథకాలు, సంస్థల కూటమిపై విజయవంతంగా చర్య తీసుకోవడంలో విదేశీ అధికార పరిధికి చెందిన పోటీ అధికారులకు చాలా ఉపయోగకరమైనవి అని నిరూపించబడ్డాయి.

సంస్థల కూటమి స్థాయిలను భంగం చేసి మరియు సంఘానికి సహాయకారిగా ఉండి, ఆరోపించబడిన సంస్థల కూటమిని ఛేధించడంలో కీలకపాత్ర వహించిన సంస్థల కూటమి సభ్యులకు ఉదారతను మంజూరు చేయడానికి సంబంధించిన ప్రక్రియ, కార్యవిధానం మరియు పద్ధతి క్రమాన్ని ఏర్పాటు చేయడానికిగాను భారత ప్రతిస్పర్ధ సంఘం (తక్కువ జరిమానా) నిబంధనావళి, 2009 ను సంఘం ప్రకటించింది.

**గమనిక :** తక్కువ జరిమానా కోసం నిబంధనలకు చెందిన వివరాల కొరకు 13, ఆగస్టు 2009 తేదీగల భారత ప్రతిస్పర్ధ సంఘం (తక్కువ జరిమానా) నిబంధనావళి, 2009 ని చూడండి (www.cci.gov.in సిసిఐ వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంటుంది.)

**మధ్యంతర ఉత్తర్వు :**

చట్టంలోని 33వ విభాగం క్రింద, విచారణ పెండింగులో ఉన్న సమయంలో సంఘం అవసరమని భావించిన చోట పార్టీకి నోటీసు ఇవ్వకుండా విచారణ ముగిసే వరకు లేదా తదుపరి ఉత్తర్వుల వరకు ఆరోపించబడిన ఉల్లంఘనను కొనసాగించడం నుండి ఏదేని పార్టీని తాత్కాలికంగా నిలిపివేయవచ్చును.

**గమనిక :-** మధ్యంతర ఉత్తర్వులకు సంబంధించిన కార్యవిధానాల కొరకు 21, మే 2009 తేదీన నిర్దిష్టపరచబడిన సిసిఐ (సాధారణ నిబంధనావళి) 2009 ని చూడండి (www.cci.gov.in సిసిఐ వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంటుంది.)

**అప్పీళ్లు :**

చట్టంలో నిర్దిష్టపరచబడిన విభాగాల క్రింద సంఘం జారీ చేసిన ఏదేని ఆదేశం లేదా చేసిన నిర్ణయం లేదా జారీ చేసిన ఉత్తర్వుపై అప్పీళ్లను విచారించి పరిష్కరించడానికి చట్టంలోని 53వ విభాగం క్రింద జాతీయ కంపెనీ న్యాయ అప్పిలేటు ట్రిబ్యునల్ (ఎన్.సి.ఎల్.ఏ.టి) ను ఏర్పాటు చేయడం జరిగింది.

సంఘం ఉత్తర్వు / ఆదేశం / నిర్ణయం అందిన 60 రోజులలోగా అప్పీలును దాఖలు చేయాలి.

---

---

# బిడ్ రిగ్గింగ్

---

---

## బిడ్ రిగ్గింగ్

**ఉపోద్ఘాతం :**

**2002**, ప్రతిస్పర్ధ చట్టం, (సవరించినట్లుగా), **[చట్టం]**, ఆధునిక ప్రతిస్పర్ధ చట్టాల తర్కాన్ని అనుసరిస్తుంది. మరియు పోటీని పెంపొందించడానికి మరియు వ్యాపార సంస్థలచే పోటీ నిరోధక విధానాలకు ప్రతికూలంగా భారతీయ మార్కెట్లను రక్షించడానికి దీనిని ఉద్దేశించడమయింది. ఈ చట్టం, పోటీ నిరోధక ఒప్పందాలను, వ్యాపార సంస్థలచే అదుపులో ఉంచుకునే స్థితిని దుర్వినియోగ పరచడాన్ని నిషేధించి, భారతదేశంలో పోటీపై ప్రతికూల ప్రభావం లేకుండా చూసే ఉద్దేశ్యంతో కలయికలను (విలీనాలు, సమ్మేళనాలు మరియు సముపార్జనలు) క్రమబద్ధీకరిస్తుంది.

ఈ చట్టం, భారతదేశంలోని మార్కెట్లలో పోటీపై చెప్పుకోదగిన ప్రతికూల ప్రభావాన్ని కలిగించే లేదా కలిగించగల ఏదేని ఒప్పందాన్ని నిషేధిస్తుంది. ఏదేని అట్టి ఒప్పందం చెల్లదు.

ఒక ఒప్పందం క్షితిజ సమాంతరంగా ఉండవచ్చును. అంటే ఒకే రకమైన లేదా అదే విధమైన వస్తువుల వర్తకం లేదా సేవల కల్పనలో నిమగ్నమైనట్టి వ్యాపార సంస్థలు, వ్యక్తులు, అసోసియేషన్ల మధ్య లేదా అది నిలువుగా ఉండవచ్చును. అంటే వస్తువులు మరియు సేవలకు సంబంధించి వివిధ మార్కెట్లలో వివిధ దశలు లేదా ఉత్పత్తి పరంపరలోని వ్యాపార సంస్థలు లేదా వ్యక్తుల మధ్య ఉండవచ్చును.

వేలంపాట ధరను కృత్రిమంగా పెంచడం లేదా తగ్గించడం లేదా లాలూచీ వేలంపాట అనేది క్షితిజ సమాంతర ఒప్పందాలలో ఒకటి. ఈ చట్టంలోని 3వ విభాగం క్రింద, పోటీపై చెప్పుకోదగిన ప్రతికూల ప్రభావాన్ని కలిగి ఉన్నట్టిదిగా దీనిని భావించాలి.

**బిడ్ రిగ్గింగ్ అంటే ఏమిటి ?**

చట్టంలోని 3వ విభాగంలోని ఉప-విభాగం (3) కు గల వివరణ ఈ క్రింది విధంగా నిర్వచిస్తుంది.

> **"బిడ్ - రిగ్గింగ్ అంటే వేలంపాటకు పోటీని తొలగించే లేదా తగ్గించే ప్రభావాన్ని కలిగివున్నట్టి లేదా వేలంపాట ప్రక్రియను ప్రతికూలంగా ప్రభావితం లేదా తారుమారు చేయునట్టి ఒకే రకమైన లేదా అదే విధమైన ఉత్పత్తి లేదా వస్తువుల వర్తకం లేదా సేవల కల్పనలో నిమగ్నమైన ఉప-విభాగం (3)లో నిర్దేశించిన వ్యాపార సంస్థలు లేదా వ్యక్తుల మధ్య ఏదేని ఒప్పందం" గా ఉంది.**

వేలంపాటదారు లాలూచీపడి వేలంపాట మొత్తాన్ని ముందుగా నిర్ధారించిన ఒక స్థాయి వద్ద నిలిపి వేసినప్పుడు వేలంపాట రిగ్గింగు జరుగుతుంది. అట్టి ముందు నిర్ధారణ వేలంపాట గ్రూపులోని సభ్యులు ఉద్దేశ్యపూర్వకంగానే చాకచక్యంగా మోసపుచ్చడం ద్వారా జరుగుతుంది. వేలంపాటదారులు యదార్ధమైన లేదా సమర్ధవంతమైన వారుగా ఉండవచ్చును. కానీ, వారు లాలూచీపడి, ఏకగ్రీవంగా వ్యవహరిస్తారు.

**బిడ్ రిగ్గింగ్ అనేది పోటీ నిరోధకం :**

అత్యంత అనుకూలమైన షరతులు, నిబంధనలపై వస్తువులు లేదా సేవలను సేకరించడానికి వీలుకల్పించడానికి ఒక విధానంగా వేలంపాటను నిర్దేశించడం జరిగింది. ప్రభుత్వ (మరియు ప్రభుత్వ సంస్థలు) మరియు ప్రైవేటు సంస్థలు (కంపెనీలు, కార్పొరేషన్లు మొదలైనవి) రెండూ వేలంపాట ఆహ్వానాన్ని చేపడతాయి. కానీ, రాబోయే వేలంపాటదారులు లాలూచీపడి లేదా ఏకమై వ్యవహరించినట్లయితే అత్యంత అనుకూలమైన ధరలను పొందాలనే ఉద్దేశ్యం మరియు పరిస్థితులు ప్రతికూలంగా జరుగుతాయి. అట్టి లాలూచీ వేలంపాట లేదా వేలంపాట రిగ్గింగు, టెండర్లను ఆహ్వానించే అసలు ప్రయోజనాన్ని ఉల్లంఘించడమవుతుంది. మరియు ఇది స్వతస్సిద్ధంగా పోటీ నిరోధకమై ఉంటుంది.

లాలూచీ వేలంపాట లేదా వేలంపాట రిగ్గింగు అనేక విధాలుగా ఉంటుంది. వాటిలో అత్యంత సాధారణంగా అనుసరించే విధానాలు ఈ క్రింది విధంగా ఉంటాయి :

- ఒకేవిధమైన వేలంపాట పత్రాలను దాఖలు చేయడానికి ఒప్పందాలు.
- అత్యంత తక్కువ బిడ్‌ను ఎవరు సమర్పించాలి అనే విషయంపై ఒప్పందాలు, కవర్ బిడ్లను దాఖలు చేయడానికి ఒప్పందాలు (బుద్దిపూర్వకంగా పెంచిన బిడ్లు).
- ఒకరిపై ఒకరు బిడ్‌ను వేయకుండా ఉండుటకు ఒప్పందాలు.
- బిడ్ల ధరలు లేదా నిబంధనలను లెక్కవేయడానికై సాధారణ విధివిధానాలపై ఒప్పందం.
- బయటి వేలంపాటదారులను ఒత్తిడి చేయడానికి ఒప్పందాలు.
- వంతులవారీ ప్రాతిపదికన లేదా భౌగోళిక లేదా వినియోగదారు కేటాయింపు ప్రాతిపదికన ముందుగానే వేలంపాట విజేతలను ప్రకటించడానికి ఒప్పందాలు.
- వస్తువుల అమ్మకం కొరకు వేలం వద్ద ఎవరేని పార్టీలు ఇవ్వచూపే బిడ్ల విషయమై ఒప్పందం లేదా పోటీని అంచనా వేసి లేదా వక్రీకరించే వస్తువుల అమ్మకానికి సంబంధించిన ఏదేని వేలానికి వేలంపాట పాడటం నుండి తప్పుకోవడానికి ఏదేని పార్టీ ఒప్పుకునే ఏదేని ఒప్పందం.

విజయవంతమైన వేలంపాటదారుల లాభాలలో కొంత శాతాన్ని విభజించడం ద్వారా విజయవంతంకాని వేలంపాటదారులకు నష్టపరిహారం ఇచ్చే విధానం ఇట్టి కొన్ని ఒప్పందాలలో అంతర్గతంగా ఉంది.

ప్రభుత్వ టెండర్లలో వేలంపాట రిగ్గింగు జరిగినట్లయితే, దాని కొనుగోళ్ళపైనా ప్రభుత్వ ఖర్చుపైనా తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను అది కలిగి ఉండగలదు.

వేలంపాట రిగ్గింగు లేదా లాలూచీ వేలంపాటను చట్టంలో తీవ్రమైనదిగా పరిగణించడం జరిగింది. పురోభావ్య విధానం అట్టి తీవ్రమైన పరిగణనను తెలియజేస్తుంది.

**బిడ్ రిగ్గింగు రూపాలు**

వేలంపాట రిగ్గింగు అనేక రూపాలలో జరగవచ్చు. కానీ అత్యధిక వేలంపాట రిగ్గింగు కుట్రలు సాధారణంగా ఈ క్రింది ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కేటగిరీలలోకి వస్తాయి.

**బిడ్ రద్దు**

వేలంపాట రద్దు పథకాలలో వేలంపాట పాడటానికై అన్యతా భావించబడునట్టి ఇంతకు ముందు వేలంపాటను కలిగివున్నట్టి ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది పోటీదారులు వేలంపాట నుండి తప్పుకోవడానికి లేదా ఇంతకుముందు దాఖలు చేసిన బిడ్‌ను తిరిగి తీసుకోవడానికి ఒప్పందం కుదుర్చుకుంటారు. అందువలన, నిర్దేశించబడిన గెలుపొందే పోటీదారు బిడ్‌ను అంగీకరించడం జరుగుతుంది.

**పరిపూరక బిడ్డింగ్**

అంగీకరించడానికి చాలా ఎక్కువగా ఉన్నట్టి లేదా కొనుగోలుదారుకు అంగీకారం కాబోవునట్టి ప్రత్యేక నిబంధనలు కలిగి ఉన్నట్టి బిడ్లను దాఖలు చేయడానికి కొంత మంది పోటీదారులు అంగీకరించినపుడు పరిపూరక వేలంపాట (కవర్ & కర్టసీ వేలంపాటుగా పేర్కొనబడిన) జరుగుతుంది. కొనుగోలుదారు అంగీకారం పొందటానికై అట్టి బిడ్లు ఉద్దేశించబడలేదు. కానీ, అసలైన పోటీ వేలంపాట రూపాన్ని ఇవ్వటానికి మాత్రమే వాటిని రూపొందించడం జరిగింది. పరిపూరక వేలంపాట పథకాలు అనేవి అత్యంత తరచుగా సంభవించే వేలంపాట రిగ్గింగు రూపాలు మరియు రహస్యంగా పెంచి వేసిన ధరలను దాచి పెట్టడానికికై పోటీ స్వరూపాన్ని సృష్టించడం ద్వారా కొనుగోలుదారులను అవి మోసం చేస్తాయి.

**బిడ్ రొటేషను**

బిడ్ రొటేషను పథకాలలో కుట్రదారులందరూ బిడ్లను దాఖలు చేస్తారు. కానీ, అతి తక్కువ వేలంపాటదారుగా ఉండటానికి వంతు తీసుకుంటారు. వంతులవారీ నిబంధనలు మారిపోవచ్చును. ఉదాహరణకు ఒక్కొక్క కుట్రదారుకు సమానమైన మొత్తాన్ని కేటాయిస్తూ లేదా ఒక్కొక్క కుట్రదారు సైజుకు అనుగుణమైన పరిమాణాలను కేటాయిస్తూ కాంట్రాక్టు సైజు ప్రకారం కాంట్రాక్టులపై పోటీదారులు వంతు తీసుకోవచ్చును. కఠినమైన వంతులవారీ వేలంపాట విధానం అదృష్ట సూత్రాన్ని ధిక్కరిస్తుంది మరియు లాలూచీ జరుగుతున్నదని సూచిస్తుంది.

**సబ్-కాంట్రాక్టింగ్**

ఉప-కాంట్రాక్టు ఏర్పాట్లు తరచుగా వేలంపాటలో భాగంగా ఉంటున్నాయి. వేలం పాడకుండా ఉండటానికి లేదా నష్టంతో కూడిన బిడ్ ను దాఖలు చేయడానికి అంగీకరించే పోటీదారులు తరచుగా ఉప-కాంట్రాక్టులను స్వీకరిస్తారు లేదా విజయవంతమైన వేలంపాటదారు మార్పిడిలో కాంట్రాక్టర్లను సరఫరా చేస్తారు. కొన్ని పథకాలలో వారి మధ్య అక్రమంగా పొందిన ఎక్కువ ధరను పంచే లాభదాయక ఉప-కాంట్రాక్టు కోసం దానికి బదులుగా తరువాతి తక్కువ వేలంపాటదారుకు అనుకూలంగా తన బిడ్‌ను వెనక్కి తీసుకోవడానికి తక్కువ వేలంపాటదారు అంగీకరిస్తారు.

దాదాపు వేలంపాట రిగ్గింగు పథకాల అన్ని రూపాలు ఒక విషయంలో ఒకే విధంగా ఉంటాయి : గెలుపొందే వేలంపాటదారును ముందుగానే నిర్ధారించి లేదా కుట్ర చేసే అమ్మకం దారులలో పోటీని పరిమితం చేసి లేదా తీసివేసే కొంతమంది లేదా వేలంపాటదారులందరి మధ్య జరిగే ఒక ఒప్పందం.

**కొన్ని అనుమానాస్పద ప్రవర్తన నమూనాలు :**

వేలంపాట రిగ్గింగును కనిపెట్టడం కష్టతరం కావచ్చును. అయినప్పటికీ, అసాధారణ వేలంపాట ద్వారా అనుమానాలు ఉత్పన్నం కావచ్చును. లేదా వేలంపాటదారు ఏదైనా చెప్పవచ్చును లేదా చేయవచ్చును. టెండరుకు ఆహ్వానించిన ఇతర వ్యక్తులతో చర్చల తరువాతి వరకు టెండరు ఆహ్వానానికి స్పందించకుండా ఉండటానికి ఒక ఒప్పందం (లాలూచీ) కూడా ఒక వేలంపాట రిగ్గింగు అపరాధమే. వేలంపాటలలోని కొన్ని విధానాలు లాలూచీ అనుమానాన్ని ఉత్పన్నం చేయవచ్చును. అనుమానాస్పద ప్రవర్తనకు చెందిన పరిస్థితులలో ఈ క్రిందివి చేరి ఉన్నాయి (ఉదాహరణాత్మకమైనవి మరియు సంపూర్ణంగా లేనివి) :

1. వివిధ వేలంపాటదారులు వేసే బిడ్‌లో అదేరకమైన లేదా అదేవిధమైన తప్పులు మరియు అవకతవకలు ఉన్నాయి (స్పెల్లింగ్, వ్యాకరణ మరియు లెక్క వేయడం) అన్ని ఇతర బిడ్లను (కోల్పోయిన వారు) ఉద్దేశించిన బిడ్‌ను గెలుపొందినవారు తయారు చేసినట్లుగా ఇది సూచిస్తుంది.
2. చివరి నిమిషంలో మార్పులు జరిగినట్లుగా తెలియ చేసే కొన్ని దిద్దుబాట్లు మరియు మార్పులను బిడ్ పత్రాలు కలిగివుంటాయి.
3. వేలంపాటదారు తన/ఆమె కొరకు మరియు పోటీ దారు కొరకు కూడా ఒక బిడ్ ప్యాకేజీని కోరటం జరుగుతుంది.
4. వేలంపాటదారు అతని/ఆమె బిడ్‌ను మరియు పోటీదారు బిడ్‌ను కూడా దాఖలు చేస్తారు.
5. ఒక పార్టీ బిడ్ ఓపెనింగ్‌కు అనేక బిడ్‌లను తీసుకువస్తుంది. మరియు ఎవరెవరు వేలంపాట పాడుతున్నారో తెలుసుకున్న తరువాత తన బిడ్‌ను దాఖలు చేస్తుంది.
6. పోటీదారులు ముందుగా ఇవ్వజూపే సమాచారాన్ని తెలియచేస్తూ వేలంపాటదారు ఒక ప్రకటన చేస్తారు.
7. బిడ్ ఒక 'పూరక' 'గుర్తు;' లేదా 'కవర్' బిడ్ అని వేలంపాటదారు ఒక ప్రకటన చేస్తారు.
8. వేలంపాటదారులు ధరలను చర్చించారని మరియు ఒక అవగాహనకు వచ్చారని ఒక వేలంపాటదారు ఒక ప్రకటన చేస్తారు.

**బిడ్ రిగ్గింగ్ పై విచారణ :**

చట్టంలోని 19వ విభాగం క్రింద సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని, సంఘం బిడ్ రిగ్గింగును నిషేధించే చట్టంలోని 3వ విభాగం ఉప-విభాగం (3) క్రింద ఏదేని ఆరోపించబడిన ఉల్లంఘన గురించి విచారణ చేపట్టవచ్చును.

వేలంపాట రిగ్గింగుకు సంబంధించి ప్రథమ దృష్ట్యా నమ్మదగే కేసు ఉందని తృప్తి చెందిన మీదట, దర్యాప్తు జరిపి నివేదికను పంపవలసిందిగా డైరెక్టరు జనరల్‌ను సంఘం ఆదేశించాలి. ఎవరేని వ్యక్తిని హాజరు కమ్మని సమన్లు చేయడం లేదా హాజరగునట్లు చేయడం మరియు అతనిని ప్రమాణం మీద విచారించడం, పత్రాలను కనిపెట్టి దాఖలు చేయమని కోరడం మరియు ప్రమాణ పత్రంపై సాక్ష్యాన్ని స్వీకరించడం వంటి విషయాలకు సంబంధించి సివిల్ ప్రొసిజర్ కోడ్ క్రింద సివిల్ న్యాయ స్థానానికి సంక్రమించిన అధికారములనే సంఘం కలిగివుంటుంది. దర్యాప్తును నిర్వహించే నిమిత్తం డైరెక్టరు జనరలుకు 'శోధించడం మరియు జప్తు చేయడం' నిర్వహణా అధికారాలకు తోడు సివిల్ కోర్టు అధికారాలను కూడా సంక్రమింప చేయడం జరిగింది.

**గమనిక :-** విచారణ మరియు దర్యాప్తులకు సంబంధించిన కార్యవిధానాలకు చెందిన వివరాల కొరకు 21 మే, 2009 తేదీగల భారత ప్రతిస్పర్థ సంఘం (తక్కువ జరిమానా) నిబంధనావళిని చూడండి (www.cci.gov.in సిసిఐ వెబ్ సైట్ లో కూడా లభ్యంగా ఉంటుంది).

**సంఘం అధికారాలు :**

విచారణ తరువాత సంఘం, ఇతర విషయాలతో పాటు చట్టంలోని 27వ విభాగం క్రింద ఈ క్రింది ఉత్తర్వులలో ఏవేని లేదా అన్నింటిని జారీ చేయవచ్చును.

1. అట్టి ఒప్పందాన్ని నిలిపివేయమని మరియు తిరిగి ఒప్పందం కుదుర్చుకొనవద్దని పార్టీలను ఆదేశించడం.
2. సంఘం ఉత్తర్వులో నిర్ధిష్టపరచిన మేరకు మరియు రీతిలో సవరించిన ఒప్పందాలు ఉంటాయని ఆదేశించడం.
3. సంఘం జారీ చేయునట్టి ఇతర ఉత్తర్వులకు కట్టుబడి ఉండమని మరియు ఖర్చులు ఏవైనా ఉంటే వాటి చెల్లింపుతో సహా ఉత్తర్వులను పాటించమని సంబంధిత వ్యాపార సంస్థలను ఆదేశించడం.
4. అదే ఉచితమని భావించినట్టి ఇతర ఉత్తర్వులను జారీ చేయడం లేదా అట్టి ఆదేశాలను జారీ చేయడం.

**జరిమానా :**

సంఘం తాను ఉచితమని భావించునట్టి జరిమానాను విధించవచ్చును. వేలంపాట రిగ్గింగు లేదా లాలూచీ వేలంపాటకు పార్టీలుగా ఉన్నట్టి వ్యక్తులు లేదా వ్యాపార సంస్థలు ప్రతి ఒకరిపై గడచిన మూడు ముందు ఆర్థిక సంవత్సరాల సగటు టర్నోవరులో పదిశాతంగా జరిమానా ఉండవచ్చును. 3వ విభాగంలోని ఉప-విభాగం (3)లో నిర్దేశించిన వేలంపాట రిగ్గింగు లేదా లాలూచీ వేలంపాట ఒప్పందాన్ని సంస్థల కూటమి కుదుర్చుకొనినట్లయితే అట్టి సంస్థల కూటమి చేరిన ప్రతి ఉత్పత్తిదారు, పంపిణీదారు, వ్యాపారస్తుడు లేదా సర్వీసు ప్రొవైడరుపై అట్టి ఒప్పందం కొనసాగిన ప్రతి సంవత్సర లాభానికి 3 రెట్లు లేదా అట్టి ఒప్పందం కొనసాగిన ప్రతి సంవత్సర టర్నోవరులో 10 శాతం ఏది ఎక్కువైతే ఆ మొత్తాన్ని సంఘం జరిమానాగా విధించవచ్చును. అందువలన జరిమానా తీవ్రంగా ఉండి పొరపాటు చేసిన పార్టీపై ఆర్థిక పరమైన మరియు ఇతర ఖర్చు భారీగా ఉంటుంది.

చట్టంలోని 46వ విభాగం సంస్థల కూటమిలోని పార్టీ పెద్ద రిగ్గుంగుతో సహా సంస్థల కూటమి భంగానికి దారితీసే వాస్తవమైన పూర్తి మరియు కీలక సమాచారాన్ని వెల్లడి చేసినట్లయితే, దానిపై తక్కువ జరిమానా విధించడానికి సంఘానికి అధికారమిస్తుంది.

అయితే దర్యాప్తు సమయంలో, ఎట్టి షరతులపై తక్కువ జరిమానా విధించబడినదో అట్టి షరతులను పార్టీ పాటించలేదనీ లేదా వెల్లడి చేసిన సమాచారం కీలకమైనది కాదని లేదా తప్పుడు సాక్ష్యం ఇవ్వడమయిందనీ కనుగొన్నట్లయితే, అట్టి పార్టీ ఉదారతను స్వీకరించకపోవచ్చును.

**గమనిక :-** తక్కువ జరిమానాకు సంబంధించిన షరతులకు చెందిన వివరాల కోసం 13 ఆగష్టు, 2007 తేదీగల భారత ప్రతిస్పర్ధ సంఘం (తక్కువ జరిమానా) నిబంధనావళి 2009ని చూడండి. (www.cci.gov.in సిసిఐ వెబ్‌సైట్ పై కూడా అందుబాటులో ఉంటుంది).

**మధ్యంతర ఉత్తర్వు :**

చట్టంలోని 33వ విభాగం క్రింద, విచారణ పెండింగులో ఉన్న సమయంలో సంఘం, అవసరమని భావించిన చోట పార్టీకి నోటీసు ఇవ్వకుండా విచారణ ముగిసే వరకు లేదా తదుపరి ఉత్తర్వుల వరకు ఆరోపించబడిన ఉల్లంఘనను కొనసాగించడం నుండి ఏదేని పార్టీని తాత్కాలికంగా నిలిపివేయవచ్చును.

**గమనిక :** మధ్యంతర ఉత్తర్వులకు సంబంధించిన కార్యవిధానాల వివరాల కొరకు 21 మే, 2009 తేదీన నిర్ధిష్టపరచబడిన సిసిఐ (సాధారణ నిబంధనావళి) 2009 ని చూడండి (www.cci.gov.in సిసిఐ వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంటుంది).

**అప్పీళ్ళు :**

ఇందులో పేర్కొన్నట్టి సంఘం జారీ చేసిన ఆదేశాలు లేదా నిర్ణయం లేదా ఉత్తర్వు ఉల్లంఘన కారణంగా కలిగిన నష్టానికి నష్టపరిహారాన్ని అందించడానికి కూడా ఎన్.సి.ఎల్.ఏ.టి కు అధికారమివ్వడం జరిగింది.

సంఘం ఉత్తర్వు / ఆదేశం / నిర్ణయం అందిన 60 రోజులలోగా అప్పీలును దాఖలు చేయవలసి ఉంటుంది.

# పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్

## పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్

పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ అంటే, ప్రభుత్వ రంగ సంస్థచే వస్తువులు మరియు సేవలను కొనుగోలు చేయడం అని అర్థం. మరియు ఇది ప్రభుత్వాలకు చెందిన ఒక ముఖ్యమైన ఆర్థిక కార్యకలాపం. ఇది ప్రపంచ వ్యాప్తంగా జాతీయ ఆర్థిక వ్యవస్థల స్థూల దేశీయ ఉత్పత్తి (జిడిపి)లో సగటున 10-25 శాతం లెక్కకు వస్తుంది (యురోపియన్ కమీషన్ 2014). భారతదేశంలో ప్రభుత్వ సేకరణ (జిడిపి)లో చెప్పుకోదగినంత శాతంగా ఉంది.

వస్తువులు మరియు సేవల సేకరణను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో వివిధ మంత్రిత్వ శాఖలు, మునిసిపల్ మరియు ఇతర స్థానిక సంస్థలు, చట్టబద్ధమైన కార్పొరేషన్లు మరియు ప్రభుత్వ రంగ సంస్థలు చేపట్టడం జరుగుతుంది.

ఒక సమర్థవంతమైన సేకరణ విధానం యొక్క ప్రధాన ఉద్దేశం ఏమిటంటే, సామర్థ్యాన్ని ప్రోత్సహించడం. అంటే, అతి తక్కువ ధరతో సరఫరాదారుని ఎంపిక చేయడం లేదా సర్వ సాధారణంగా డబ్బుకు అత్యుత్తమమైన విలువను సాధించడం సమర్థవంతమైన ప్రభుత్వ సేకరణ ప్రభుత్వ నిధులను దుర్వినియోగపరచడాన్ని మరియు వృథా చేయడాన్ని నివారిస్తుంది. సరఫరాదారుల మధ్య తీవ్రమైన పోటీ ఈ ఉద్దేశ్యాలను నెరవేర్చడానికి ప్రభుత్వానికి సహాయ పడుతుంది. మరో విధంగా పోటీ తగ్గినపుడు, ఉదాహరణకు సరఫరాదారులు వేలంపాట లాలూచీకి పూనుకున్నపుడు సరసమైన ధరకంటే ప్రభుత్వం ఎక్కువగా చెల్లిస్తుంది. కావున పన్ను చెల్లింపుదారుల డబ్బు వృథా అవుతుంది.

సేకరణ నిబంధనలు లాలూచీ ఏర్పాట్లకు తెలియకుండానే వీలుకల్పించకపోవడం కీలకంగా ఉంది. సేకరణను నియంత్రించే క్రమానుసార నియమాలు, వేలంపాటను నిర్వహించే విధానం మరియు వేలంపాట రూపకల్పన అనేవి అన్నీ పోటీకి ఆటంకం కలిగించడానికి మరియు వేలంపాట లాలూచీ కుట్రలను ప్రోత్సహించడానికి లేదా సమర్థించడానికి సహాపడగలవు.

### పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్‌లో పోటీ సమస్యలు :

పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ నుండి ఉత్పన్నమయ్యే పోటీ సమస్యలు ఎక్కువగా వేలం ప్రక్రియ సమయంలో లేదా వేలం వ్యాప్తంగా వేలంపాటదారుల మధ్య లాలూచీ ఒప్పందాల వంటి సాధారణ మార్కెట్ సందర్భంలో ఉత్పన్నం కాగల వంటివే. గతంలో భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ యొక్క చాలా నివేదికలు, కేంద్ర

నిఘా సంఘం (సివిసి) యొక్క నిఘా నివేదికలు మరియు అనేక అధ్యయనాలు, ప్రభుత్వ సేకరణలో హెచ్చు ధరల కోసం కూటమిగా ఏర్పడటం మరియు వేలంపాటలో కృత్రిమంగా ధరను పెంచడం వంటివి విస్తృతంగా వాడుకలో ఉన్నట్లు నొక్కి చెప్పాయి.

పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్‌లో ప్రధాన సమస్య ఏమిటంటే, అది వేలంపాటదారులలో లాలూచీని ప్రోత్సహించి, సేకరణ ప్రక్రియ సామర్ధ్యంపై హానికలిగించే ప్రభావాలతో పోటీని తగ్గించవచ్చును. ఎందుకంటే, ప్రభుత్వ సేకరణను నియంత్రించే లాంఛనప్రాయ నియమాలు, పోటీదారుల మధ్య సమాచార ప్రసారాన్ని సులభతరం చేస్తాయి. ప్రత్యేకించి, అట్టి సందర్భాలలో ప్రవేశం కష్టతరమైనపుడు మరియు వేలంపాట 'విన్నర్ టేక్స్ ఆల్' పోటీపై ఆధారపడనపుడు సాధారణ ఆర్థిక మార్కెట్ లలో ఉన్నంత సులువుగానే వేలంలు మరియు వేలంపాట ప్రక్రియలలో లాలూచీ జరుగుతుంది.

సమర్ధవంతమైన ఫలితాన్ని నికరం చేసుకోవడంలో పోటీ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని దాదాపు అన్ని ప్రభుత్వ శాఖలలో అనుసరించిన సేకరణ యంత్రాంగం రూపొందించబడలేదని తరచుగా గమనించడమయింది. ఇంతేకాక, కొన్ని సందర్భాలలో అదే ఏర్పాటు పోటీ నిరోధక విధానాలకు వీలుకల్పిస్తున్నది. ప్రభుత్వ సేకరణ విషయంలో విశిష్టత ఏమిటంటే, నిబంధనలు మరియు శాసనముల కారణంగా, అట్టి విధానాలకు కళ్లెం వేయడానికై అధికారులు వ్యూహాత్మక ఐచ్ఛికాలను పరిమితమయ్యారు. కాగా, ఒక ప్రైవేటు కొనుగోలుదారు తన కొనుగోలు వ్యూహాన్ని సులభంగా ఎంపిక చేసుకోగలిగి ఉన్నపుడు ఖచ్చిత, క్రమబద్ధమైన / చట్టబద్ధమైన ప్రక్రియ మరియు అనేక స్థాయిలలో సవివరమైన పరిపాలక నిబంధనలు / కార్యవిధానాల కారణంగా పోటీ నిరోధక వర్తనలకు క్రియాశీలకంగా స్పందించడానికి ప్రభుత్వ రంగ సంస్థ పరిమితమైన ఐచ్ఛికాలను కలిగివుంది. ఈ నియమాలను ప్రభుత్వ రంగ సంస్థచే ఏదేని విచక్షణను దుర్వినియోగపరచడాన్ని అరికట్టడానికి ఒక ప్రయత్నంగా ఏర్పాటు చేయడమయింది. అయితే, సేకరణ ప్రక్రియ పూర్తి పారదర్శకత మరియు దాని ఫలితం లాలూచీని ప్రోత్సహించగలదు. వేలంపాటదారుల గుర్తింపు మరియు ప్రతి వేలంపాట షరతులు, నిబంధనల వంటి సమాచారాన్ని తెలియచేయడం, లాలూచీ ఒప్పందం నుండి ఉల్లంఘనలను కనిపెట్టడానికి, అట్టి సంస్థలను దండించడానికి మరియు భవిష్యత్తులో టెండర్లను మెరుగైన రీతిలో సమన్వయ పరచడానికై పోటీదారులకు వీలుకల్పిస్తుంది.

**పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్‌లో పోటీ ప్రాముఖ్యత :**

ఒక సమర్ధవంతమైన ప్రజా సేకరణ విధానం, పోటీని అనేక విధాలుగా ప్రభావితం చేయగలదు.

(i) సమర్ధవంతమైన సరఫరాదారులలో పోటీపై స్వల్పకాలిక ప్రభావాలు, అంటే; ఒక ప్రత్యేక టెండరులోని ప్రస్తుతమున్న సరఫరాదారులలో పోటీ తీవ్రతపై చూపే ప్రభావాలు అనేది ఒక సాధ్యమైన ప్రభావం మాత్రమే, అయితే ఇది ఒక్కటి మాత్రమే కాదు.

(ii) పోటీ వ్యతిరేక విధానాలకు చెందిన సత్వర ప్రభావం (ప్రజా ధనాన్ని కోల్పోవడం) కాక, దేశీయ మార్కెట్‌లో మొత్తం సమర్ధతపై ఒక లోతైన పర్యవసానం ఉంది. ప్రజా సేకరణ, పోటీపై ఇతర దీర్ఘకాల ప్రభావాలను కలిగి ఉండవచ్చును. ఎందుకంటే ప్రజా సేకరణ అనేది ఒక పారిశ్రామిక రంగానికి చెందిన (వినూత్న కల్పన స్థాయి, పెట్టుబడి స్థాయి, ఊర్ధ్వ ఏకీకరణ మొదలగు స్థాయిలు) ప్రధానమైన లక్షణాలను ప్రభావితం చేస్తుంది. ఇది తిరిగి భవిష్య టెండర్లలోని పోటీ స్థాయిలో కనబడుతుంది.

**పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్‌లో పోటీ ఏజెన్సీ పాత్ర :**

ప్రజా సేకరణలో లాలూచీని తగ్గించడానికై, పోటీ చట్టాలను గట్టిగా అమలు చేయవలసిన అవసరం ఉంది. సమర్ధవంతమైన సేకరణ ప్రక్రియలను రూపొందించి లాలూచీని కనిపెట్టుటకుగాను ప్రజా సేకరణ ఏజెన్సీలకు ప్రభుత్వ స్థాయిలన్నింటిలోనూ అవగాహన కల్పించాలి.

**ఎ) అమలు**

చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయడం ద్వారా వేలంపాటను కృత్రిమంగా పెంచడాన్ని గుర్తించి సరిచేయడం అనేది ప్రజా సేకరణ మార్కెట్ లో పోటీని ప్రోత్సహించడానికై పోటీ ప్రాధికారికి అత్యంత ప్రత్యక్షంగా ఉన్నట్టి విధానం. వేలంపాట రిగ్గింగును కనిపెట్టే రేటును పెంచడం ద్వారా మరియు గుర్తించినట్టి వేలంపాట రిగ్గర్లను తీవ్రంగా శిక్షించడం ద్వారానూ, పోటీ ప్రాధికారి సమర్ధవంతంగా వేలంపాట రిగ్గింగును నివారించవచ్చును. ఎందుకంటే వేలంపాట రిగ్గింగు ప్రయోజనాలు అనేవి ఒకసారి వారి లాలూచీని గుర్తించినపుడు వారికి కలిగే నష్టం కంటే చిన్నదిగా ఉంటుందని కంపెనీలు తెలుసుకుంటాయి.

చాలా అధికార పరిధులు తమ పోటీ చట్టాలలో నిర్దిష్టమైన నిషేధాలను కలిగివున్నాయి. ఇవి వేలం పాట రిగ్గింగును నిషేధిస్తాయి లేదా వేలంపాట రిగ్గింగును కేవలం పోటీ నియమాలను ఉల్లంఘించినట్లుగా భావించడాన్ని నిషేధిస్తుంది. ఇతర దేశాలు తమ అమలు విధానాన్ని కేవలం పోటీ వ్యతిరేక ఒప్పందాలపై సాధారణ విశ్వాస వ్యతిరేక చట్టాలపై వేలంపాట రిగ్గింగుకు వ్యతిరేకంగా ఆధారపరుస్తాయి. భారతదేశంలో 2002లో పోటీ చట్టంలోని 3(3) విభాగంతో పాటు 3(1) విభాగం క్రింద సదరు చట్టం వేలం రిగ్గింగు లేదా లాలూచీ వేలంపాట (ప్రత్యక్షంగాను లేదా పరోక్షంగాను)ను నిర్దిష్టంగా నిషేధిస్తుంది. పోటీపై (ఎప్రిషియబుల్ ఎడ్వర్స్ ఎఫెక్ట్ ఆన్ కాంపిటీషన్) చెప్పుకోదగినంత ప్రతికూల ప్రభావాన్ని కలిగి ఉండటానికై భావించబడిన నాలుగు ఒప్పందాలలో ఇది ఒకటి.

అట్టి పోటీ వ్యతిరేక ఒప్పందాలను విచారించి మరియు అట్టి ఒప్పందాలకు పార్టీలుగా ఉన్నట్టి ప్రతి ఒక వ్యక్తి లేదా వ్యాపార సంస్థకు మూడు ముందటి ఆర్థిక సంవత్సరాల సగటు టర్నోవరులో 10 శాతం వరకు జరిమానాను విధించడానికి భారత ప్రతిస్పర్ధ సంఘం (సంఘం/సిసిఐ)కు అధికారమివ్వడం జరిగింది.

అంతేకాకుండా సంస్థల కూటమి ద్వారా ఒప్పందం కుదుర్చుకున్నట్టి ఒప్పందం విషయంలో సంఘం అట్టి సంస్థల కూటమిలో చేరి ఉన్నట్టి ప్రతి ఒక ఉత్పత్తిదారు, అమ్మకందారు, పంపిణీదారు, వ్యాపారి లేదా సర్వీసు ప్రొవైడరుపై అట్టి ఒప్పందపు కొనసాగింపుకు చెందిన ప్రతి సంవత్సరానికి దాని లాభానికి మూడింతల వరకు లేదా అట్టి ఒప్పందపు కొనసాగింపుకు చెందిన ప్రతీ సంవత్సరపు తన టర్నోవరులో 10 శాతం ఏది ఎక్కువైతే దానిని జరిమానాగా విధించవచ్చును.

ఒక సంస్థ ఒక కంపెనీగా ఉన్నట్లయితే, దోషులైన దాని డైరెక్టర్లు / అధికారులు ప్రతికూలంగా వ్యవహరించవచ్చును. దీనికి అదనంగా క్రింది ఆదేశాలు (27వ విభాగం) ఏదైనా లేదా అన్నింటి ఇతర విషయాలతోపాటు జారీ చేసే అధికారం సంఘానికి ఉంది.

- అలాంటి ఒప్పందాన్ని మళ్ళీ కొనసాగించకూడదని మరియు పునఃప్రవేశించరాదని సంస్థల కూటమిలోని పార్టీలను నిర్దేశిస్తుంది.
- సంఘం నిర్దేశించినట్లుగా ఆ ఒప్పందాల మేరకు మార్పు పరిమితం చేయబడుతుంది.
- డైరెక్టర్లు సంఘాన్ని పాస్ చేయడానికి మరియు వ్యయాల చెల్లింపులతో సహా ఏదైనా ఇతర సంఘాల ద్వారా కట్టుబడి ఉండటానికి సంబంధిత సంస్థలను నిర్దేశిస్తారు. మరియు
- ఇలాంటి ఇతర ఉత్తర్వులను లేదా ఆదేశాలను జారీ చేయడం వంటివి చేయగలవు.

బి) **వకాలతు :**

టెండర్ల సేకరణలో బిడ్ రిగ్గింగ్ యొక్క ప్రమాదాల అవగాహనను పెంచడానికి అనేక పోటీ సంస్థలు కూడా వకాలతు ప్రయత్నాలలో పాల్గొంటారు ఈ వైపుగా విద్యా కార్యక్రమాలకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. సేకరణ ఏజెన్సీలు, ఇతరులు నిర్వహించే అడ్-హక్ సెమినార్లు మరియు శిక్షణా కోర్సులకై కొందరు అధికారులు తరచుగా బిడ్ రిగ్గింగ్ విద్యా కార్యక్రమాలను కలిగివుంటారు.

ఈ వివిధ కార్యక్రమాలు అనేక కారణాల వలన ఉపయోగకరంగా ఉన్నాయి.

(i) వారు సన్నిహిత సంబంధాల అభివృద్ధికి, పోటీ మరియు ప్రజా సేకరణ అధికారులకు సహాయం చేస్తారు.

(ii) వేలంపాట విధానాలకు చెందిన వాస్తవ ఉదాహరణల ద్వారా వేలం పాట ధరను కృత్రిమంగా పెంచడాన్ని కనిపెట్టడానికి మరియు వేలంపాట ధరను కృత్రిమంగా పెంచడం జరుగుతున్నదని సూచించదగు విధానాన్ని నిర్వహించడానికిగాను వారు ఏమి చేయాలనే దానిని గురించి సేకరణ అధికారులకు తెలియచేయడంలో వారు సహాయపడతారు.

(iii) వారు, మెరుగైన మరియు మరింత సమర్ధవంతంగా బిడ్ రిగ్గింగ్ ప్రవర్తనను ప్రాసిక్యూట్ చేయడానికై ఉపయోగించే సాక్ష్యాలను సేకరించేందుకు సేకరణ అధికారులకు శిక్షణనిస్తారు.

(iv) ప్రభుత్వంపై లేదా అంతిమంగా పన్ను చెల్లింపుదారుల పైనా బిడ్ రిగ్గింగ్ వ్యయం గురించి ప్రజా సేకరణ అధికారులు మరియు ప్రభుత్వ పరిశోధకులను చైతన్యపరచడానికి వారు సహాయపడతారు.

(v) సేకరణ టెండర్లలో ఏదేని పోటీని తగ్గించే బిడ్ రిగ్గింగ్ లేదా ఇతర చట్టవిరుద్ధ ప్రవర్తనలో సేకరణ అధికారులు పాల్గొనకూడదని వారు హెచ్చరిస్తారు.

**కుమ్మక్కు ఒప్పందానికి దోహదపడే పరిశ్రమ, ఉత్పత్తి మరియు సేవా లక్షణాలు**

లాలూచీకి ఉన్ముఖమయ్యే వివిధ పరిశ్రమలు మరియు ఉత్పత్తి లక్షణాలను ఆర్థిక సహకార మరియు అభివృద్ధి (ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్) సంస్థ జాబితాలో చేర్చింది. అవి,

(i) **తక్కువ సంఖ్యా కంపెనీలు :** చిన్న సంఖ్యా కంపెనీలు సరకు లేదా సేవలను సరఫరా చేసేటపుడు బిడ్ రిగ్గింగ్ సంభవించే అవకాశం ఉంటుంది. అమ్మకందార్ల సంఖ్య తక్కువగా ఉంటే బిడ్లను ఏ విధంగా రిగ్ చేయవచ్చనే విషయంపై ఒప్పందం చేసుకోవడానికి వారికి సులువుగా ఉంటుంది.

(ii) **ప్రవేశ అవరోధాలు :** కొన్ని వ్యాపార సంస్థలు ఇటీవలే మార్కెట్‌లోకి ప్రవేశించినపుడు లేదా ప్రవేశించేటట్లు ఉన్నపుడు అది ప్రవేశించడానికి ఖరీదైన, కష్టతరమైన లేదా నెమ్మదైనదిగాను ఉన్నందున ఈ ప్రవేశ అవరోధాలు సదరు మార్కెట్‌లోని సంస్థలకు బలమైన కొత్త ప్రవేశదారుల ఒత్తిడి నుండి రక్షణను కల్పించడం జరుగుతుంది. ఈ రక్షక అడ్డుగోడ వేలంపాట ధరను కృత్రిమంగా పెంచే ప్రయత్నాలకు మద్ధతునివ్వడానికి సహాయపడుతుంది.

(iii) **మార్కెట్ పరిస్థితులు :** కొనసాగుతున్న బిడ్ రిగ్గింగ్ ఒప్పందాలను అస్థిరపరిచేందుకై డిమాండ్ లేదా సరఫరాలో ముఖ్యమైన మార్పులు ఉంటాయి. లాలూచీ నష్టాన్ని పెంచేందుకు ప్రభుత్వ రంగం నుండి ఒక స్థిరమైన ఊహాజనిత ప్రవాహ డిమాండు ఉంటుంది. అదే సమయంలో ఆర్థిక సంక్షోభం లేదా అనిశ్చితి కాలానికి గాను, మోసపూరిత లాభాలతో కోల్పోయిన వ్యాపారాన్ని భర్తీ చేయడానికై వారు కోరుకున్నట్లుగా రిగ్ బిడ్లను పెంచడానికి పోటీదారులకు ప్రోత్సాహకాలు.

(iv) **పరిశ్రమ సంఘాలు :** విలువలు, ఆవిష్కరణ మరియు పోటీని ప్రోత్సహించడానికై, వ్యాపార లేదా సేవా సభ్యుల కొరకు చట్టబద్ధంగా అనుకూల పోటీ విధానాలుగా పరిశ్రమ సంఘాలను ఉపయోగించవచ్చు. దీనికి సంబంధించి, అక్రమ, పోటీవ్యతిరేక అవసరాలకు విరుద్దంగా ఉన్నపుడు ఈ సంఘాలు ఒక బిడ్ రిగ్గింగ్ ఒప్పందాన్ని చేరుకోవడానికి మరియు అమలు చేయడానికై మార్గాలు మరియు మార్గాల గురించి వారి చర్చలను జరిపి మరియు గోప్యంగా ఉంచేందుకై సంస్థ అధికారులచే ఉపయోగించబడ్డాయి.

(v) **పునరావృత వేలంపాట :** పునరావృత కొనుగోళ్ళు లాలూచీ అవకాశాలను పెంచుతాయి. వేలంపాట ఫ్రీక్వెన్సీ, ఒక బిడ్ రిగ్గింగ్ ఒప్పందపు సభ్యులు తమలో తాము ఒప్పందాలను కేటాయించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, తనకు వాస్తవంగా కేటాయించిన బిడ్లను లక్ష్యంగా చేసుకొని, ఒక మోసగాడిని వ్యాపార సంస్థల బృంద సభ్యులు శిక్షిస్తారు. అందువలన, క్రమబద్దమైన మరియు పునరావృతమయ్యే వస్తువులు లేదా సేవల కోసం ఒప్పందాలను ప్రత్యేక ఉపకరణాలు మరియు జాగరూకతో కూడిన మోసపూరిత టెండర్లను నిరుత్సాహపరిచేందుకు అవసరం కావచ్చును.

(vi) **ఒకే రకమైన లేదా సరళమైన ఉత్పత్తులు లేదా సేవలు :** వ్యక్తులు లేదా కంపెనీలు విక్రయించే ఉత్పత్తులు లేదా సేవలు ఒకేలా లేదా ఒకే మాదిరిగా ఉన్నట్లయితే, సాధారణ ధరల నిర్మాణంపై ఒప్పందానికి చేరుకోవడానికి సంస్థలకు సులభంగా ఉంటుంది.

(vii) **'ఏవైనా' కొన్ని ప్రత్యామ్నాయాలు :**

కొనుగోలు చేయబడిన ఉత్పత్తి లేదా సేవలకు ప్రత్యామ్నాయ వస్తువుల ప్రత్యామ్నాయ ఉత్పత్తులను లేదా సేవలను, కొన్ని ఏవైనా ఉంటే కొనుగోలు చేసే వ్యక్తులు, సంస్థలు లేదా రిగ్

బిడ్లు మరింత రక్షణగా ఉంటాయి. కొనుగోలుదారు కొని ఏవైనా ఉంటే, వస్తువుల ప్రత్యామ్నాయాలు మరియు అందువలన ధరలు పెంచే వారి ప్రయత్నాలు విజయవంతమవుతాయి.

(viii) **చిన్నది లేదా సాంకేతిక మార్పు లేనట్టి :** ఉత్పత్తి లేదా సేవలో కొంచెం లేదా ఎటువంటి ఆవిష్కరణ ఒప్పందాన్ని చేరటానికి మరియు అదనపు కాలం ఒప్పందాన్ని నిర్వహించడానికి సహాయపడతాయి.

**బిడ్-రిగ్గింగు హెచ్చరిక సంకేతాలు :**

బిడ్-రిగ్గింగ్ ను కనిపెట్టడంలో క్రింది అంశాలు ఉపయోగపడతాయి.

(i) **బిడ్లలో**

- అదే సరఫరాదారు తరచుగా అతి తక్కువ వేలంపాటదారుగా ఉండడం.
- గెలిచే టెండర్ల కేటాయింపు భౌగోళికంగా ఉండడం, కొన్ని భౌగోళిక ప్రాంతాలలో మాత్రమే గెలిచే టెండర్లను కొన్ని సంస్థలు సమర్పించడం.
- రెగ్యులర్ సరఫరాదారులు తాము బిడ్ వేయాలని భావించే టెండర్లకు బిడ్లు వేయడంలో విఫలమైనపుడు ఇతర టెండర్లకు బిడ్‌లను వేయడం కొనసాగించడం.
- కొందరు సరఫరాదారులు అనుకోకుండా వేలం నుండి ఉపసంహరించుకోవడం.
- కొన్ని సంస్థలు ఎల్లపుడూ బిడ్‌లను సమర్పించినా, ఎప్పుడూ విజయవంతం కాకపోవడం.
- గెలిచిన బిడ్డరుగా ఉండేందుకై ప్రతి సంస్థ తన వంతు తీసుకోవాలని చూడడం.
- రెండు లేదా అంతకంటే ఎక్కువ వ్యాపార సంస్థలు వాటిలో కనీసం ఒకదానికి బిడ్‌ను కలిగిఉన్నప్పటికీ, ఉమ్మడి బిడ్‌ను సమర్పించడం.
- విజయవంతం కాని వేలంపాటదారులకు గెలిచిన వేలంపాటదారు తరచుగా ఉప-కాంట్రాక్టుల పనిని అప్పగించడం.
- గెలిచిన వేలంపాటదారు కాంట్రాక్టును అంగీకరించిన తరువాత ఒక ఉప-కాంట్రాక్టరుగా గుర్తించబడడం.
- టెండరు గడువుకు ముందే పోటీదారులు తరచుగా కలుసుకోవడం లేదా సమావేశాలను నిర్వహించడం.

(ii) **పత్రాలలో**

- బిడ్లను ఒకే వ్యక్తి తయారు చేసినట్లు లేదా ఉమ్మడిగా తయారు చేయబడినట్లు సూచించే ఆధారాల కోసం అన్ని పత్రాలను జాగ్రత్తగా సరిపోల్చండి.

- వివిధ కంపెనీలు సమర్పించినట్టి బిడ్ పత్రాలు లేదా అక్షరాలలో ఒకే విధమైన తప్పులు / దిద్దుబాట్లు వర్ణక్రమ దోషాలు వంటివి.
- వివిధ కంపెనీల బిడ్లు ఒకేరకమైన చేతివ్రాత లేదా అక్షరాలతో ఉంటాయి. లేదా సారూప్య రూపాలు లేదా స్టేషనరీలను వాడాలి.
- ఒక సంస్థ నుండి బిడ్ పత్రాలు పోటీదారుల బిడ్లకు ఎక్స్‌ప్రెస్ సూచనగా ఉంటాయి లేదా మరొక బిడ్డరు యొక్క లెటర్ హెడ్ లేదా ఫ్యాక్స్ సంఖ్యను ఉపయోగిస్తాయి.
- వేర్వేరు కంపెనీల నుండి బిడ్లు ఒకే విధమైన తప్పుడు లెక్కలను కలిగివుంటాయి.
- వివిధ కంపెనీల నుండి బిడ్లు, కొన్ని అంశాల యొక్క ఖర్చు ఒకే విధమైన అంచనాలతో గణనీయమైన సంఖ్యను కలిగివుంటాయి.
- వివిధ కంపెనీల నుండి ప్యాకేజింగ్ ఒక రకమైన తపాలా ముద్రలు లేదా పోస్ట్ మాటరింగ్ యంత్ర గుర్తులను కలిగివుంటుంది.
- వివిధ కంపెనీల నుండి బిడ్ డాక్యుమెంట్లు అనేక చివరి నిమిషాల సర్దుబాట్లను, రబ్బర్లను లేదా ఇతర భౌతిక మార్పులను ఉపయోగించడం వంటి వాటిని సూచిస్తున్నాయి.
- వివిధ కంపెనీల ద్వారా సమర్పించిన బిడ్ పత్రాలు అవసరమైన లేదా ఊహించినట్లుగా తక్కువ వివరాలను కలిగివుంటాయి లేదా వాస్తవమైనది కాదని ఇతర సూచనలను అందిస్తాయి.

**(iii) వేలం పాట ధరలో**

అన్ కవర్ లాలూచీలకు సహాయపడటానికై బిడ్ ధరలను ఉపయోగించవచ్చు. వేలంపాట విజేత బిడ్ కంటే ఇతర బిడ్లు ఎక్కువగా ఉన్నప్పుడు, వేలం పాటదారులు ఒక కవర్ బిడ్డింగ్ పథకాన్ని ఉపయోగిస్తున్నారు. ఇంజనీరింగ్ వ్యయ అంచనాల కంటే ఎక్కువగా ఉన్న బిడ్ ధరలు లేదా ఇలాంటి టెండర్లకు ముందుగా వేసిన వేలం అంటే ఎక్కువగా బిడ్ ధరలు కూడా లాలూచీని సూచిస్తాయి. క్రింది వాటిని అనుమానాస్పదంగా పరిగణించవచ్చును.

- ధర పెరుగుదల ద్వారా వివరించలేనట్టి బిడ్డర్ల ద్వారా ధర లేదా ధర పరిధిలలో ఆకస్మిక మరియు ఒకే విధమైన పెరుగుదల
- ముందుగా ఊహించిన తగ్గింపు లేదా రిబేటు ఊహించని విధంగా లేకపోవడం.
- ప్రధానంగా క్రింది వాటిలో ఒకటి నిజమైనపుడు ఒకే రకమైన ధరలు ఆందోళనలను పెంచుతాయి
    - సుదీర్ఘకాలం పాటు సరఫరాదారుల ధరలు ఒకే విధంగా ఉంటాయి.
    - సరఫరాదారుల ధరలు గతంలో ఒకదానికొకటి భిన్నంగా ఉన్నాయి.
    - సరఫరాదారుల ధరను పెంచారు మరియు అది పెరిగిన ధరలచే సమర్థనీయంగా లేదు లేదా

➢ ముఖ్యంగా ఎక్కడేని చారిత్రాత్మకంగా ఇచ్చినట్టి మార్కెట్‌లో సరఫరాదారులు తగ్గింపులను తీసివేసారు.

- మరొక ఒకే విధమైన ఒప్పందం కొరకు సరఫరాదారుని బిడ్ కంటే ప్రత్యేక ఒప్పందం కోసం ఒక నిర్దిష్ట సరఫరాదారుని బిడ్ ఎక్కువగా ఉంటుంది.
- క్రొత్త లేదా అరుదైన సరఫరాదారు నుండి వేలం.
- తరువాత గత ధర స్థాయిల నుండి గణనీయమైన తగ్గుదలలు ఉన్నాయి. ఉదాః క్రొత్త సరఫరాదారు భంగం కలిగించి, ఇప్పటికే ఉన్న బిడ్డింగ్ సంస్థల కూటమిని కలిగి ఉండవచ్చు.
- సుదూర గమ్యస్థానాలకు డెలివరీ కంటే స్థానిక డెలివరీ కొరకు స్థానిక సరఫరాదారులు ఎక్కువ ధరల బిడ్డింగును చేశారు.
- స్థానిక మరియు స్థానికేతర కంపెనీలచే ఒకే రకమైన రవాణా ఖర్చులను సూచించబడ్డాయి.
- ఒక బిడ్‌ను సమర్పించడానికి ముందుగా ధరల నిర్ణయ సమాచారానికై టోకు వ్యాపారిని ఒక వేలంపాటదారు మాత్రమే సంప్రదిస్తారు.
- వేలంపాట ఎలక్ట్రానిక్ లేదా అసాధారణ సంఖ్యలతో సహా ఆఫర్లు వంటి ప్రభుత్వ వేలం యొక్క ఊహించని లక్షణాలు, వందల లేదా వేల సంఖ్యలో రౌండెడ్ సంఖ్యను ఆశించినట్లు, వేలంపాటదారులు సమాచారాన్ని మరియు సిగ్నలింగ్ ప్రాధాన్యతను తమలో తాము పంచుకోవడం ద్వారా లాలుచీకై ఒక వాహనం వలె ఉపయోగిస్తున్నారని సూచిస్తుంది.

**(iv) బిడ్డర్ల ప్రకటనలలో**

విక్రయదారులతో కలిసి పని చేసేటప్పుడు, కంపెనీలు ఒక ఒప్పందానికి వచ్చి లేదా వారి ధరలు లేదా అమ్మకం పద్ధతుల సమన్వయాన్ని సూచించే అనుమానాస్పద ప్రకటనలకై జాగ్రత్తగా చూడండి.

**(v) బిడ్డర్ల ప్రవర్తనలో**

ఇతర కంపెనీలకు ప్రయోజనాన్ని మాత్రమే కలిగించే కొన్ని చర్యలను కంపెనీ తీసుకుంటున్నట్లు సూచించే ధరలను లేదా ప్రవర్తనను చర్చించడానికి సరఫరాదారులకు అవకాశం కల్పించే సమావేశాలు లేదా కార్యక్రమాలకై సూచనల కోసం చూడండి.

అనుమానాస్పద ప్రవర్తన రూపాలు క్రింది వాటిని కలిగి ఉంటాయి

- సరఫరాదారులు వేలం సమర్పించడానికి ముందుగా ఏకాంతంగా కలుస్తారు, కొన్ని సార్లు వేలం సమర్పించవలసినట్టి ప్రదేశానికి దగ్గరగా ఉంటుంది.

- సరఫరాదారులు తరచుగా కలుసుకుంటారు లేదా తరచుగా సమావేశాల నిర్వహణ కోసం కనిపిస్తారు.
- తమకు మరియు పోటీదారుకై ఒక కంపెనీ బిడ్ ప్యాకేజీని అభ్యర్ధిస్తుంది.
- ఒక కంపెనీ దాని స్వంత మరియు పోటీదారు బిడ్‌ను మరియు బిడ్డింగ్ పత్రాలను సమర్పించింది.
- ఒప్పందాన్ని విజయవంతంగా పూర్తి చేయలేని ఒక సంస్థచే ఒక బిడ్ సమర్పించబడుతుంది.
- ఒక  కంపెనీ ఒక బిడ్ ప్రారంభోత్సవానికి బహుళ బిడ్లను తెస్తుంది. మరియు ఏ బిడ్డింగుని రూఢీ చేయడానికి (లేదా గుర్తించడానికి ప్రయత్నిస్తుంది) నిర్ణయించిన తరువాత సమర్పించినట్టి ఏదేని బిడ్‌ను ఎంచుకుంటుంది.
- సేకరణ ఏజెన్సీకి వివిధ బిడ్డర్లు అదే విధమైన విచారణలను చేస్తారు. లేదా అదే విధమైన విన్నపాలను లేదా సామాగ్రిని సమర్పిస్తారు.

**బిడ్-రిగ్గింగ్ కనుగొనడానికి అదనపు చెక్-లిస్టు :**

**అప్రమత్తంగా ఉండండి :**

- ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి బిడ్డర్లు అవకాశాలను కలిగివుంటారు.
- బిడ్డర్ల మధ్య సత్సంబంధాలు (ఉదా: జెవిలు మరియు సబ్-కాంట్రాక్టింగ్)
- అనుమానాస్పద బిడ్డింగు నమూనాలు మరియు ధరల నమూనాలు (ఉదా: అనుకోకుండా అధిక ధరలు లేదా అనుకోకుండా తక్కువ తగ్గింపులు)
- అసాధారణ ప్రవర్తన (ఉదా: టెండరు నుండి న్యాయ సంగతంకాని ఉపసంహరణ, అవసరమైన సమాచారం లేకుండా బిడ్‌ను సమర్పించడం)

**బిడ్-రిగ్గింగ్ ను నివారించడానికి, ప్రభుత్వ రంగ సంస్థలు మరియు రాష్ట్ర ఏజెన్సీలచే వాడబడేటటువంటి టెండర్ల రూపకల్పనకై ఒక చెక్ లిస్ట్‌ను రూపొందించవచ్చు. అటువంటి చెక్-లిస్ట్ క్రింది శ్రేణులపై ఉంటుంది :**

- మార్కెట్ మరియు సరఫరాదారుల గురించి తెలుసుకోండి.
- సంభావ్య బిడ్డర్లు గరిష్టంగా పాల్గొనడం.
- స్పష్టంగా అవసరాలను నిర్వచించండి మరియు ఊహాగానాలను విడిచిపెట్టండి.
- బిడ్డర్ల మధ్య సంభాషణలను తగ్గించండి.

ప్రమాణపత్రంపై స్వతంత్ర బిడ్ నిర్ణయ పత్రాల (సర్టిఫికెట్స్ ఆఫ్ ఇండిపెండెంట్ బిడ్ డిటర్మినేషన్) ను ఉపయోగించండి. ఆ ప్రమాణం క్రింద ఒక ప్రకటనలో సంతకం చేసేందుకు ఒక్కొక్క బిడ్డరుకు సాధారణంగా సిఐబిడి అవసరమవుతుంది.

- బిడ్ల గురించి దాని పోటీదారులతో అది అంగీకరించదు.
- ఎవరేని దాని పోటీదారులకు బిడ్ ధరలను వెల్లడించదు.
- ఏదేని రూపం లేదా పద్ధతిలో బిడ్-రిగ్గింగ్ కి దారితీసే ఏదేని రూపంలో ఇతరులతో చేరడానికి లేదా లాలుచీపడేందుకు ఇది అంగీకరించదు.
- ఇది రిగ్ బిడ్ల కోసం పోటీదారుని సౌలభ్యం కోసం యత్నించలేదు.

**బిడ్-రిగ్గింగ్ హానిని తగ్గించడానికి కార్యవిధానం**

(i) ఉత్పత్తి / సర్వీసుల సంబంధిత సమాచారాన్ని అంతా సేకరించండి.

- ఒకరు కొనుగోలు చేసినదాని నుండి మార్కెట్ లక్షణాలతో జాగ్రత్త వహించండి మరియు ప్రస్తుత పారిశ్రామిక కార్యకలాపాలు లేదా పోకడలు టెండరుకై పోటీని దెబ్బతీస్తాయి.
- కొనుగోలు చేయబోయే మార్కెట్ లాలూచీపూరితమైన లక్షణాలను కలిగివుందో లేదో నిర్ణయించండి
- సంభావ్య సరఫరాదారులు, వారి ఉత్పత్తులు, వారి ధరలు మరియు వాటి ఖరీదులపై సమాచారాన్ని సేకరించండి సాధ్యపడితే, బి2బి సేకరణలో ఇచ్చిన ధరలను సరిపోల్చండి.
- ఇటీవలి ధరల గురించిన సమాచారాన్ని సేకరించండి. పొరుగున ఉన్న భౌగోళిక ప్రాంతాలలోని ధరలు మరియు సాధ్యమైన ప్రత్యామ్నాయ ఉత్పత్తుల ధరల గురించి తెలియచేయండి.
- అదే విధమైన లేదా ఇటువంటి ఉత్పత్తులకై, గత టెండర్ల గురించిన సమాచారాన్ని సేకరించండి.
- మార్కెట్ మరియు దానిలో పాల్గొనేవారి అవగాహనను పెంచుకునేందుకు అటువంటి ఉత్పత్తులు లేదా సర్వీసులను ఇటీవలే కొనుగోలు చేసినట్టి ఎవరేని ఇతర ప్రభుత్వ రంగ కొనుగోలుదారులు మరియు ఖతాదారులతో సమన్వయం.
- అంచనా ధరలు లేదా వ్యయాలకై వెలుపలి కన్సల్టెంట్లను ఉపయోగిస్తే, వారు గోప్యతా ఒప్పందాలు సంతకం చేసారని నిర్ధారించడానికి సహాయపడతారు.

(ii) గరిష్ట సంభావ్య వేలంపాటదారులు పాల్గొనడాన్ని ప్రోత్సహించడం :

- అనవసరమైన పరిమితులను తప్పించండి. అది అర్హతగల వేలంపాటదారుల సంఖ్యను తగ్గించవచ్చు. సేకరణ ఒప్పందం పరిమాణం మరియు అంశానికి అనుగుణంగా ఉండేటటువంటి కనీస అవసరాలను పేర్కొనండి. పరిమాణంపై నియంత్రణ, కూర్పు లేదా బిడ్‌ను సమర్పించే సంస్థల స్వభావం వంటి పాల్గొనేందుకు ఒక అడ్డంకిని సృష్టించే కనీస అవసరాలను పేర్కొనవద్దు.
- టెండరు ప్రక్రియలో ప్రవేశం నుండి వేలం వేయడం అనేది అర్హతగల చిన్న వేలంపాటదారులను నిరోధించేందుకు ఒక నియమంగా, వేలంపాటదారుల నుండి పెద్ద ద్రవ్య హామీలు అవసరమని గమనించండి. సాధ్యమైతే గ్యారంటీ అవసరమయ్యే కావలసిన లక్ష్యాన్ని సాధించడానికి ఎక్కువ మొత్తంలో డబ్బులను సమకూర్చాలి.

- సాధ్యమైనపుడల్లా సేకరణలో విదేశీ భాగస్వామ్యంపై పరిమితులను తగ్గించండి.
- పూర్వ అర్హతగల బృందంలో లాలూచీ పద్ధతులను నివారించేందుకు మరియు వేలంపాటదారుల సంఖ్య, గుర్తింపుకు సంబంధించి సంస్థలలో అనిశ్చయత పరిమాణాన్ని పెంచడానికిగాను సేకరణ ప్రక్రియ సమయంలో వీలైనంత మేరకు వేలంపాటదారులకు అర్హత కలిగించండి. అర్హత మరియు తీర్పు మధ్య చాలా దీర్ఘకాల వ్యవధిని నివారించండి. ఎందుకంటే, ఇది లాలూచీకి వీలుకల్పిస్తుంది.
- బిడ్ తయారీ వ్యయాన్ని తగ్గించండి. దీనిని అనేక మార్గాలలో సాధించవచ్చును.
    - సమయం మరియు ఉత్పత్తుల అంతటా టెండరింగ్ విధానాలను క్రమబద్ధీకరించడం ద్వారా (ఉదా: అవే దరఖాస్తు ఫారంలను వాడటం, అదే రకమైన సమాచారాన్ని అడగటం మొదలగునవి)
    - బిడ్ తయారీకి నిర్దిష్ట ధరలను వ్యాప్తి చేసేందుకు (అంటే వివిధ సేకరణ ప్రాజెక్టులు) ప్యాకేజింగ్ టెండర్ల ద్వారా.
    - ఆమోదిత కాంట్రాక్టర్లు లేదా అధికారిక ధృవీకరణ సంస్థలచే ధృవీకరించబడిన అధికారిక జాబితాలను ఉంచుకోవడం ద్వారా
    - ఒక బిడ్‌ను తయారు చేసి మరియు సమర్పించడానికై సంస్థలకు తగినంత సమయాన్ని అనుమతించడం ద్వారా ఉదా: వాణిజ్య మరియు వృత్తిపర పత్రికలు, వెబ్‌సైట్లు లేదా మ్యాగజైన్లను ఉపయోగిస్తూ మరింత ముందుగానే పైప్ లైన్ ప్రాజెక్టుల వివరాల ప్రచురణను పరిగణనలోకి తీసుకోవడం.
    - లభ్యంగా ఉన్నట్లయితే, ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ పద్ధతిని ఉపయోగించడం ద్వారా
- వీలైనంత వరకు, కొన్ని చీటీలు లేదా ఒప్పందంలోని వస్తువులు లేదా వాటి కలయికపై, మొత్తం ఒప్పందంపై బిడ్లు మాత్రమే కానట్టి వాటిపై బిడ్లను అనుమతించాలి.
- భవిష్యత్తు పోటీల నుండి వేలంపాట దారులను అనర్హులను చేయకండి లేదా వారు ఇటీవలి టెండర్లలో ఒక బిడ్‌ను సమర్పించడంలో విఫలమైతే, వెంటనే వారిని బిడ్డింగ్ జాబితా నుండి తొలగించకండి.
- మీకు బిడ్ అవసరమయ్యే సంస్థల సంఖ్యకు సంబంధించి అనుగుణంగా ఉండండి. మీరు 5 మంది వేలంపాటదారులతో ప్రారంభించి, 3 సంస్థల నుండి మాత్రమే బిడ్లను స్వీకరించినట్లయితే, 3 సంస్థల నుండి పోటీ ఫలితాన్ని పొందడం సాధ్యమవుతుందా అనే విషయాన్ని పరిగణనలోకి తీసుకోండి. ఒక పునః అభ్యర్ధన పై ఒత్తిడి చేయకుండా పోటీ మరింత అరుదుగా ఉన్నట్లు స్పష్టమవుతుంది.

(iii) శిక్షణా సిబ్బంది

- పోటీ సంస్థ లేదా వెలుపలి సంప్రదింపు నిపుణుల సహాయంతో మీ సిబ్బందికి బిడ్ రిగ్గింగ్ మరియు హెచ్చు ధరల కూటమి శోధనపై క్రమంతప్పని శిక్షణా కార్యక్రమాన్ని అమలు చేయండి.

- గత టెండర్ల లక్షణాల గురించిన సమాచారాన్ని నిక్షిప్తం చేయండి (ఉదా: ఉత్పత్తి కొనుగోలు, ప్రతి ఒక పోటీదారుని బిడ్ మరియు విజేత యొక్క గుర్తింపు వంటి సమాచారాన్ని నిక్షిప్తం చేయడం.)
- నిర్దిష్ట ఉత్పత్తులు లేదా సర్వీసుల కొరకు టెండర్ల చరిత్రను మరియు అనుమానాస్పద నమూనాలను గుర్తించేందుకు ప్రయత్నించి, మరీ ముఖ్యంగా లాలూచీకి గురయ్యే అనుమానాస్పద పరిశ్రమలను నియతకాలికంగా సమీక్షించాలి

(iv) కాలానుగుణంగా ఎంచుకున్న టెండర్లను సమీక్షించడానికి ఒక విధానాన్ని స్వీకరించడం.

- బిడ్ ఉప సంహరణలు మరియు సబ్-కాంట్రాక్టర్లను ఉపయోగించడం వంటి సాధ్యపు పోకడలను గుర్తించేందుకై ఆసక్తి వ్యక్తీకరణ మరియు బిడ్లను సమర్పించిన కంపెనీల జాబితాల మధ్య పోలిక తనిఖీలను చేపట్టండి.
- టెండర్లు మరియు విజయవంతం కాలేని విక్రయదారులపై బిడ్‌కు ఎవరూ కానట్టి విక్రయదారులతో ఇంటర్వ్యూలను నిర్వహించండి.
- పోటీ అవరోధాలను తెలియచేయడానికై సంస్థలకు ఒక ఫిర్యాదు విధానాన్ని నెలకొల్పండి. ఉదాహరణకు ఫిర్యాదులను సమర్పించవలసిన వ్యక్తి లేదా కార్యాలయాన్ని స్పష్టంగా గుర్తించి (మరియు వారిని సంప్రదించడానికై వివరాలను కల్పించండి) మరియు గోప్యత యొక్క సముచిత స్థాయిని చేకూర్చడానికి.
- కంపెనీలు మరియు వారి ఉద్యోగుల నుండి బిడ్ రిగ్గింగ్‌పై సమాచారాన్ని సేకరించడానికై విజల్ బ్లోయర్ వ్యవస్థ వంటి యంత్రాంగాలను ఉపయోగించుకోండి. సంభావ్య లాలూచీపై సమాచారాన్ని అధికారులకు అందించడానికి కంపెనీలను ఆహ్వానించడానికై మీడియాలో అభ్యర్ధనలను ప్రారంభించాలని భావిస్తారు.
- **విజిల్ బ్లోయర్ రక్షణ :** సేకరణ సంస్థ యొక్క అంతర్గత ఆడిటు గ్రూపు మరియు కంప్ట్రోలర్‌కు అదనంగా పోటీ అధికారులకు అనుమానాస్పద వివరణలు లేదా ప్రవర్తనను నివేదించడానికై ప్రోత్సహాన్ని లేదా అధికారులకు అవసరమయ్యే అంతర్గత కార్యవిధానాలను ఏర్పాటు చేయండి. మరియు ఆ విధంగా చేయడానికై అధికారులను ప్రోత్సహించేందుకు ప్రోత్సాహకాలను ఏర్పాటు చేయండి.
- పోటీ అధికారితో సహకార సంబంధాలు కలిగివుండడం.

(v) సేకరణ అవసరాలను స్పష్టంగా నిర్వచించండి. (దాని స్వంత ప్రయోజనాలకు కీలక నిబంధనలను నిర్వచించడానికి సరఫరాదారుల కోసం ఏదేని అవకాశాన్ని విడిచి పెట్టకూడదు.

(vi) వేలంపాట ప్రక్రియలో గరిష్ట సంఖ్యా బిడ్డర్లు ముఖ్యంగా చిన్న మరియు మధ్యస్థ స్థాయి బిడ్డర్లచే బిడ్డింగ్ ప్రక్రియలో వేలం వేయడం ద్వారా పాల్గొనే సదుపాయాన్ని ఇచ్చే టెండరు మూల్యాంకనకై ప్రమాణాలు.

**అనుమానాస్పద బిడ్-రిగ్గింగ్ విషయంలో దశల సేకరణను అధికారులు తీసుకోవాలి.**

- 2002, ప్రతిస్పర్ధ చట్టం, ఇతర సంబంధిత శాసనాలు/ప్రజా సేకరణతో వ్యవహరించే నియమాల గురించి అవగాహన కలిగివుండాలి.
- అనుమానిత పోటీదారునితో ఒకరి సమస్యలను చర్చించకూడదు.
- బిడ్ పత్రాలు, ఉత్తరప్రత్యుత్తరాలు, ఎన్వలప్‌లు మొదలగు వాటితో సహా అన్ని పత్రాలను ఉంచండి.
- అన్ని అనుమానాస్పద ప్రవర్తన / సంఘటనలు / ప్రకటనల వివరణాత్మక రికార్డును ఉంచండి.
- మీ అంతర్గత చట్టబద్ధమైన సిబ్బందితో సంప్రదించిన తరువాత, టెండర్ ఆఫర్‌తో కొనసాగడం సముచితమేమో ఆలోచించండి.
- భారతీయ ప్రతిస్పర్ధ సంఘంతో ఒక క్రమానుసార నిర్దేశాన్ని ఫైలు చేయండి.

**పోటీ వక్రీకరణకు కారణమయ్యే ఇతర అంశాలు :**

నియతకాలిక సమీక్షలు అవసరమయ్యే, ప్రభుత్వ విధానాలు మరియు చట్టాల వలన పోటీ వక్రీకరణలు జరిగాయి. బిడ్ రిగ్గింగులలో సముచిత పోటీకి అటువంటి కొన్ని కారణాలు వక్రీకరణకు కారణమవుతాయి.

- **సరఫరాదారుల సంఖ్యను పరిమితం చేయడం:** యాజమాన్య ఉత్పత్తి యొక్క సాంకేతిక లక్షణాల పరంగా సేకరణ నియమాలను విధించినపుడు సేకరణ ప్రక్రియలో సరఫరాదారుల సంఖ్య పరిమితంగా ఉంటుంది.
- **ప్రవేశానికి అడ్డంకులు :** ఒక పెద్ద మరియు ప్రముఖ సంస్థలను ఎంచుకోవడానికై పాల్గొనేవారిని పరిమితం చేయాలనే ధోరణి ప్రజా సేకరణదారులలో ఉంది. బిడ్ల మూల్యాంకన ధరను తగ్గించేందుకు లేదా సరఫరా యొక్క స్థిరత్వం మరియు నాణ్యతను నిర్ధారించేందుకు తరచూ ఇది జరుగుతుంది. అయితే, అసమర్ధ ఫలితాలకు దారితీసే క్రొత్త పోటీదారులకు అధిక ప్రవేశ అడ్డంకులను ఈ ధోరణి పెంచుతుంది.
- **పోటీ తటస్థత :** మార్కెట్లలో ప్రభుత్వ అలాగే ప్రైవేట్ సంస్థలకు ఒక స్థాయికి తగిన చోటును కల్పించడానికై పోటీ తటస్థత లక్ష్యంగా పెట్టుకుంటుంది. పోటిపై వక్రీకరణ ప్రభావాలకు కారణమయ్యే పబ్లిక్ సంస్థలచే నిర్మాణ ప్రయోజనాలను అనుభవించిన ఫలితంగా మార్కెట్లు తప్పు దారి పడతాయి.
- సమాచార అసౌష్టవం : వస్తువులు లేదా సేవలు మరియు ప్రభుత్వ అధికారులచే సేకరించవలసి ఉన్నట్టి వాటి పరిమాణాన్ని సూచిస్తూ ప్రభుత్వ అధికార పరిధిలో ఎట్టి సమాచారం లభ్యంగా లేదని గమనించడమైనది. ఏదేని వస్తువు లేదా సేవను సేకరించడానికి చేసే ఆకస్మిక నిర్ణయం. ప్రస్తుతమున్న సరఫరా సామర్ధ్యాన్ని బెడిసికొడుతుంది. ఇది అసమర్ధవంతమైన సేకరణకు తరచుగా దారితీసే ధర నిభాయింపు అంశాన్ని కల్పిస్తుంది.

**గమనిక :** సమాచారాన్ని ఫైలు చేయడానికి ప్రక్రియను తెలుసుకోవడానికై "సమాచారాన్ని ఎలా ఫైలు చేయాలి" అనే దానిపై దయచేసి బుక్‌లెట్‌ను చూడండి.

**పర్యవసానాలు :**

మార్కెట్లలో ప్రభుత్వ సేకరణ యొక్క ప్రభావవంతమైన పనితీరును నిర్ధారించడానికి సుపరిపాలనలో ఒక భాగం. సరఫరాదారులలో సమర్ధవంతమైన పోటీని ప్రోత్సహించే సవాలును ఉద్దేశిస్తూ తప్పనిసరి చేస్తుంది మరియు సంభావ్య వేలంపాటదారుల మధ్య లాలూచీని తగ్గిస్తుంది. అంతిమంగా ప్రభుత్వ ఖజానాను ప్రభావితం చేసే మరియు ప్రజల డబ్బును నష్టానికి గురిచేసేటటువంటి బిడ్డర్ల మధ్య లాలూచీని ప్రతిస్పర్ధ చట్టం స్పష్టంగా నిషేధిస్తుంది. అందువలన, ప్రభుత్వ సేకరణలో సముచిత ఒప్పందం సేకరణదారు ఒక అత్యుత్తమ ఒప్పందం పొందటానికి మాత్రమే సహాయపడకుండా దేశం కూడా దాని వనరులను ప్రభావవంతంగా వాడుకునేందుకు సహాయపడుతుంది.

లాలూచీ ప్రతికూల ప్రభావాలకు సంబంధించి అన్ని స్థాయిలలో సమర్ధవంతమైన నియంత్రణ యంత్రాంగం, ప్రతిస్పర్ధ చట్టాల కఠినమైన అమలు మరియు ప్రజా సేకరణ ఏజెన్సీలలో అవగాహనలు ప్రజా సేకరణలో లాలూచీని తగ్గించేందుకు అవసరమై ఉంటాయి. అవినీతి మరియు పోటీని ముందుకు తీసుకుపోయే విధానాలకు వ్యతిరేకంగా పోరాటం అనేది గౌరవప్రదంగా ఉంటుంది.

సారాంశంగా బలీయమైన అమలు, నిఘా పెరుగుదల మరియు మెరుగైన రూపకల్పన చేసిన ప్రజా సేకరణ కార్యక్రమాల ద్వారా బిడ్ రిగ్గింగ్‌ను అణచివేయడానికి పాలసీ ప్రణాళికాదారులు, ప్రజా సేకరణ అధికారులు మరియు సిసిఐ ఒక బృందంగా పనిచేస్తారు.

**గమనిక :** 'బిడ్ రిగ్గింగ్ కు సంబంధించిన నిబంధన'లపై సిసిఐ న్యాయవాద బుక్‌లెట్‌ను సంప్రదించాలని సేకరణ అధికారులు కూడా సలహానిచ్చారు.

**స్వీకృతి**

ప్రజా సేకరణలో పోరాట బిడ్ రిగ్గింగ్ కొరకు ఓఇసిడి మార్గదర్శకాల నుండి ప్రధానంగా ఈ విషయాలు తీసుకోబడ్డాయి.

# ఆధిపత్యాన్ని దుర్వినియోగపరచడం

## ఆధిపత్యాన్ని దుర్వినియోగపరచడం

**ఉపోద్ఘాతం :-**

2002, ప్రతిస్పర్ధ చట్టం (సవరించినట్లుగా), (చట్టం) పారిశ్రామిక సంస్థలు పోటీ వ్యతిరేక పద్ధతులపై పోటీని ప్రోత్సహించడంలో మరియు భారత మార్కెట్లను సంరక్షించడంలో ఆధునిక పోటీ సూత్రాలు మరియు ఉద్దేశాల తత్వశాస్త్రాన్ని అనుసరిస్తుంది. పోటీ వ్యతిరేక ఒప్పందాలను, సంస్థల ఆధిపత్య దుర్వినియోగ పరిస్థితిని చట్టం నిషేధిస్తుంది మరియు భారతదేశంలోని పోటీపై ఎటువంటి ప్రతికూల ప్రభావం లేకుండా చేయాలనే దృష్టితో కాంబినేషన్లను (విలీనాలు, సమ్మేళనాలు మరియు సముపార్జనలు) చట్టం నియంత్రిస్తుంది.

పఠన అంశంలోని ఈ భాగం సంస్థల ఆధిపత్య దుర్వినియోగ పరిస్థితికి (ఆధిపత్యం) సంబంధించి చట్టంలోని 4వ విభాగంలోని వర్తింపు గురించి తెలుపుతుంది.

మార్కెట్ అధికారం మరియు వాటి దుర్వినియోగాల నిర్వహణకు సంబంధించి ప్రపంచ వ్యాప్తంగా ప్రతిస్పర్ధ చట్టాలు ప్రధానంగా ఉన్నాయి. 'మార్కెట్ అధికారం' అనే పదాన్ని 'ఆధిపత్య స్థితి', 'గుత్తాధిపత్య అధికారం' మరియు/లేదా 'గణనీయమైన మార్కెట్ అధికారం' అని వివిధ రకాలుగా పిలుస్తారు.

**ఆధిపత్యం అంటే ఏమిటి ?**

ఈ చట్టం భారతదేశంలో సంబంధిత మార్కెట్లో, సంస్థ నియమించిన సిబ్బంది స్థితిని పురస్కరించుకొని ఆధిపత్య స్థితి (ఆధిపత్యం)ని నిర్వచించింది, దానికి వీలుకలిగించటానికై.

- సంబంధిత మార్కెట్ లో వున్న పోటీపడగల బలగాలు స్వతంత్రంగా పనిచేయడం, లేదా
- దాని పోటీదారులను లేదా వినియోగదారులను లేదా సంబంధిత మార్కెట్‌ను దానికి అనుకూలంగా ప్రభావితం చేయడం.

మార్కెట్ బలగాలు స్వతంత్రంగా ప్రవర్తించి/వ్యవహరించడానికి సంస్థ దాని యొక్క ఆధిపత్య స్థితిని నిర్ణయించే సామర్థ్యాన్ని కలిగివుంది. పరిపూర్ణమైన పోటీ మార్కెట్‌లో, ప్రత్యేకించి ఉత్పత్తి ధరను నిర్ణయించడంలో మార్కెట్ మొత్తంపై సంస్థ యొక్క నియంత్రణ ఉండదు. అయితే, పరిపూర్ణమైన మార్కెట్ పరిస్థితులు వాస్తవం కంటే ఎక్కువ ఆర్థిక 'ఆదర్శంగా' ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని, సంస్థ ఆధిపత్యాన్ని కలిగి ఉన్నదా లేదా అని నిర్ణయించేటపుడు అనేక అంశాలను పరిగణనలోనికి తీసుకోవాలని చట్టం నిర్దేశిస్తుంది.

## సంబంధిత మార్కెట్[1]

సంబంధిత మార్కెట్‌ను నిర్వచించినపుడు మాత్రమే పోటీకి ఆధిపత్యం ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఆయా చట్టంలోని 2(టి) మరియు 2 (ఎస్) విభాగం క్రింద 'సంబంధిత ఉత్పాదక మార్కెట్' మరియు 'సంబంధిత భౌగోళిక మార్కెట్' రెండింటినీ ఈ చట్టం నిర్వచిస్తుంది. సంబంధిత మార్కెట్ అంటే సంబంధిత ఉత్పాదక మార్కెట్ లేదా 'సంబంధిత భౌగోళిక మార్కెట్ లేదా రెండు మార్కెట్లను పురస్కరించుకొని కమీషను ఈ మార్కెట్‌ను నిర్ధారించవచ్చును' అని అర్ధం. సంబంధిత మార్కెట్‌ను నిర్వచిస్తున్నపుడు చట్టం విధించిన అనేక అంశాలలో ఏదేని ఒకటి లేదా అన్నింటినీ సంఘం పరిగణనలోనికి తీసుకోనగును.

సంబంధిత ఉత్పత్తి మార్కెట్[2] ను ప్రత్యామ్నాయాన్ని పురస్కరించుకొని నిర్వచించడమయింది. వాటిలో వాటికి బదులుగా ఉంచదగు అత్యంత చిన్న ఉత్పత్తుల సెట్ (వస్తువులు మరియు సేవలు రెండూ) ధరలో కొద్దిగా అయితే చెప్పుకోదగినంత తాత్కాలికేతర పెరుగుదలను చూపాయి. కార్ల మార్కెట్, ఉదాహరణకు, ధరలో చిన్న మార్పు ఉన్నపుడు ఒకదానికొకటి ప్రత్యమ్నాయంగా లేనందున చిన్నకార్లు, మధ్య సైజు కార్లు, విలాసవంతమైన కార్లు మున్నగు వంటి వాటికి ప్రత్యేక సంబంధిత ఉత్పత్తి మార్కెట్లు ఉండవచ్చు.

సంబంధిత భౌగోళిక మార్కెట్[3], వస్తువుల సరఫరా లేదా సేవల కేటాయింపు లేదా సేవలకు డిమాండ్ కోసం పోటీ పరిస్థితులు స్పష్టంగా సజాతీయంగా ఉన్న ప్రదేశం ప్రకారం నిర్వచింపబడి మరియు పొరుగు ప్రదేశాలలో వున్న పరిస్థితుల నుండి వేరుచేయవచ్చును.

## ఆధిపత్య స్థితిని నిర్ధారించే అంశాలు[4]

సంస్థ లేదా సంబంధిత సంస్థల సమూహం యొక్క మార్కెట్ వాటా ప్రకారం ఆధిపత్యాన్ని సంప్రదాయంగా నిర్వచించడమయింది. అంతేకాక, ఒక సంస్థ లేదా సంస్థల సమూహం యొక్క ప్రభావాన్ని నిర్ధారించడంలో ఒక పాత్రను పోషిస్తున్న అనేక ఇతర అంశాలలో ఇవి చేరివుంటాయి.

- మార్కెట్ వాటా
- సంస్థ యొక్క ప్రమాణము మరియు వనరులు
- పోటీదారుల ప్రమాణము మరియు ప్రాముఖ్యత
- సంస్థ యొక్క ఆర్థిక అధికారం

[1] 2వ విభాగంలోని (ఆర్) ఉప-విభాగం

[2] 2వ విభాగంలోని (టి) ఉప-విభాగం

[3] 2వ విభాగంలోని (ఎస్) ఉప-విభాగం

[4] 19వ విభాగంలోని (4) ఉప-విభాగం

- నిలువు ఏకీకరణ
- సంస్థపై వినియోగదారులు ఆధారపడటం
- మార్కెట్ లో ప్రవేశ మరియు నిష్క్రమణ అడ్డంకులను విస్తరించడం, సరితూగే అధికారాన్ని కొనుగోలు చేయడం.
- మార్కెట్ స్వరూపం మరియు మార్కెట్ ప్రమాణము
- ఆధిపత్య స్థితి అంటే, శాసనం మున్నగు వాటి వల్ల పొందినదైన వనరు
- భారత ఆర్థిక అభివృద్ధికి ఆధిపత్య స్థితిని అనుభవిస్తున్న సంస్థ సామాజిక ఖర్చులు మరియు బాధ్యతలు మరియు విరాళం.

ఆధిపత్యాన్ని నిర్ధారించడానికి సంబంధించినదిగా పరిశీలించదగిన ఏదేని ఇతర అంశాన్ని పరిగణనలోకి తీసుకొనేందుకు కూడా సంఘం అధికారాన్ని కలిగివుంది.

**ఆధిపత్య దుర్వినియోగం :**

ఆధిపత్యాన్ని కేవలం చెడుగా పరిగణించరాదు కానీ దాని యొక్క దుర్వినియోగంగా ఉంది. మినహాయింపు లేదా / మరియు ఒక దోపిడీ విధానంలో సంబంధిత మార్కెట్‌లో సంస్థ లేదా సంస్థల సమూహం దాని ఆధిపత్య స్థితిని వినియోగిస్తున్నపుడు దుర్వినియోగం సంభవిస్తుందని తెలుపుతుంది.

ఆధిపత్య స్థితి దుర్వినియోగాన్ని కలిగివున్న పద్ధతుల యొక్క సంపూర్ణ జాబితాను చట్టం ఇస్తున్నందువల్ల దానిని నిషేధించడమయింది. ఇటువంటి పద్ధతులు భారతదేశంలో సంబంధిత మార్కెట్‌లో ఆధిపత్య స్థితిని అనుభవిస్తున్న ఒక సంస్థ స్వీకరించినపుడు మాత్రమే దుర్వినియోగం ఏర్పడాలి.

ఆధిపత్య సంస్థ ఒంటరిగా లేదా సంఘటితంగా కట్టుబడిన నిర్దిష్ట తరహా చట్టాల ప్రకారం ఆధిపత్య దుర్వినియోగాన్ని నిర్ణయించడమయింది. అట్టి చట్టాలను శాసనం క్రింద నిషేధించడమయింది. ఆధిపత్య సంస్థ ద్వారా చట్టం[5] లో నిర్దిష్టపరచిన తరహాలో ఏదేని దుర్వినియోగం నిషేధించబడాలి.

ఆధిపత్య సంస్థలు లేదా సంస్థల సమూహం క్రింది పద్ధతులను చట్టంలోని 4(2) విభాగం దుర్వినియోగాలుగా నిర్దిష్టపరుస్తుంది.

[5] 4వ విభాగం (2) ఉప-విభాగంలోని (ఎ) నుండి (ఇ) వరకు ఖండాలు.

(i) సరకులు లేదా సేవల కొనుగోలు లేదా అమ్మకంలో అనుచిత లేదా విచక్షణా పూర్వక పరిస్థితిని ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా విధించడం.

(ii) సరకులు లేదా సేవల కొనుగోలు లేదా అమ్మకం (దోపిడీ చేసిన ధరతోపాటు)లో అనుచిత లేదా విచక్షణ పూర్వక ధరను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా విధించడం.

(iii) సరకుల ఉత్పత్తిని లేదా సేవలు లేదా మార్కెట్ సదుపాయాన్ని పరిమితం చేయడం లేదా నిరోధించడం.

(iv) వినియోగదారుల ప్రతికూల ప్రభావానికి సరకులు లేదా సేవలకు సంబంధించిన సాంకేతిక లేదా శాస్త్రీయ అభివృద్ధిని పరిమితం చేయడం లేదా నిరోధించడం.

(v) ఏ విధంగానైనా మార్కెట్ ప్రవేశాన్ని నిరాకరించడం

(vi) అనుబంధ బాధ్యతలు ఉన్నట్టి ఇతర పార్టీల ఆమోదానికి లోబడి ఒప్పందాల తుది నిర్ణయాన్ని తీసుకోవడంలో, వారి స్వభావం ద్వారా లేదా వాణిజ్య వినియోగం ప్రకారం, అట్టి ఒప్పందాల విషయంలో ఎటువంటి సంబంధం లేదు.

(vii) ఒక సంబంధిత మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు లేదా మరొక సంబంధిత మార్కెట్‌ను సంరక్షించడంలో తమ ఆధిపత్య స్థితిని వినియోగించడం.

**దోపిడి మరియు మినహాయింపు ప్రవర్తన**

చట్టంలో పేర్కొన్నట్లుగా దుర్వినియోగాలు రెండు విస్తృత వర్గాలలోకి వస్తాయి. దోపిడి (అధిక లేదా వివక్షత ధర), మరియు మినహాయింపు (ఉదాహరణకు, మార్కెట్ ప్రవేశ తిరస్కరణ).

**దోపిడి ధర**

చట్టం క్రింద ఒక దోపిడీ ధర అంటే, చట్టంలో (4వ విభాగంలో (బి) వివరణ) పోటీదారుల పోటీ లేదా తొలగింపును తగ్గించే దృష్టితో, సరుకుల ఉత్పత్తి లేదా సేవలను అందించడంలో నిబంధనల ద్వారా నిర్ధారించినట్లుగా వ్యయం దిగువున వున్న ధరలో సరుకుల విక్రయం లేదా సేవలను అందించడం అని అర్ధం.

దోపిడీ అంటే, మినహాయింపు ప్రవర్తన మరియు సంబంధిత మార్కెట్ లో ఆధిపత్య స్థితిని కలిగివున్న సంస్థ / సంస్థలు మాత్రమే దోపిడీకి పాల్పడవచ్చు.

దోపిడీ ప్రవర్తనను నిర్ధారించడంలో ఇమిడివున్న ప్రధాన అంశాలు :-

- సంబంధిత మార్కెట్‌లో సంస్థ యొక్క ఆధిపత్య స్థితిని ఏర్పాటు చేయడం.
- ఆధిపత్య సంస్థచే సంబంధిత మార్కెట్లో సంబంధిత ఉత్పత్తికి వ్యయం దిగువున ధరను నిర్ణయించడం [సంఘం ప్రకటించినట్లుగా 2009, భారత ప్రతిస్పర్ధ సంఘం (ఉత్పత్తి వ్యయ నిర్ధారణ) నిబంధనలలో 'వ్యయాన్ని' ఈ ప్రయోజనం నిమిత్తం నిర్వచించడమయింది.]
- పోటీని తగ్గించడానికి లేదా పోటీదారులను తొలగించే ఉద్దేశం. దీనిని సాంప్రదాయకంగా దోపిడీ ఉద్దేశ పరీక్షగా పిలుస్తారు.

## అవసరమైన సదుపాయాల సిద్ధాంతం

సంబంధిత మార్కెట్లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్న కొత్త సంస్థలు ఎదుర్కొంటున్న ప్రవేశానికి అడ్డంకిగా పోటీ యొక్క గతిపై ఒక ప్రధాన అవరోధం ఉంది. సంబంధిత మార్కెట్‌లో ఉన్న ఆధిపత్య సంస్థ మౌలిక సదుపాయాలను లేదా మార్కెట్ సౌలభ్యం కోసం అవసరమైన సదుపాయాన్ని నియంత్రిస్తున్నపుడు, అది స్వల్పకాలంలో సహేతుకమైన ఖర్చుతో సులువుగా పునరుత్పాదకత చెందదు లేదా ఇతర ఉత్పత్తులు / సేవలతో పరస్పర మార్పు జరుగదు. సక్రమ సమర్ధన లేకుండా సంస్థ దాని యొక్క పోటీదారులతో సహేతుకమైన ఖర్చుతో వాటాకు తిరస్కరించకపోవచ్చు. దీనిని ముఖ్యమైన సదుపాయ సిద్ధాంతంగా (ఇ.ఎఫ్.డి) పిలవడమవుతుంది. ఇ.ఎఫ్.డి లోని ఏదేని అప్లికేషన్ క్రిందివాటిని సంతృప్తి పరచే విధంగా గుర్తించడమయింది.

- సంబంధిత మార్కెట్‌లో ఆధిపత్య సంస్థ ద్వారా సదుపాయాన్ని ఖచ్చితంగా నియంత్రించడమవుతుంది.
- పోటీ సంస్థలు / వ్యక్తులు సదుపాయ పునరుత్పత్తికి ఒక వాస్తవిక సామర్ధ్యం ఉండకూడదు.
- సంబంధిత మార్కెట్‌లో పాల్గొనడానికిగాను ఈ సదుపాయాన్ని పొందడం అవసరం, మరియు
- ప్రవేశ సౌలభ్యాన్ని సమకూర్చేందుకు ఇది సాధ్యమవుతుంది.

నిర్ధిష్ట కేసుకు వర్తింపచేయదగు స్థాపిత పోటీ న్యాయ సూత్రాలతో సంతృప్తి మరియు స్థిరంగా ఉండే పరిస్థితులకు లోబడి, చట్టంలోని 4(2)(సి) విభాగంలోని నిబంధనల క్రింద (ఆధిపత్య సంస్థ ద్వారా మార్కెట్ ప్రవేశ తిరస్కరణకు సంబంధించినది) ఆధిపత్య సంస్థ దాని క్రింద దాని పోటీదారులతో దిగువ మార్కెట్‌లో అవసరమైన సదుపాయాన్ని పంచుకోవాలనే ప్రత్యుపాయ ఉత్తరువును సంఘం జారీ చేయవచ్చు.

**ఐ.పి.ఆర్ లు మరియు ఆధిపత్య దుర్వినియోగం :**

మేథోపరమైన ఆస్తి హక్కుల (ఐపిఆర్‌లు) సహేతుకమైన వినియోగాన్ని పోటీ వ్యతిరేక ఒప్పందాలకు సంబంధించినట్టి 3వ విభాగంలోని దృక్పధాల నుండి మినహాయించినపుడు, నిర్దిష్ట దుర్వినియోగ చర్యల విషయంలో హక్కుదారులచే ఐపిఆర్‌ల దుర్వినియోగం విషయంలో అటువంటి తగ్గింపు ఏదీ అందుబాటులో లేదు.

మేథోపరమైన ఆస్తి హక్కులు (ఐపిఆర్‌లు) మరియు ప్రతిస్పర్థ చట్టాలు సాధారణంగా ఒకదానికొకటి విరుద్దంగా, ప్రత్యేక ఐపిఆర్‌ల గ్రాంటుగా పరిగణిస్తున్న కొంతమంది అవరోధాల పోటీని విశ్వసించవచ్చు. ఆ రెండూ ప్రశంసాత్మకమైనవి కానీ ఇది ఒక సుస్థాపిత సూత్రం మరియు అదేవిధమైన లక్ష్యం అంటే, నూతన చర్యలు మరియు సాధారణ సంక్షేమంపై దృష్టి సారిస్తాయి. అందువల్ల ఐపిఆర్‌లు పోటీ చట్టాల క్రిందకు వస్తాయి కానీ నిర్దారణలో ప్రత్యేక ఆదరణను ఇవ్వడమయింది.

ఒప్పందాలకు సంబంధించి 3వ విభాగం స్పష్టంగా ఐపిఆర్‌లను సంరక్షించడం కోసం విధించిన సహేతుక పరిస్థితులను మినహాయిస్తుంది. ఐపిఆర్‌లను నిలిపివేసినందువల్ల ఆధిపత్య దుర్వినియోగానికి సంబంధించి 4వ విభాగం ఏదైనా నిర్ణయానికి రావడానికి ముందే పోటీ హాని విధానం క్రింద అన్ని అంశాలను పరిశీలిస్తూ సలహానిస్తుంది.

**ఆధిపత్య దుర్వినియోగంపై విచారణ**

చట్టంలోని 19వ విభాగం క్రింద సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని, ఆధిపత్య దుర్వినియోగాన్ని సూచించినట్టి చట్టంలోని 4(1) విభాగంలో ఏదేని ఆరోపిత ఉల్లంఘనపై సంఘం విచారణ చేయవచ్చు. ఆధిపత్యాన్ని దుర్వినియోగం చేస్తున్న ఏదేని ఆరోపణపై విచారణ చేస్తున్నపుడు సంఘం పరిశీలించాల్సిన అంశాలపై వివరణాత్మక జాబితాను 19(4) విభాగం ఇస్తుంది. ఈ అంశాలలో సంస్థ యొక్క మార్కెట్ వాటా, సంస్థ సైజు మరియు వనరులు, పోటీదారుల సైజు మరియు ప్రాముఖ్యత, వినియోగదారుల ఆధారం, ప్రవేశ అడ్డంకులు, సామాజిక బాధ్యతలు మరియు సంబంధిత భౌగోళిక మరియు మార్కెట్ ఉత్పత్తిలో వ్యయాలు కొన్ని ఉన్నాయి.

ఆధిపత్యాన్ని దుర్వినియోగం చేసే ప్రథమ దృష్ట్యా నమ్మదగిన కేసు ఉందని సంఘం సంతృప్తి చెందడంతో దర్యాప్తు జరపడానికి మరియు నివేదికను సమర్పించేందుకు డైరెక్టర్ జనరల్‌ను ఆదేశించాలి.

ఎవరేని వ్యక్తికి సమన్లు జారీ చేయడం లేదా హాజరును అమలు పరచడం వంటి అంశాల విషయంలో సివిల్ కార్య విధానంలోని కోడ్ క్రింద సివిల్ కోర్టులో అప్పగించినందుకు సమాన అధికారాలను సంఘం కలిగివుంది. ప్రమాణం, అవసరమైన ఆవిష్కరణ, దస్తావేజులను దాఖలు చేయడం మరియు అఫిడవిట్‌పై సాక్ష్యాన్ని అందించడంపై అతనిని పరీక్షిస్తుంది. ఈ ఉద్దేశం నిమిత్తం విచారణను జరపడానికి సివిల్ అధికారాలను డైరెక్టర్ జనరల్‌కు అప్పగించడమయింది. అంతేకాకుండా శోధించి మరియు జప్తు చేసే అధికారాన్ని కలిగివుంది.

గమనిక : విచారణ మరియు దర్యాప్తులకు సంబంధించిన కార్యవిధానాల వివరాల కోసం 2009, మే 21 తేదీగల 2009, భారత ప్రతిస్పర్థ సంఘం (సాధారణ) నియమావళిని నిర్దేశించండి. (సిసిఐ వెబ్‌సైట్ www.cci.gov.in లో కూడా లభ్యంగా ఉంటాయి.)

**సంఘం అధికారాలు**

విచారణ తర్వాత, చట్టంలోని 27వ విభాగం క్రింద ఇతర విషయాలతోపాటు ఏవేని లేదా క్రింది అన్ని ఉత్తరువులను సంఘం జారీ చేయవచ్చు.

1. అట్టి ఒప్పందాన్ని కొనసాగించకూడదని మరియు అట్టి ఒప్పందంలోకి తిరిగి ప్రవేశించకూడదని పార్టీలను ఆదేశించడం.
2. ఒప్పందాన్ని సవరించాలని సంబంధిత సంస్థను ఆదేశించడం.
3. వ్యయాల చెల్లింపు ఏవేని ఉన్నట్లయితే వాటితోపాటు సంఘం ఆదేశాలను జారీచేసి, అమలు పరచినట్లుగా అట్టి ఇతర ఉత్తరువుల ద్వారా కట్టుబడి ఉండేందుకు సంబంధిత సంస్థలను ఆదేశించడం, మరియు

**ఆధిపత్యాన్ని కేవలం చెడుగా పరిగణించరాదు. కానీ దాని యొక్క దుర్వినియోగంగా ఉంది. మినహాయింపు లేదా / మరియు ఒక దోపిడీ విధానంలో సంబంధిత మార్కెట్లో సంస్థ లేదా సంస్థల సమూహం దాని ఆధిపత్య స్థితిని వినియోగిస్తున్నపుడు దుర్వినియోగం సంభవిస్తుందని తెలుపుతుంది.**

4. ఇది యోగ్యమని భావించిన విధంగా అట్టి ఇతర ఉత్తరువులను జారీ చేయడం లేదా అట్టి ఆదేశాలను జారీ చేయడం.
5. ఇది యోగ్యమని భావించిన విధంగా సంఘం అట్టి జరిమానాను విధించగలదు. బిడ్ రిగ్గింగ్ లేదా కుమ్మక్కైన రిగ్గింగ్‌కు సంబంధించినట్టి పార్టీలలో అట్టి వ్యక్తులు లేదా సంస్థలు ఒక్కొక్కరిపై గత మూడు ఆర్థిక సంవత్సరాల కోసం సగటు టర్నోవరులో 10 శాతం వరకు జరిమానా ఉండవచ్చు.

6. భవిష్యత్తులో అట్టి సంస్థ దాని యొక్క ఆధిపత్య స్థితి దుర్వినియోగం లేకుండా చెయ్యడానికిగాను ఆధిపత్య స్థితిని అనుభవిస్తున్న సంస్థ యొక్క శాఖను ఆదేశించేందుకు 28వ విభాగంలో సంఘానికి అధికారం ఇవ్వడమయింది.

**మధ్యంతర ఉత్తరువు**

చట్టంలోని 33వ విభాగం క్రింద, ఆధిపత్య స్థితి దుర్వినియోగంపై విచారణ పెండింగులో ఉన్న సమయంలో, అవసరమని భావించినపుడు అట్టి పార్టీకి నోటీసు ఇవ్వకుండా విచారణ ముగింపు అయ్యే వరకు లేదా తదుపరి ఉత్తరువులు అందేవరకు ఆరోపిత అపరాధ చట్టంతో కొనసాగింపు నుండి ఏదేని పార్టీని సంఘం తాత్కాలికంగా అడ్డుకోవచ్చు.

**గమనిక :** మధ్యంతర ఉత్తరువులకు సంబంధించిన కార్యవిధానాల వివరాల కోసం 2009, మే 21 తేదీగల 2009 లోని నిబంధన సంఖ్య 2లో నిర్దేశించడమయింది.

**అప్పీళ్ళు :**

చట్టంలోని నిర్దిష్ట విభాగాల క్రింద సంఘం జారీ చేసిన ఏదేని ఆదేశం లేదా తీసుకున్న నిర్ణయం లేదా ఆమోదించిన ఉత్తరువుకు విరుద్ధంగా వున్న అప్పీళ్ల విచారణకు లేదా పరిష్కారం కోసం 2013, కంపెనీల చట్టంలోని 410 విభాగం క్రింద జాతీయ కంపెనీ న్యాయ అప్పిలేటు ట్రిబ్యునల్‌ను (ఎన్.సి.ఎల్.ఏ.టి) ఏర్పాటు చేయడమయింది.

సంఘం ఉత్తరువు / ఆదేశం / నిర్ణయం అందిన 60 రోజుల లోపల అప్పీలును దాఖలు చేయడమవుతుంది.

**నష్టపరిహారం (53 ఎన్ విభాగం)**

సంఘం యొక్క పరిష్కారాల నుండి ఉత్పన్నమయ్యే పరిహారం కోసం ఒక దావాపై న్యాయనిర్ణయం చేయడానికి ఒక వ్యక్తి దరఖాస్తును ఎన్.సి.ఎల్.ఏ.టి కి పంపవచ్చు.

# కాంబినేషన్లు

# కాంబినేషన్లు

## ఉపోద్ఘాతం

2002, ప్రతిస్పర్ధ చట్టం (సవరించినట్లుగా) (చట్టం), పోటీ వ్యతిరేక పద్ధతులపై పోటీని పెంపొందించడంలో మరియు భారత మార్కెట్లను సంరక్షించడంలో ఆధునిక పోటీ చట్టాలు మరియు ఉద్దేశాల తత్వశాస్త్రాన్ని అనుసరిస్తుంది. భారతదేశంలో పోటీపై ప్రతికూల ప్రభావం ఏదీ లేకుండా చేసే దృష్టితో చట్టం పోటీ వ్యతిరేక ఒప్పందాలను, ఆధిపత్య స్థితి దుర్వినియోగాన్ని నిషేధిస్తుంది మరియు కాంబినేషన్లను (విలీనాలు మరియు సముపార్జనలు) నియంత్రిస్తుంది. కాంబినేషన్ల క్రమబద్ధీకరణకు సంబంధించి చట్టంలో నిబంధనలను 2011[6] జూన్ 1 నుండి అమలు చేయడమయింది.

## కాంబినేషన్ అంటే ఏమిటి ?

విస్తృతంగా, చట్టపరంగా కాంబినేషన్ అంటే, చట్టంలోని పార్టీల కలయికలో పరిధుల ఏర్పాటు మించినపుడు సంస్థల మధ్య లేదా సంస్థలలోని ఒక వ్యక్తి ద్వారా సంస్థ మరియు విలీనాలు మరియు సమ్మేళనాలపై నియంత్రణ, వాటాలు, ఓటు హక్కులు లేదా ఆస్తులను సేకరించడం అని అర్థం. భారతదేశం మరియు విదేశాలలో ఆస్తులు లేదా టర్నోవరు పరంగా చట్టంలోని పరిమితులను పేర్కొనడమయింది. ఈ పుస్తకంలో కాంబినేషన్ మరియు విలీనం పదాలను పరస్పరం వినియోగించడమయింది.

భారతదేశంలోని సంబంధిత మార్కెట్‌లో పోటీపడే సంస్థలు కాంబినేషన్‌లోకి ప్రవేశించడాన్ని లేదా సంభావ్యమైన ప్రతికూల ప్రభావాన్ని కలిగించే అవకాశాన్ని నిషేధిస్తుంది. అట్టి కాంబినేషన్ చెల్లుబాటు కాదు.

## చట్టరీత్యా కాంబినేషన్ల పరిధులు

ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో భారతదేశం ఒకటి. సంస్థల వృద్ధి ప్రక్రియలో సేంద్రీయ మరియు అసేంద్రీయ (విలీనాలు మరియు సముపార్జన మార్గాల ద్వారా) వృద్ధిలు రెండూ నడుస్తున్నాయి. అన్ని విలీనాలు మరియు సముపార్జనలను సమీక్షించడానికి ఇది సాధ్యం కాదు. సలహా ఇవ్వదగినది కాదు. చిన్న పరిమాణ సమ్మేళనాల విషయంలో భారతదేశంలో మార్కెట్‌లోని పోటీపై చెప్పుకోదగ్గ ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలు తక్కువగా ఉన్నాయని భావించడం చాలా సహజంగా ఉంది. సంఘానికి తప్పనిసరి ప్రకటన కోసం ఆస్తులు / టర్నోవరు ప్రకారం తగినంత అధిక పరిమితిని ఈ చట్టం అందిస్తుంది.

---

[6] 2011, మార్చి 4వ తేదీగల కేంద్ర ప్రభుత్వ ప్రకటన ఎస్ఓ 479 (ఇ) ని చూడండి.

రూపాయి లేదా విదేశీ కరెన్సీ[7] ల మార్పిడి రేట్లు టోకు ధరల సూచీ లేదా హెచ్చు తగ్గులలో మార్పుల ఆధారంగా, ప్రకటన ద్వారా, సంఘం సంప్రదింపుతో ప్రతీ రెండు సంవత్సరాలకు పరిమితుల సమీక్షను కూడా చట్టం అందిస్తుంది.

కాంబినేషన్‌కు పార్టీల ఉమ్మడి ఆస్తులు / టర్నోవరు కోసం ప్రస్తుత పరిమితులు క్రింది విధంగా ఉన్నాయి.

- **సంస్థ స్థాయిలో :** భారతదేశంలో ఉమ్మడి సంస్థల ఉమ్మడి ఆస్తుల విలువ ఐ.ఎన్.ఆర్. 2,000 కోట్లకు మించి లేదా ఉమ్మడి సంస్థల ఉమ్మడి టర్నోవరు విలువ ఐ.ఎన్.ఆర్ 6,000 కోట్లకు మించి ఉంది. భారతదేశంలో కనీసం ఐ.ఎన్.ఆర్ 1000 కోట్లతోపాటు, ఉమ్మడి సంస్థల ఉమ్మడి ఆస్తుల విలువ 1000 యుఎస్ మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఉన్నపుడు లేదా భారతదేశంలో కనీసం ఐ.ఎన్.ఆర్ 3000 కోట్లతో పాటు ఉమ్మడి టర్నోవరు 3000 యుఎస్ మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఉన్నపుడు ఉమ్మడి సంస్థలలో ఒకటి లేదా రెండూనూ భారతదేశపు వెలుపల ఆస్తులను/టర్నోవరును కూడా కలిగివున్నాయి.
- **బృందం స్థాయిలో :** ఉమ్మడి సంస్థ యొక్క నియంత్రణలో ఉన్న సమూహానికి సంబంధించిన వాటాలు, ఆస్తులు లేదా ఓటు హక్కుల విలీనం లేదా సమ్మేళనం చేసిన తరువాత, భారతదేశంలో ఐ.ఎన్.ఆర్ 8000 కోట్లకు మించి లేదా భారతదేశంలో ఐ.ఎన్.ఆర్ 24000 కోట్లకు మించిన టర్నోవరు విలువగల ఆస్తులు ఉన్నట్లయితే, మిగిలిన ఉమ్మడి సంస్థకు చెందిన ఆ బృందం వాటిని సేకరించడమవుతున్నది. భారతదేశంలో అలాగే భారతదేశం వెలుపల ఉన్న ఆ సమూహం, భారతదేశంలో కనీసం ఐ.ఎన్.ఆర్ 1000 కోట్లతో పాటు 4 యు.ఎస్ బిలియన్ డాలర్లు, భారతదేశంలో కనీసం ఐ.ఎన్.ఆర్ 3000 కోట్లతో సహా 12 బిలియన్ డాలర్ల టర్నోవరుకు మించిన ఆస్తులను ఆ సమూహం కలిగివున్నది.

ఈ చట్టంలో బృందం అనే మాటను వివరించడమయింది. ఒక సంస్థ ఇతర[8] సంస్థలో కనీసం 26 శాతం ఓటు హక్కులు లేదా కనీసం 50 శాతం మంది డైరెక్టర్ల నియామకం లేదా యాజమాన్యం లేదా వ్యవహారాలను నియంత్రించే స్థితిలో ఉన్నట్లయితే, ఆ రెండు సంస్థలు ఒక బృందానికి చెందుతాయి. 2016, మార్చి 4 తేదీగల ఎస్.ఓ.673 ప్రకటన (5 సంవత్సరాల కాలానికి చట్టంలోని 5వ విభాగంలోని నిబంధనల నుండి ఇతర సంస్థలోని ఇ-ఓటింగ్ హక్కులు) ద్వారా ప్రకటనలో ప్రచురించిన తేదీ నుండి సంవత్సరాలలో 50 శాతం కంటే తక్కువ నిర్వహిస్తున్న బృందాన్ని ప్రభుత్వం మినహాయించింది.

[7] చట్టంలోని 20వ విభాగంలోని (3) ఉప-విభాగం.

[8] చట్టంలోని 5వ విభాగానికి చెందిన (బి) వివరణ.

పైన పేర్కొన్న పరిమితులను క్రింది పట్టిక రూపంలో చూపడమయింది.

<table>
<tr><td colspan="2">వర్తింపచేయదగినవి</td><td colspan="2">ఆస్తులు</td><td colspan="2">టర్నోవరు</td></tr>
<tr><td>భారతదేశంలో</td><td>వ్యక్తిగత పార్టీలు</td><td colspan="2">రూ. 2,000 కోట్లు,</td><td colspan="2">రూ. 6,000 కోట్లు</td></tr>
<tr><td></td><td>బృందం</td><td colspan="2">రూ.8,000 కోట్లు</td><td colspan="2">రూ. 24,000 కోట్లు</td></tr>
<tr><td rowspan="2">భారతదేశంలో, భారతదేశం వెలుపల</td><td rowspan="2"></td><td colspan="2">ఆస్తులు</td><td colspan="2">టర్నోవరు</td></tr>
<tr><td>మొత్తం</td><td>మొత్తంలో కనీస భారతీయ భాగం</td><td>మొత్తం</td><td>మొత్తంలో కనీస భారతీయ భాగం</td></tr>
<tr><td rowspan="2"></td><td>వ్యక్తిగత పార్టీలు</td><td>1 బిలియన్ యుఎస్ డాలర్లు</td><td>రూ.1000 కోట్లు</td><td>3 బిలియన్ యు.ఎస్ డాలర్లు</td><td>రూ.3000 కోట్లు</td></tr>
<tr><td>బృందం</td><td>4 బిలియన్ యుఎస్ డాలర్లు</td><td>రూ.1000 కోట్లు</td><td>12 బిలియన్ యు.ఎస్ డాలర్లు</td><td>రూ.3000 కోట్లు</td></tr>
</table>

సరకులు లేదా సేవల విక్రయాల విలువలను పరిగణనలోకి తీసుకుంటూ టర్నోవరును నిర్ధారించాలి. ప్రతిపాదిత విలీనం యొక్క తేదీలోని ఏదేని తరుగుదల ద్వారా తగ్గించినట్లుగా, ఆర్థిక సంవత్సరానికి తరువాత వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆడిట్ చేసిన సంస్థ యొక్క ఖాతా పుస్తకాలలో చూపిన విధంగా ఆస్తుల యొక్క పుస్తక విలువను పరిగణనలోకి తీసుకుంటూ ఆస్తుల విలువను నిర్ధారించాలి. చట్టంలోని 5వ విభాగానికి చెందిన (సి) వివరణలో నిర్దేశించిన బ్రాండ్ విలువ, సహృద్భావ విలువ లేదా మేధోసంపత్తి హక్కులు మొదలగునవి ఆస్తుల విలువలో చేర్చాలి.

అంతేకాక, స్వాధీనం చేసుకుంటున్న ఒక సంస్థ లేదా డివిజన్ లేదా వ్యాపారం, తీసుకున్న నియంత్రణలో భాగంగా, మరొక సంస్థతో విలీనం చేసి లేదా సమ్మిళితం చేసినప్పుడు సదరు భాగం లేదా డివిజను లేదా వ్యాపారం మరియు / లేదా దానికి సంబధించిన ఆస్తుల విలువ చట్టంలోని 5వ విభాగం క్రింద పరిమితులను లెక్కించే ఉద్దేశంతో పరిగణనలోనికి తీసుకోవాల్సిన సంబంధిత ఆస్తులు మరియు టర్నోవరుకు సంబంధించినదిగా ఉండాలని 2017, మార్చి 29 తేదీగల ప్రకటన నెం. ఎస్.ఓ.988(ఇ) ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది.

**మినహాయింపు ప్రకటనలు :**

చట్టంలోని 54వ విభాగంలోని (ఎ) ఖండం ద్వారా లభించిన అధికారాలను పురస్కరించుకొని, కేంద్ర ప్రభుత్వం ప్రజాహితం దృష్ట్యా ప్రకటన నుండి మినహాయింపు నివ్వడమయింది.

- సేకరిస్తున్న, స్వాధీనం చేసుకొనిన, విలీనం చేసిన లేదా ఏకీకరించిన ఆస్తుల విలువ భారతదేశంలో మూడు వందల యాభై కోట్ల రూపాయలకు మించకుండా వున్న లేదా భారతదేశం[9]లో ఒక వెయ్యి కోట్ల టర్నోవరు మించని అట్టి కాంబినేషన్లు.
- ఐదు సంవత్సరాల[10] కాలపరిమితికి చట్టంలోని 5, 6 విభాగాల నిబంధన వర్తింపు నుండి 1949, బ్యాంకింగ్ రెగ్యులేషను చట్టంలోని 45వ విభాగం క్రింద కేంద్ర ప్రభుత్వంచే ఒక ప్రకటనను జారీ చేయబడిన ఒక బ్యాంకింగ్ కంపెనీ.

**సాధారణంగా నోటీసు దాఖలు చేయాల్సిన అవసరంలేని వాటి విషయంలో కాంబినేషన్లు :**

అనుసూచి-1 క్రింద నిర్దిష్టపర్చిన కొన్ని కాంబినేషన్లకు సంబంధించి భారతదేశంలో పోటీపై సాధారణంగా ప్రతికూల ప్రభావం చూపని ఆయా లావాదేవీల విషయంలో కమీషనుకు నోటీసును దాఖలు చేయనవసరం లేదని కాంబినేషను రెగ్యులేషన్లు నిబంధిస్తున్నది.

**కాంబినేషను రెగ్యులేషన్ల అనుసూచి – I**

(1) చట్టంలోని 5వ విభాగం, ఖండం (ఎ) లోని (i) ఉప-ఖండం లేదా (ii) ఉప-ఖండంలో నిర్దేశించిన వాటాలు లేదా ఓటింగు హక్కుల సేకరణ కేవలం పెట్టుబడిగా లేదా సాధారణ వ్యాపార క్రమంలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సేకరణదారుచే కలిగివుండి మొత్తం వాటాలు లేదా ఓటింగు హక్కులు మేరకు సేకరణదారు వాటాలు లేదా ఓటింగు హక్కులను సేకరిస్తున్న ఆయా సంస్థ నియంత్రణ స్వాధీనతకు దారితీయకుండా వాటాదారుల ఒప్పందం లేదా సంఘ నియమావళితో కలుపుకొని ఏదేని పత్రం అమలుకు అనుగుణంగా లేదా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వాటాలు లేదా ఓటింగ్ హక్కులను సేకరిస్తున్నట్టి ఆయా కంపెనీలో మొత్తం వాటాలు లేదా ఓటింగ్ హక్కులలో 25 శాతం లేదా అంతకు మించి కలిగివుండటానికి హక్కు కలిగి ఉండరు.

**వివరణ**[11] :- ఒక సంస్థలో మొత్తం వాటాలు లేదా ఓటింగు హక్కులలో 10 శాతం కంటే తక్కువ సముపార్జనను కేవలం పెట్టుబడిగా మాత్రమే పరిగణించడమవుతుంది. అయితే, సదరు సముపార్జనకు సంబంధించి :

[9] కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటన ఎస్.ఓ.988 (ఇ) తేదీ :మార్చి 29, 2017.

[10] కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటన ఎస్.ఓ.93 (ఇ) జనవరి, 2013.

[11] 2016 భారత పోటీ సంఘం (కాంబినేషన్లకు సంబంధించి వ్యవహార లావాదేవి విషయంలో కార్యవిధానం) సవరణ నిబంధనావళి ద్వారా చేర్చడమయింది.

ఎ) సముపార్జనదారు సంబంధిత వాటా మేరకు వాటాలు లేదా ఓటింగు హక్కులను సముపార్జిస్తున్నట్టి ఆయా సంస్థలో సాధారణ వాటాదారులచే వినియోగించదగు అట్టి హక్కులను మాత్రమే వినియోగించే సామర్ధ్యాన్ని కలిగి ఉంటారు.

బి) సముపార్జనదారు వాటాలు లేదా ఓటింగు హక్కులను సముపార్జిస్తున్న ఆయా సంస్థలో పాలకమండలి సభ్యునిగా ఉండరాదు మరియు వాటాలు లేదా ఓటింగు హక్కులను సముపార్జిస్తున్న ఆయా సంస్థ పాలకమండలిలో డైరెక్టరుగా నామినేటు అయ్యే హక్కును లేదా ఉద్దేశాన్ని కలిగివుండరాదు మరియు వాటాలు లేదా ఓటింగు హక్కులను సముపార్జిస్తున్న ఆయా సంస్థ నిర్వహణ అంశాలలో పాలుపంచుకునే ఉద్దేశాన్ని కలిగివుండరాదు.

1ఎ) సముపార్జనదారు లేదా దాని సమూహంచే ఒక సంస్థ యొక్క అదనపు వాటాలు లేదా ఓటింగు హక్కులు సముపార్జన [***][12] ఈ సందర్భంలో సముపార్జన ముందు సముపార్జనదారు లేదా దాని సమూహం ఇప్పటికే సంస్థలో ఇరవైఐదు శాతం (25) లేదా అంతకుమించి వాటాలు లేదా ఓటింగు హక్కులను కలిగివుండి అయితే, అట్టి సముపార్జనకు ముందు లేదా ఆ తరువాత ఏదో ఒక విధంగా సంస్థలో యాభై శాతం (50%) మరియు అంతకుమించి వాటాలు లేదా ఓటింగు హక్కులను కలిగివుండరాదు.

అయితే, అట్టి సముపార్జన అట్టి సముపార్జనదారు లేదా దాని సమూహంచే అట్టి సంస్థ ఏకైక లేదా ఉమ్మడి నియంత్రణకు దారి తీసేలా ఉండరాదు.

2) చట్టంలోని 5వ విభాగం ఖండం (ఎ) లోని ఉప ఖండం (i) లేదా ఉప ఖండం (ii) లో నిర్దేశించిన వాటాలు లేదా ఓటింగు హక్కుల సముపార్జన ఈ సందర్భంలో సముపార్జనకు ముందు సముపార్జనదారు లావాదేవీ ఉమ్మడి నియంత్రణ నుండి ఏకైక నియంత్రణ క్రిందకు దారితీసే కేసులలో మినహా వాటాలను లేదా ఓటింగు హక్కులను సముపార్జిస్తున్నట్టి ఆయా సంస్థలో యాభై శాతం (50 %) లేదా అంతకు మించి వాటాలు లేదా ఓటింగు హక్కులను కలిగివుండవచ్చును.

3) చట్టంలోని 5వ విభాగం ఖండం (ఎ) లోని ఉప-ఖండం (i) (ii) లలో నిర్దేశించిన ఆస్తుల సముపార్జన ఆస్తిని సముపార్జిస్తున్న పక్షానికి చెందిన వ్యాపార కార్యకలాపంతో నేరుగా సంబంధాన్ని కలిగివుండరాదు లేదా పెట్టుబడిగా మాత్రమే ఉండరాదు లేదా సాధారణ వ్యాపార క్రమంలో ఆస్తులను సముపార్జిస్తున్న సంస్థ నియంత్రణకు దారితీయకుండా వుండాలి. అయితే, సముపార్జిస్తున్న ఆస్తులు ఒక నిర్ధిష్ట ప్రాంతంలో వ్యాపార కార్యకలాపాలకు లేదా ఆస్తులను సముపార్జిస్తున్న సంస్థ యొక్క ఒక నిర్ధిష్ట

[12] ఒక ఆర్థిక సంవత్సరంలో అట్టి సంస్థ వాటాలు లేదా ఓటింగ్ హక్కులలో ఐదు శాతానికి (5 %) మించి స్థూల సేకరణకు దారి తీయరాదు అనే పదాలను 2016, భారత పోటీ సంఘం (కాంబినేషన్లకు సంబంధించిన వ్యవహార లావాదేవీ విషయంలో కార్యవిధానం) సవరణ నిబంధనావళి ద్వారా తొలగించడమయింది.

ఉత్పత్తి లేదా సేవలకు గణనీయం ప్రాతినిధ్యం వహించినపుడు, అట్టి ఆస్తులను ఒక ప్రత్యేక చట్టబద్ధ సంస్థగా వ్యవస్థీకరించడం లేదా వ్యవస్థీకరించకపోవడంతో నిమిత్తం లేకుండా మినహాయింపు ఉంది.

4) సవరించిన లేదా నవీకరించిన టెండరు ప్రతిపాదనకు సంబంధించి ప్రతిపాదనకు అట్టి సవరణ లేదా నవీకరణకు ముందు ప్రతిపాదనను చేస్తూ పక్షంచే సంఘానికి నోటీసును దాఖలు చేయవలసి ఉంది. అయితే, ఏదేని మార్పును తెలియజేయడానికి సంబంధించి నిబంధన-16కు అనుగుణంగా అనువర్తనంను తగురీతిగా చేయాలి.

5) సాధారణ వ్యాపార క్రమంలో స్టాక్-ఇన్-ట్రేడ్, ముడి సామాగ్రులు, స్టోర్స్, విడిభాగాలు, ట్రేడ్ రిసీవబుల్స్, ఇతర అదే తరహా ప్రస్తుత ఆస్తుల సముపార్జన.

6) నియంత్రణ స్వాధీనతకు దారి తీయకుండా బోనస్ ఇష్యూ లేదా స్టాక్ స్ప్లిట్స్ లేదా వాటాల ముఖ విలువ ఏకీకరణ లేదా వాటాల తిరిగి కొనుగోలు లేదా వాటాల రైట్స్ ఇష్యూ కోసం సబ్‌స్క్రైబ్ చేయడానికి సంబంధించి వాటాలు లేదా ఓటింగ్ హక్కుల సముపార్జన.

7) ఆయా సందర్భాన్ని బట్టి దాని సాధారణ వ్యాపార క్రమంలో మరియు అండర్ రైటింగ్ లేదా స్టాక్ బ్రోకింగ్ ప్రాసెస్‌లో దాని క్లయింట్ల తరపున స్టాక్ ఎక్స్ఛేంజి యొక్క సెక్యూరిటీస్ అండర్ రైటర్ లేదా ఒక రిజిస్టర్డు స్టాక్ బ్రోకరుగా వ్యవహరిస్తున్న వ్యక్తిచే ఏవేని వాటాలు లేదా ఓటింగు హక్కుల సముపార్జన.

8) సముపార్జించిన సంస్థ అదే సమూహంలో భాగంగా లేనట్టి సంస్థలచే ఉమ్మడిగా నియంత్రించ బడుతున్న కేసులలో మినహా, అదే సమూహంలోని మరొక వ్యక్తి లేదా సంస్థకు చెందిన ఒక వ్యక్తి లేదా సంస్థ ద్వారా వాటాలు లేదా ఓటింగు హక్కుల లేదా ఆస్తుల సముపార్జన.

9) సంస్థలలో ఒకటి మరొక సంస్థలో యాభై శాతం (50 శాతం) మించి వాటాలు లేదా ఓటింగు హక్కులను కలిగివున్నపుడు రెండు సంస్థల విలీనం లేదా ఏకీకరణ మరియు/లేదా అదే సమూహంలోని సంస్థల స్వాధీనంలో గల అట్టి సంస్థల ఒక్కొక్క దానిలో యాభై శాతం (50 శాతం) కంటే మించి వాటాలు లేదా ఓటింగు హక్కులను కలిగివున్నట్టి సంస్థల విలీనంతర ఏకీకరణ. అయితే, ఆ లావాదేవీ వల్ల ఉమ్మడి నియంత్రణ నుండి ఏకైక నియంత్రణ పరిధిలోకి దారి తీయరాదు.

10) చట్టంలోని 31వ విభాగం క్రింద, దాని ఉత్తరువుకు అనుగుణంగా మరియు దాని ప్రకారంగా సంఘంచే ఆమోదించిన ఒక కొనుగోలుదారుచే వాటాలు, నియంత్రణ, ఓటింగు హక్కులు లేదా ఆస్తుల సముపార్జన.

**కాంబినేషన్ నోటీసు :**

చట్టం క్రింద కాంబినేషను కోసం సమీక్షా ప్రకియలో సంఘానికి ప్రీ-కాంబినేషన్ నోటిఫికేషన్ తప్పనిసరి. ఒక కాంబినేషను కోసం ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని ప్రతిపాదిస్తున్న ఏవరేని వ్యక్తి లేదా సంస్థ

ఆయా సందర్భాన్నిబట్టి[13] పాలకమండలిచే విలీనం లేదా ఏకీకరణకు లేదా సముపార్జనకు సంబంధించి ఏదేని ఒప్పందం లేదా ఇతర దస్తావేజు అమలుకు సంబంధించి ప్రతిపాదన ఆమోదం నుండి 30 రోజుల లోపు ప్రతిపాదిత కాంబినేషన్ వివరాలను వెల్లడిచేస్తూ నిర్దిష్ట నమూనాలో సంఘానికి నోటీసు ఇవ్వాలి. ప్రకటించదగు కాంబినేషన్ విషయంలో ప్రకటించని సందర్భంలో, కాంబినేషన్‌ను పరిగణనలోకి తీసుకొనినప్పటి నుండి ఒక సంవత్సరంలో ఆ విషయంలో సంఘానికి విచారించే అధికారం ఉంది.

కాంబినేషన్ విషయంలో సంఘానికి నోటీసు ఇవ్వడంలో విఫలమైన సందర్భంలో కాంబినేషన్ యొక్క మొత్తం టర్నోవర్ లేదా ఆస్తుల విలువలో 1 శాతం వరకు విధించదగు జరిమానాను విధించే అధికారాన్ని సంఘం కలిగివుంది.

సంఘం వద్ద దాఖలు చేయబడిన ఏదేని కాంబినేషన్ విషయం ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 210 రోజుల పాటు లేదా ఏదేని ఒక ఉత్తరువు సంఘం జారీ చేసే వరకు ఈ రెండింటిలో ఏదీ ముందు అయితే అప్పటివరకు వర్తింపులోకి రాదు. సదరు 210 రోజుల కాలపరిమితిలో సంఘం ఉత్తరువును జారీచేయనట్లయితే కాంబినేషన్‌ను ఆమోదించబడినట్లుగా భావించడమవుతుంది.

**పి.ఎఫ్.ఐలు, వి.సి.ఎఫ్ లు మొదలైన వాటి ద్వారా సముపార్జన లేదా ఆర్థిక సహాయ సదుపాయం :**

ఒక రుణం ఒప్పందం లేదా పెట్టుబడి ఒప్పందంలోని షరతుకు అనుగుణంగా ఒక ప్రభుత్వ ఆర్థిక సంస్థ, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారు, బ్యాంకు లేదా వెంచర్ క్యాపిటల్ ఫండ్ ద్వారా ఇతర అంశాలతో పాటుగా వాటా విరాణం లేదా ఆర్థిక సహాయం సదుపాయం లేదా ఏదేని సముపార్జన సందర్భంలో అట్టి సముపార్జన వివరాలను సముపార్జన తేదీ నుండి ఏడు రోజులలోపు సంఘం వద్ద దాఖలు చేయాల్సిన అవసరం ఉంది.

**కాంబినేషన్ల దర్యాప్తు కోసం కార్యవిధానం**

కాంబినేషను రెగ్యులేషన్ల ప్రకారం, సంఘం కాంబినేషను నోటీసు అందిన తేదీ నుండి భారతదేశంలో సంబంధిత మార్కెట్ పరిధిలోపు పోటీపై గణనీయమైన ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుందని లేదా చూపిందని ప్రాథమికంగా ఒక అభిప్రాయాన్ని ఏర్పరచుకోవాలి. కాంబినేషన్ భారతీయ మార్కెట్లలలో పోటీపై గణనీయమైన ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుందని లేదా చూపిందని సంఘం ఒక ప్రాథమిక అభిప్రాయానికి

[13] 30 రోజులలోపు కాంబినేషన్ను ప్రకటించడం నుండి మినహాయింపుకు సంబంధించి 2017, జూన్ 29 తేదీగల ప్రకటన ప్రకారంగా, కేంద్ర ప్రభుత్వం ప్రకటన తేదీ నుండి ఐదు సంవత్సరాల కాలపరిమితి పాటు చట్టంలోని 6వ విభాగం (2ఎ) ఉప-విభాగం మరియు 43ఎ విభాగంలోని నిబంధనలకు లోబడి, చట్టంలోని 6వ విభాగం (2) ఉప-విభాగంలో పేర్కొన్న 30 రోజుల లోపు నోటీసును ఇవ్వడం నుండి ప్రతి వ్యక్తికి లేదా సంస్థకు మినహాయింపునిచ్చింది.

వచ్చినట్లయితే అట్టి కాంబినేషను విషయంలో దర్యాప్తును ఎందుకు చేపట్టరాదో అని పక్షాలకు షోకాజ్ నోటీసును జారీ చేయాలి. సమాధానం అందిన మీదట, సంఘం కాంబినేషన్ పోటీపై పెరగదగు ప్రతికూల ప్రభావాన్ని చూపు తుందని లేదా చూపిందని ప్రాథమిక అభిప్రాయానికి వచ్చినట్లయితే, సంఘం చట్టంలోని నిబంధనల ప్రకారం నోటీసుకు సంబంధించి చర్యలను చేపట్టాలి.

**పోటీపై న్యాయంగా విచారించదగిన ప్రతికూల ప్రభావ మదింపు :**

కాంబినేషన్ల క్రమబద్ధీకరణ కోసం భారతదేశంలో సంబధిత మార్కెట్ లలో పోటీపై గణనీయమైన ప్రతికూల ప్రభావంను అర్హతా ప్రమాణంగా చట్టం ఉద్దేశించింది. పోటిపై గణనీయమైన ప్రతికూల ప్రభావంను మదింపు చేయడానికి వీలుగా, 20వ విభాగంలోని 4వ ఉప-విభాగంలో పేర్కొన్న కారకాల ప్రాతిపదికన కాంబినేషన్ ప్రభావాన్ని మదింపు చేయడానికి సంఘానికి చట్టం అధికారం కల్పించింది.

సంబంధిత మార్కెట్ లో పోటిపై కాంబినేషన్ల గణనీయమైన ప్రతికూల ప్రభావాన్ని మదింపు చేస్తూ సంఘం ఈ క్రింద కారకాలను పరిశీలించాల్సి ఉంది.

ఎ. మార్కెట్ లో దిగుమతుల ద్వారా పోటీ యొక్క వాస్తవ, సంభావ్యత స్థాయి

బి. మార్కెట్ లోకి ప్రవేశించడానికి గల అడ్డంకుల పరిధి

సి. మార్కెట్లో కేంద్రీకరణ స్థాయి

డి. మార్కెట్ లో సరితూగే సమర్ధత స్థాయి

ఇ. కాంబినేషను వల్ల, కాంబినేషన్ లోని పక్షాలకు గణనీయంగా, స్థిరంగా ధరలు లేదా లాభం పెరగడానికి వీలుకల్పించే సంభావ్యత.

ఎఫ్. ఒక మార్కెట్ లో స్థిరత్వానికి వీలుకల్పించే సమర్ధవంత పోటీ పరిధి.

జి. మార్కెట్ లో లభ్యంగా ఉన్న ప్రత్యమ్నాయాలు లేదా లభ్యంగా ఉండబోయే ప్రత్యమ్నాయాలు.

హెచ్. స్వతంత్రంగా మరియు కాంబినేషనుగా ఒక కాంబినేషన్ లోని వ్యక్తులు లేదా సంస్థలకు సంబంధించి సంబంధిత మార్కెట్ లో మార్కెట్ వాటా

ఐ. కాంబినేషన్ వల్ల మార్కెట్ లో తీవ్ర, సమర్ధవంతమైన పోటీదారు లేదా పోటీదారులను తొలగించడానికి దారితీసే సంభావ్యత.

జె. మార్కెట్ లో ఏకీకరణ స్వభావం, పరిధి.

కె. వ్యాపారంలో విఫలత సంభావ్యత

ఎల్. వినూత్నత స్వభావం, పరిధి.

ఎం. ఏదేని కాంబినేషను పోటీపై పెరగదగు ప్రతికూల ప్రభావాన్ని కలిగివున్న లేదా కలిగివుండేందుకు వీలుండటం ద్వారా, ఆర్థికాభివృద్ధికి మద్దతు ద్వారా సాపేక్ష అనుకూలత.

ఎన్. కాంబినేషను ప్రయోజనాలు ఏదేని కాంబినేషన్ ప్రతికూల ప్రభావాన్ని అధిగమిస్తున్నాయా ?

**అప్పీళ్ళు :**

చట్టంలోని సంబంధిత నిబంధనల క్రింద సంఘం యొక్క ఉత్తర్వు/ఆదేశం/నిర్ణయం అందిన 60 రోజుల లోపల జాతీయ కంపెనీ న్యాయ అప్పిలేటు ట్రిబ్యునల్ (ఎన్.సి.ఎల్.ఎ.టి) కు అప్పీలును దాఖలు చేయవచ్చును.

ఒక శాతం మొత్తం టర్నోవరు లేదా కాంబినేషన్ ఆస్తులు వీటిలో ఏది ఎక్కువైతే ఆ మొత్తాన్ని ప్రతిస్పర్థ సంఘానికి నోటీసు ఇవ్వడంలో విఫలమైనందుకు జరిమానాను విధించే అధికారం సంఘానికి ఉంది.

# ఉదారత

## ఉదారత

**ఉపోద్ఘాతం :**

ఈ పుస్తకం సంస్థల కూటమి[14] కేసులను శోధించడం కోసం 'ఉదారత కార్యక్రమం' గురించిన సమాచారాన్ని కలిగివుంది. 2002, ప్రతిస్పర్థ చట్టాన్ని (సవరించినట్లుగా) సమర్ధవంతమైన అమలు మద్ధతుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించడమయింది. ప్రపంచ వ్యాప్త సంస్థల కూటమి కేసులను శోధించేందుకు, విచారించేందుకు, ఎదుర్గొనేందుకు సమర్ధవంతమైన ఉపకరణంగా ఉండాల్సిన ఒక పారదర్శక మరియు ఊహించదగిన ఉదారత కార్యక్రమంగా రుజువు చేయడమయింది.

**భారత ప్రతిస్పర్థ సంఘం (సిసిఐ)**

ఆదేశంతో పార్లమెంటు ఒక చట్టం క్రింది భారత ప్రతిస్పర్థ సంఘాన్ని ఏర్పాటు చేయడమయింది.

- పోటీపై ప్రతికూల ప్రభావం కలిగిన పద్ధతులను నివారించడం.
- మార్కెట్‌లో పోటీని ప్రోత్సహించడం మరియు సుస్థిరం చేయడం.
- వినియోగదారుల ప్రయోజనాలను సంరక్షించడం.
- భారతదేశంలో మార్కెట్లలోని ఇతర భాగస్వాములు మరియు దానితో అనుసంధానించబడిన లేదా దానికి సంబంధమున్న విషయాల కోసం సాగించిన వర్తక స్వేచ్ఛను కట్టుదిట్టం చేయడం.

**2002, ప్రతిస్పర్థ చట్టం :**

భారతదేశంలోని పోటీపై ఎటువంటి ప్రతికూల ప్రభావం లేకుండా చేసే దృష్టితో చట్టం నిషేధిస్తుంది.

- భారతదేశంలోని మార్కెట్లలో పోటీపై తీవ్ర ప్రతికూల ప్రభావానికి కారణమయ్యే లేదా కారణంగా వున్న ఏదేని ఒప్పందం.
- సంస్థల ఆధిపత్య దుర్వినియోగ స్థితి కలయికలో ప్రవేశాన్ని కూడా ఈ చట్టం నియంత్రిస్తుంది (విలీనాలు, సమ్మేళనాలు మరియు సముపార్జనలను కలిగివున్న).

[14] సంస్థల కూటమిపై వివరాలు కోసం, 1వ అనుబంధాన్ని చూడండి.

**సంస్థల కూటమిలు : చట్టం క్రింద జరిమానా నిబంధనలు**

చట్టం క్రింద సంస్థల కూటమి ఏర్పాటు అనేది ఒక ప్రమాదకరమైన నేరం. ఏదేని సంస్థల కూటమిలో విచారించేందుకు మరియు అటువంటి ఒప్పందాన్ని కొనసాగించడంలో ప్రతీ సంవత్సరానికి తన లాభంలో 3 వంతుల వరకు లేదా అటువంటి ఒప్పందాన్ని కొనసాగించడంలో ప్రతీ సంవత్సరానికి తన టర్నోవరులో 10 శాతం వరకు జరిమానాను వీటిలో ఏది ఎక్కువైతే దానిని సంస్థల కూటమిలో చేరిన ప్రతీ వ్యక్తి లేదా సంస్థ మీద విధించేందుకు సంఘానికి అధికారం ఉంది.

అదనంగా, క్రింద ఉత్తరువులు (27 వ విభాగం) లోని ఏదేని లేదా అన్ని ఇతర విషయాలను అనుమతించేందుకు సంఘం అధికారాన్ని కలిగివుంది.

- అట్టి ఒప్పందాన్ని కొనసాగించకుండా ఉండేందుకు మరియు తిరిగి ప్రవేశించకుండా ఉండేందుకు సంస్థల కూటమి ఒప్పందంలోని కక్షిదారులను ఆదేశించడం ;
- ఒప్పందాన్ని మార్పు చేసేందుకు సంబంధింత సంస్థలను ఆదేశించడం ;
- సంఘం జారీ చేసే అట్టి ఇతర ఉత్తర్వులకు కట్టుబడి ఉండాలని మరియు ఏవేని వ్యయాల చెల్లింపుతో కలుపుకుని ఆదేశాలను అనుసరించాలని సంబంధిత సంస్థలను ఆదేశించడం.
- సముచితమని భావించునట్టి ఇతర ఉత్తర్వును లేదా ఆదేశాలను జారీ చేయడం.

**ఉదారత కార్యక్రమం :**

**ఉదారత కార్యక్రమం అంటే ఏమిటి ?**

- ఉదారత కార్యక్రమాన్ని వేగుల సంరక్షణ కోసం ఉద్దేశించడమైనది. అంటే, సంస్థల కూటమి గురించి సంఘానికి తెలిపే సంస్థల కూటమి సభ్యునికి వర్తింపచేసే ఉదార విధానం.
- ముందుకు వచ్చి పోటీ నిరోధక ఒప్పందాలను వెల్లడించి ప్రతిస్పర్థ సంఘం అధికారులకు సహాయపడటానికి వీలుగా పోటీ దురాక్రమణలకు పాల్పడడంతో సంబంధం ఉన్న వివిధ వ్యక్తులకు ధైర్యమిచ్చి ప్రోత్సహించడానికి విముక్తి లేదా ఉదార విధానానికి బదులుగా ప్రతిస్పర్థ సంఘం అధికార్లు వివిధ ఉదార కార్యక్రమాలను రూపొందించారు.
- నిజాయితీగా ముందుకు వచ్చి సమాచారాన్ని అందించే వారికి ఉదారత కార్యక్రమం రక్షణ కల్పిస్తుంది. ఈ కార్యక్రమం లేనట్లయితే సంస్థల కూటమి ఉన్నట్లు సంఘం స్వయంగా కనుగొన్నట్లయితే సంఘం విధించే కఠిన శిక్షణను వారు ఎదుర్కొవాల్సి వస్తుంది.

**ఉదారత కార్యక్రమం హేతుబద్ధత :**

- సమాచారాన్ని సంఘంతో పంచుకోవాలని మరియు సహకరించాలని భావిస్తున్న సంస్థల కూటమి సభ్యులకు ఇది ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**చట్టంలోని ఉదారత నిబంధనలు :**

చట్టంలోని 46వ విభాగం ఉదారత నిబంధనలకు వర్తిస్తుంది. ఈ నిబంధనలను దిగువ పేర్కొనడమయింది.

"3వ విభాగాన్ని ఉల్లంఘించిందని ఆరోపించబడిన ఏదేని సంస్థల కూటమిలో చేర్చబడిన ఎవరేని ఉత్పత్తిదారు, అమ్మకందారు, పంపిణీదారు, వర్తకుడు లేదా సర్వీసు ప్రొవైడరు ఆరోపిత ఉల్లంఘనల విషయంలో పూర్తి మరియు వాస్తవ సమాచారాన్ని వెల్లడించారని మరియు ఆ సమాచారం ముఖ్యమైనదని సంఘం సంతృప్తి చెందినట్లయితే, సముచితమని భావించిన విధంగా ఈ చట్టం లేదా నియమావళి లేదా నిబంధనావళి క్రింద విధించదగు దానికంటే తక్కువ జరిమానాను అట్టి ఉత్పత్తిదారు, అమ్మకందారు, పంపిణీదారు, వర్తకుడు లేదా సర్వీసు ప్రొవైడరుపై విధించవచ్చును."

అయితే, అట్టి సమాచారం వెల్లడికి ముందు 26వ విభాగం క్రింద ఆదేశించిన దర్యాప్తు నివేదిక అందినట్టి కేసులలో సంఘం తక్కువ జరిమానాను విధించరాదు.

అయితే, ఈ విభాగం క్రింద పూర్తి, వాస్తవ, ముఖ్యమైన సమాచారాన్ని వెల్లడించిన సంస్థల కూటమిలో చేర్చబడిన ఉత్పత్తిదారు, అమ్మకందారు, పంపిణీదారు, వర్తకుడు లేదా సర్వీసు ప్రొవైడరు విషయంలో మాత్రమే సంఘం తక్కువ జరిమానాను విధించవచ్చును.

అయితే, సమాచారాన్ని వెల్లడిస్తున్న వ్యక్తి సంఘం ముందున్న ప్రొసీడింగులు పూర్తయ్యేవరకు సంఘంతో సహకరించడం కొనసాగించనట్లయితే సంఘం తక్కువ జరిమానాను విధించరాదు.

అయితే, సంస్థల కూటమిలో చేర్చబడినట్టి ఉత్పత్తిదారు, అమ్మకందారు, పంపిణీదారు, వర్తకుడు లేదా సర్వీసు ప్రొవైడరు ప్రొసీడింగుల సమయంలో

ఎ. ఏ షరతుపై సంఘం తక్కువ జరిమానాను విధించిందో ఆ షరతును పాటించలేదని లేదా

బి. తప్పుడు సాక్ష్యం ఇచ్చారని లేదా

సి. వెల్లడించిన సమాచారం ముఖ్యమైనది కాదని

తక్కువ జరిమానాను విధించబడినట్టి నేరాన్ని చేయడానికి అట్టి ఉత్పత్తిదారు, అమ్మకందారు, పంపిణీదారు లేదా సర్వీసు ప్రొవైడరు ప్రయత్నించవచ్చునని ఆ వ్యక్తికి విధించదగు జరిమానాను విధించవచ్చునని సంఘం సంతృప్తి చెందినట్లయితే తక్కువ జరిమానాను విధించరాదు.

ముందుకు వచ్చి పోటీ నిరోధక ఒప్పందాలను వెల్లడించి ప్రతిస్పర్ధ సంఘం అధికారులకు సహాయపడడానికి వీలుగా పోటీ దురాక్రమణలకు పాల్పడడంతో సంబంధం ఉన్న వివిధ వ్యక్తులకు ధైర్యమిచ్చి ప్రోత్సహించడానికి విముక్తి లేదా ఉదార విధానానికి బదులుగా ప్రతిస్పర్ధ సంఘం అధికార్లు వివిధ ఉదార కార్యక్రమాలను రూపొందించారు.

**ఉదారత కార్యక్రమం – ఎవరి కోసం ?**

సంస్థల కూటమిలో తమ పాత్ర గురించి సంఘానికి వెల్లడించి మరియు తదుపరి దర్యాప్తులో సహకరించే సంస్థలకు /వ్యక్తులకు ఉదారత కార్యక్రమం అందుబాటులో ఉంది వారికి జరిమానాను తగ్గించడం లేదా పూర్తిగా తొలగించడం జరుగుతుంది. సంస్థల కూటమిని ఎదుర్కొనేందుకు ఉత్తమ మార్గంగా ఉదారత కార్యక్రమాలను విశ్వవ్యాప్తంగా అంగీకరించడమయింది.

ఉదారత కార్యక్రమాలను అమలుపరిచేందుకు 2009, భారత ప్రతిస్పర్ధ సంఘం (జరిమానా తగ్గించడం) నిబంధనావళిని సంఘం రూపొందించింది. తర్వాతి అధ్యాయాలలో దీని ముఖ్యాంశాలను ఇవ్వడమయింది.

**నిబంధన – 2009,[15] భారతీయ ప్రతిస్పర్ధ సంఘం (తక్కువ జరిమానా) నిబంధనావళి :**

చట్టంలోని ఉదారత నిబంధనలను అమలుపరిచేందుకు వీలుగా నిబంధనావళి ద్వారా రూపొందించాల్సిన నిబంధనలకు సంబంధించిన విషయాల కోసం నిబంధనావళిని రూపొందించేందుకు సంఘానికి 64వ విభాగం అధికారం ఇచ్చింది. అట్టి అధికారాలను పురస్కరించుకొని 2009, భారత ప్రతిస్పర్ధ సంఘం (జరిమానా తగ్గించడం) నిబంధనావళిని ఆగష్టు, 2009లో తేవడమయింది. ఈ నిబంధనావళి ఒక పని ఛట్రాన్ని అందిస్తున్నది. దీని ప్రకారం సంస్థల కూటమి సభ్యత్వ విషయంలో విధించిన చట్టబద్ధ శిక్షల కంటే తక్కువ శిక్షణలను సంఘం విధించవచ్చును.

[15] వివరాలకు 2వ అనుబంధాన్ని చూడండి.

ఉదారత కార్యక్రమంలో మూడు ప్రధాన అంశాలు ఉన్నాయి. అవేవంటే, ఉదారత కార్యక్రమం క్రింద ప్రయోజనాలు పొందడానికి సంతృప్తిపరచాల్సిన షరతులు, తక్కువ జరిమానా మంజూరు కార్యవిధానం మరియు సంస్థల కూటమి గురించి సమాచారాన్ని అందించడం ద్వారా సంఘానికి సహకరించిన సంస్థల కూటమి సభ్యునికి ఉదారత విధానం వర్తింపచేసేటపుడు మాఫీ చేసే జరిమానా పరిమాణం. ఈ అంశాలను దిగువ వివరించడమయింది. ఉదారత నిబంధనల ప్రయోజనాలను వినియోగించేందుకు షరతులు.

**దరఖాస్తుదారు –**

- చట్టంలోని 26 విభాగం క్రింద ఆదేశించిన దర్యాప్తు నివేదిక అందడానికి ముందే సమాచారాన్ని అందించాలి.
- సంఘం ఇతర విధంగా ఆదేశించిననే తప్ప సమాచారాన్ని వెల్లడించిన సమయం నుండి సంస్థల కూటమిలో పాల్గొనడం మానేయాలి.
- చట్టంలోని 3వ విభాగం (3)వ ఉపవిభాగం క్రింద ఉల్లంఘనకు సంబంధించి ప్రధాన సమాచారాన్ని వెల్లడించడం.
- సంఘంచే అవసరమయిన విధంగా సంబంధించిన సమాచారం, దస్తావేజులు, సాక్ష్యాలన్నింటిని సమకూర్చడం.
- దర్యాప్తు అంతటా మరియు సంఘం సమక్షంలో ఇతర ప్రొసీడింగుల సమయంలో యధార్ధతతో, పూర్తిగా, నిరంతరాయంగా, వేగవంతంగా సహకరించడం.
- ఒక సంస్థల కూటమిగా ఏర్పాటుకు దోహదపడే విధంగా ఏదేని రీతిలో సంబంధిత దస్తావేజులను దాచడం, విధ్వంసం చేయడం, తెలియకుండా చేయడం, లేదా తొలిగించడం గాని చేయరాదు.

ఈ క్రింది పరిస్థితుల ఆధారంగా ద్రవ్య సంబంధ జరిమానాలో తగ్గింపు ఉంటుంది.

- దరఖాస్తుదారు ప్రకటనతో ముందుకు వచ్చిన ఆయా దశను బట్టి.
- సంఘం స్వాధీనంలో ఇప్పటికే గల సాక్ష్యం.
- దరఖాస్తుదారు సమర్పించిన సమాచారం నాణ్యత
- కేసుకు సంబంధించి పూర్తి వాస్తవాలు మరియు పరిస్థితులు

**తక్కువ జరిమానా విధింపు కోసం కార్యవిధానం :**

- నియమిత ప్రాధికార సంస్థకు మౌఖికంగా లేదా ఇ-మెయిల్ లేదా ఫ్యాక్స్ ద్వారా ఏదోక విధంగా అనుసూచిలో నిర్ధిష్టపరచిన విషయాంశాల ప్రకారంగా దరఖాస్తుదారు దరఖాస్తును చేయవచ్చు.

- సంఘం దరఖాస్తుదారుని ప్రాధాన్యత స్థితిని మార్కు చేయాలి. ఆ విషయాన్ని నియమిత ప్రాధికార సంస్థ దరఖాస్తుదారునికి తెలియపర్చాలి. అయితే స్వీకరణ ఒక్కటే దరఖాస్తుదారునికి తక్కువ జరిమానాను మంజూరు చేయడానికి హక్కును కలిగించదు.
- కమీషనుచే దరఖాస్తు స్వీకరణ తేదీ, సమయంగా నియమిత ప్రాధికార సంస్థచే నమోదు చేయబడిన తేదీ, సమయం ఉంటుంది.
- మొదటి దరఖాస్తుదారునిచే సమర్పించబడిన సాక్ష్యాన్ని మదింపు చేసినపుడు తప్పితే, తదుపరి దరఖాస్తు దారుని విషయాన్ని సంఘం పరిశీలించకూడదు.
- నిరంతరాయంగా సహకారం లేకుండా వున్నపుడు, ఆ దరఖాస్తుదారుని వాదనను వినిపించే అవకాశాన్ని తగురీతిగా కల్పించిన తరువాత దరఖాస్తును తిరస్కరించే హక్కు సంఘానికి ఉంది.
- మొదటి దరఖాస్తుదారుని ప్రాధాన్యత స్థితి తిరస్కరణ తరువాత, సంఘంచే ప్రాధాన్యతా స్థితిని మంజూరుచేయడానికి ప్రాధాన్యతాక్రమంలో తదుపరి దరఖాస్తుదారులు ముందు వుంటారు.

**ఉదారత నిబంధనల క్రింద మినహాయింపు పరిమాణం :**

చట్టంలోని 27వ విభాగం లోని (బి) ఖండం క్రింద నిర్ధారించిన జరిమానాతో పోల్చినపుడు ఉదారత నిబంధనల క్రింద అందుబాటులో వున్న మినహాయింపు పరిమాణం ఈ క్రింది విధంగా ఉంది :-

దరఖాస్తుదారుడు ఒకవేళ అతను సమర్పించిన సాక్ష్యం ఆధారంగా ఒక సంస్థల కూటమి ఉనికికి సంబంధించి ఒక ప్రాథమిక అభిప్రాయాన్ని ఏర్పరచుకొనడానికి సంఘానికి వీలు కల్పిస్తూ ఒక ప్రధాన సమాచారాన్ని వెల్లడించడంలో మొదటి వ్యక్తి అయినట్లయితే దరఖాస్తుదారునికి జరిమానాలో 100 శాతం వరకు లేదా సమానంగా తగ్గింపు ప్రయోజనం లభ్యంగా ఉంటుంది. ఇంకనూ,

- ఒక వేళ ఈ విషయం దర్యాప్తులో ఉండి, దరఖాస్తుదారునిచే, సమాచారం వెల్లడి చేయకుండా ఉండటం, అట్టి ఉల్లంఘనను నిరూపించేందుకు తగిన సాక్ష్యాన్ని సంఘం లేదా డైరెక్టర్ జనరలు కలిగి లేనప్పుడు సైతం జరిమానాలో తగ్గింపు ప్రయోజనం 100 శాతం వరకు లేదా దానికి సమానంగా లభ్యంగా ఉంటుంది.
- దరఖాస్తు సమయంలో సంఘంచే అట్టి ప్రయోజనాన్ని వేరే ఇతర దరఖాస్తుదారునికి మంజూరు చేయనట్లయితేనే, జరిమానాలో తగ్గింపు ప్రయోజనం 100 శాతం వరకు లేదా దానికి సమానంగా మాత్రమే పరిశీలించడమవుతుంది.

* సంస్థల కూటమి ఉనికిని నిరూపించడం కోసం సంఘం లేదా డైరెక్టర్ జనరలు వద్ద ఇప్పటికే లభ్యంగా ఉన్న సాక్ష్యాన్ని బలోపేతం చేసేట్టి సాక్ష్యాన్ని సమర్పించడం ద్వారా సమాచారాన్ని వెల్లడించిన మీదట విధించదగు పూర్తి జరిమానాలో వరుసగా 50 శాతం మరియు 30 శాతం మేరకు జరిమానాలో తగ్గింపు ప్రయోజనాన్ని రెండవ లేదా మూడవ దరఖాస్తుదారునికి కూడా మంజూరుచేయనగును.

**గోప్యత :**

2009, భారత ప్రతిస్పర్ధ సంఘం (తక్కువ జరిమానా) నిబంధనావళి క్రింద దరఖాస్తుదారుని గుర్తింపు, అలాగే దాని నుండి పొందిన సమాచారాన్ని గోప్యతతో కూడినదిగా పరిగణించాలని, ఈ క్రింది మూడు పరిస్థితులలో మినహా దానిని వెల్లడించరాదని స్పష్టంగా పేర్కొనడమయింది.

* వెల్లడించడం అనేది చట్టం ద్వారా అవసరమయినపుడు ; లేదా
* అట్టి విధంగా వెల్లడించడానికి వ్రాత పూర్వకంగా దరఖాస్తుదారుడు అంగీకరించినపుడు ; లేదా
* దరఖాస్తు దారునిచే బహిరంగంగా వెల్లడించినపుడు.

అట్టి విధంగా గోప్యతను పాటించడం అనే ఏర్పాటు సంఘానికి ప్రధాన సమాచారాన్ని సమర్పించడాన్ని ప్రోత్సహిస్తుంది.

**ముగింపు :**

సంఘం యొక్క ఒక పారదర్శకమయిన, ఊహించదగు ఉదారత కార్యక్రమం చట్టాన్ని సమర్ధవంతంగా, ప్రభావవంతంగా అమలు పర్చడానికి దోహదపడుతుంది. వ్యక్తులు, వ్యాపార సంస్థలు సంబంధిత ఉదారత పరిశీలనలు, సంఘం యొక్క ఉదారత కార్యక్రమంను ఉపయోగించడం ద్వారా వారు పొందే ప్రయోజనం గురించి అవగాహనను కలిగి ఉన్నపుడు వారు ముందుకు వచ్చి, సహకారం అందించడంలోను తప్పును అంగీకరించడానికి (వ్యాజ్యానికి వెళ్లడానికి బదులుగా) మరింత అవకాశం ఉంటుంది.

సమర్ధవంతమయిన ఉదారత కార్యక్రమం ప్రయోజనాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :-

* సంస్థల కూటములను గుర్తించడంలో అత్యంత అనిశ్చితి ఉంది. గుర్తించిన మీదట సంస్థల కూటమిలో పాల్గొనిన వారిపై విధించిన మంజూరులు సంస్థల కూటమి ఏకీకరణ ద్వారా వినియోగించుకోదగు ప్రయోజనాలకు మించి వుంటాయి.

- సంఘం ఉదారత కార్యక్రమంలో అత్యంత పారదర్శకత, ఖచ్చితత్వం వుంటుంది. ప్రధాన సమాచారాన్ని వెల్లడించి, ముందుగా నిర్ధారించిన షరతుల పాటింపుకు ముందుకువచ్చిన దరఖాస్తుదారుడు నిశ్చయంగా చట్టంక్రింద ఉదారత నిబంధనలను వినియోగించుకోగలుగుతారు.
- సహకారం ద్వారా సేకరించిన సాక్ష్యం బాధ్యతను నిర్ధారించడంలో అత్యంత స్పష్టతను కల్పిస్తుంది.
- చట్టాల ఉల్లంఘన దారులలో ప్రతికూల ప్రచారం, కళంకం ఏర్పడుతుందనే భయం మరియు ఉదారత కార్యక్రమం క్రింద సమకూర్చబడే ప్రోత్సాహకాల వల్ల ఉల్లంఘించే సంస్థలు ఉదారత కార్యక్రమం కోసం దరఖాస్తు చేసుకొనేలా ప్రేరేపించబడుతుంది.

మొత్తం మీద, ఉదారత నిబంధనలను వినియోగించుకోవడం అనేది సంఘం అలాగే సంఘంతో సమాచారాన్ని పంచుకొనేందుకు అంగీకరించిన సంస్థల కూటమి సభ్యునికి గెలుపు - గెలుపు పరిస్థితిగా ఉంటుంది.

**సంఘాన్ని ఎలా సంప్రదించాలి :**

చట్టం, 2009, భారత ప్రతిస్పర్ధ సంఘం (తక్కువ జరిమానా) నిబంధనావళి గురించి అదనపు సమాచారాన్ని పొందాలనుకొంటున్న లేదా వీటిలో దేని క్రింద అయినా సమాచారాన్ని దాఖలు చేయాలనుకుంటున్న ఎవరైనా ఈ క్రింది సంఘాన్ని సంప్రదించాలి.

<table>
<tr><td colspan="2">వెబ్ సైట్ : www.cci.gov.in<br>చిరునామా : భారత ప్రతిస్పర్ధ సంఘం<br>ద హిందుస్తాన్ టైమ్స్ హౌస్, 18-20, కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ – 110001</td></tr>
<tr><td>ప్రతిస్పర్ధ చట్టం, 2002 నిబంధనావళుల గురించి విచారణ కోసం</td><td>2009, భారత ప్రతిస్పర్ధ సంఘం (తక్కువ జరిమానా నిబంధనావళిలోని 2 (ఎఫ్) మరియు 5వ నిబంధన క్రింద నియమిత ప్రాధికార సంస్థ</td></tr>
<tr><td>కార్యదర్శి</td><td>కార్యదర్శి</td></tr>
<tr><td>భారత ప్రతిస్పర్ధ సంఘం<br>టెలి : +91-11-23704651<br>ఫ్యాక్స్ : +91-11-23704652<br>ఇ-మెయిల్ : secy@cci.gov.in</td><td>భారత ప్రతిస్పర్ధ సంఘం<br>టెలి : +91-11-23704651<br>ఫ్యాక్స్ : +91-11-23704652<br>ఇ-మెయిల్ : secy@cci.gov.in</td></tr>
</table>

## సంస్థల కూటమి[16]

### చట్టం ప్రకారం

**సంస్థల కూటమిని చట్టంలోని 2వ విభాగం, ఉపవిభాగం (సి)లో ఈ క్రింది విధంగా నిర్వచించడమయింది :**

"సంస్థల కూటమి" లో వారి మధ్య ఒప్పందం ద్వారా సరుకుల ఉత్పత్తి, పంపిణీ, వాటి విక్రయం లేదా ధర లేదా వర్తకం లేదా సేవలను సమకూర్చుట కొరకు పరిమితి నిర్ధారణ, నియంత్రణ లేదా నియంత్రించడానికి ప్రయత్నించే ఉత్పత్తిదారులు, విక్రయదారులు, పంపిణీ దారులు, వర్తకులు, లేదా సేవలను సమకూర్చే సంఘం చేరి ఉండును.

### "సంస్థల కూటమి" అంటే ఏమిటి ?

- సంస్థల కూటములు అంటే ధర, ఉత్పత్తి (వస్తువులు మరియు సేవలతో సహా) విషయంలో పోటీ పడని సంస్థలు (వ్యక్తి, ఒక ప్రభుత్వ శాఖ మరియు వ్యక్తుల/సంస్థల సంఘంతో సహా) లేదా వినియోగదారుల మధ్య ఒప్పందాలుగా ఉన్నాయి.
- పోటీ స్థాయిలకు మించి ధరను పెంచడమే సంస్థల కూటమి లక్ష్యం. ఫలితంగా వినియోగదారులకు మరియు ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లుతుంది. వినియోగదారులకు సంబంధించి కార్టెలైజేషన్ ఫలితంగా వస్తువులు లేదా / మరియు సర్వీసులకు అధిక ధరలు, తక్కువ నాణ్యత మరియు ఎంపిక స్వల్పంగా ఉండటం లేదా అసలు లేక పోవడం జరుగుతుంది.
- ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మార్కెట్‌లలో ధరలు నిర్ణయించేందుకు, ఉత్పత్తి మరియు సరఫరాను పరిమితం చేసేందుకు, మార్కెటు వాటా లేదా విక్రయాల కోటాలను కేటాయించేందుకు లేదా కుట్ర పూరిత బిడ్డింగ్ లేదా బిడ్-రిగ్గింగ్‌లో నిమగ్నం కావడానికి ఒకటి లేదా అంత కంటే ఎక్కువ సంస్థలు స్పష్టమైన లేదా అస్పష్టమైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నప్పుడు సంస్థల కూటమిగా చెప్పవచ్చు. పోటీ పడకుండా లేదా పోటీని నిరోధించడానికి పోటీ పడే సంస్థల మధ్య దేనికి ఒప్పందం అవసరమవుతుందన్నది సంస్థల కూటమి నిర్వచనంలో ముఖ్యమైన కోణం.

[16] సంస్థల కూటముల పై మరింత సమాచారం కోసం దయచేసి దిగువ ఇచ్చిన లింక్ ను చూడండి :

> www.cci.gov.in కు వెళ్ళి

> "అడ్వొకెసీ బుక్‌లెట్స్" పై క్లిక్ చేయండి.

> "సంస్థల కూటములకు సంబంధించిన నిబంధనలు" పై క్లిక్ చేయండి.

- పోటీ రెగ్యులేటర్లకు అత్యంత హానికర ఒప్పంద రూపంగా ఉండి సంస్థల కూటములు విశ్వవ్యాప్తంగా ఏర్పాటయ్యాయి. ఇది పోటీ శాసనానికి అత్యంత ప్రమాదకర ఉల్లంఘనలను కల్పిస్తుంది. పోటీ విధానం యొక్క అతి ముఖ్యమైన లక్ష్యాలలో ఒకటి సంస్థల కూటములను నిర్మూలించడమే. సంస్థల కూటముల కుట్రదారులను నిరోధించడానికి, నేరాభియోగంతో సహా గట్టి ఆంక్షలు విధించడం కోసం వివిధ విశ్వవ్యాప్త అధికార పరిధులలో కఠినమైన నిబంధనలు చేర్చడమయింది. సంస్థల కూటమిలో పాల్గొనడం భారతదేశంలో సివిల్ నేరం అవుతుంది.

**(భారత గెజిటు అసాధారణ సంచిక 4వ విభాగపు iiiవ భాగంలో ప్రచురితమయింది)**

**భారత ప్రతిస్పర్థ సంఘం**

**ప్రకటన**

**2009, భారత ప్రతిస్పర్థ సంఘం (తక్కువ జరిమానా) నిబంధనావళి (2009 లో నెం.4)**

కొత్త ఢిల్లీ, 2009, ఆగస్టు 13వ తేదీ.

నెం.ఎల్-3(4)/రిజిస్టర్-ఎల్.పి/2009-10/సిసిఐ–చట్టం (2013లో 12వ)లోని 46వ విభాగం మరియు 27వ విభాగంలోని (బి) ఖండంతో పాటు 64వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకుని భారత ప్రతిస్పర్థ సంఘం ఇందుమూలంగా ఈ క్రింది నిబంధనలు చేస్తున్నది. అవేమంటే –

**1. సంగ్రహనామం మరియు ప్రారంభం :**

(1) ఈ నిబంధనలను 2009, భారత ప్రతిస్పర్థ సంఘం (తక్కువ జరిమానా) నిబంధనావళిగా పిలవవచ్చు.

(2) అధికారిక గెజిటులో వాటిని ప్రచురించిన తేదీన అవి అమలులోకి వస్తాయి.

**2. నిర్వచనాలు :**

(1) ఈ నిబంధనావళిలో సందర్భం ఇతర విధంగా కోరితేనే తప్ప –

ఎ) ''చట్టం'' అంటే 2002, ప్రతిస్పర్థ చట్టం (2003లో 12వ చట్టం) అని అర్థం

బి) ''దరఖాస్తుదారు'' అంటే చట్టంలోని 2వ విభాగం (హెచ్) ఖండంలో నిర్వచించిన విధంగా సంస్థల కూటమిలో సభ్యునిగా ఉండి తక్కువ జరిమానా కోసం సంఘానికి దరఖాస్తును సమర్పించే సంస్థ అని అర్థం.

సి) ''సంస్థల కూటమి'' అంటే చట్టంలోని 2వ విభాగం (సి) ఖండంలో నిర్వచించినట్లుగా ఒక సంస్థల కూటమి అని అర్థం.

డి) ''సంఘం'' అంటే చట్టంలోని 7వ విభాగం 1వ ఉప-విభాగం క్రింద ఏర్పాటైన భారతీయ ప్రతిస్పర్థ సంఘం అని అర్థం.

ఇ) ''కంపెనీ'' అంటే చట్టంలోని 48వ విభాగం 2వ ఉప-విభాగానికి సంబంధించిన వివరణలోని (ఎ) ఖండంలో నిర్వచించినట్లుగా ఒక కంపెనీ అని అర్థం.

ఎఫ్) ''నియుక్త అధికారి'' అంటే ఈ నిబంధనల ప్రయోజనార్థం ఆ విధంగా పనిచేయడానికి అధ్యక్షుని అధికారం పొందిన సంఘంలోని అధికారి అని అర్థం.

జి) ''డైరెక్టర్ జనరల్'' అంటే చట్టంలోని 2వ విభాగం (జి) ఖండంలో నిర్వచించినట్లుగా డైరెక్టర్ జనరల్ అని అర్థం.

హెచ్) ''ప్రాధాన్యత స్థితి'' అంటే దరఖాస్తుదారుల వరుసలో తక్కువ జరిమానా ప్రయోజనాన్ని అందించేందుకు గుర్తించిన దరఖాస్తుదారుని స్థితి అని అర్థం.

ఐ) ''ముఖ్యమైన సమాచార వెల్లడి'' అంటే సంస్థల కూటమి ఉనికి గురించి ప్రథమ దృష్ట్యా నమ్మదగే అభిప్రాయం ఏర్పరచుకోవడానికి సంఘానికి వీలు కలిగించడానికి తగినట్టి లేదా చట్టంలోని 3వ విభాగం నిబంధనల ఉల్లంఘనను నిరూపించడానికి దోహదపడే సంపూర్ణ మరియు వాస్తవ సమాచారం లేదా సాక్ష్యాన్ని దరఖాస్తుదారు సంఘానికి వెల్లడిచేయడం అని అర్థం.

(2) ఈ నిబంధనావళిలో ఉపయోగించి, నిర్వచించని పదాలు మరియు వ్యక్తీకరణలు సందర్భానుసారంగా చట్టం, నియమావళి, నిబంధనలు లేదా 1956, కంపెనీల చట్టం (1956 లో 1వ చట్టం) లో వరసగా వాటికి ఆపాదించిన అదే అర్థాలను కలిగి ఉంటాయి.

3. తక్కువ జరిమానా కోసం షరతులు :

(1) చట్టంలోని 46వ విభాగం క్రింద తక్కువ జరిమానా ప్రయోజనాన్ని కోరుతున్న దరఖాస్తుదారు ఈ క్రింది అంశాలను పాటించాలి :-

(ఎ) సంఘం ఇతర విధంగా ఆదేశిస్తేనే తప్ప సమాచారం బహిరంగపరచిన సమయం నుండి సంస్థల కూటమిలో తదుపరి భాగస్వామ్యాన్ని విరమించుకోవడం.

(బి) చట్టంలోని 3వ విభాగం, 3వ ఉప-విభాగం క్రింద ఉల్లంఘన విషయంలో ముఖ్యమైన సమాచారం వెల్లడిచేయడం.

(సి) సంఘం కోరదగు విధంగా సంబంధిత సమాచారం, దస్తావేజులు, సాక్ష్యం మొత్తాన్ని సమకూర్చడం.

(డి) సంఘం సమక్షంలో దర్యాప్తు మొత్తం మరియు ఇతర ప్రొసీడింగులన్నింటికి నిజాయితీగా, పూర్తిగా, నిరంతరాయంగా, వేగవంతంగా సహకరించడం.

(ఇ) సంస్థల కూటమి ఏర్పాటుకు దోహదపడే సంబంధిత దస్తావేజులను ఏ విధంగానూ దాచడం, నాశనం చేయడం, తారుమారు చేయడం లేదా తొలగించడం చేయరాదు.

(2) 1వ ఉప-నిబంధనలో పేర్కొన్న షరతులను పాటించడంలో దరఖాస్తుదారు విఫలమైనట్లయితే, చట్టంలోని 46వ విభాగపు నిబంధనలను అనుసరించి, దరఖాస్తుదారు సమర్పించిన సమాచారం మరియు సాక్ష్యాన్ని వినియోగించడానికి సంఘానికి స్వేచ్ఛ ఉంటుంది.

(3) కేసు వాస్తవాలు మరియు పరిస్థితులను పరిశీలించిన మీదట, (1)వ మరియు (2)వ ఉప నిబంధనలకు భంగం వాటిల్లకుండా సంఘం తాను అర్హమని భావించు విధంగా తదుపరి ఆంక్షలు మరియు షరతులకు దరఖాస్తుదారుని గురిచేయవచ్చు.

(4) ఈ నిబంధనావళి క్రింద ద్రవ్యరూప జరిమానాలో తగ్గింపుకు సంబంధించి ఈ క్రింది అంశాలను దృష్టిలో ఉంచుకుని సంఘం యొక్క విచక్షణను వినియోగించడమవుతుంది.

ఎ) దరఖాస్తుదారు ప్రకటనతో ముందుకు వచ్చే ఆయా దశను బట్టి

బి) ఇప్పటికే సంఘం ఆధీనంలో ఉన్న సాక్ష్యం

సి) దరఖాస్తుదారు అందించిన సమాచారం నాణ్యత

డి) కేసు యొక్క మొత్తం వాస్తవాలు మరియు పరిస్థితులు.

4. **తక్కువ జరిమానా విధింపు :**

3వ నిబంధనలో పొందుపరచిన షరతులకు లోబడి సంఘం నిర్ణయించదగు విధంగా, ఈ క్రింది విధానంలో చట్టంలోని 27వ విభాగం (బి) ఖండం క్రింద విధించదగిన దాని కంటే తక్కువ జరిమానా ప్రయోజనం దరఖాస్తుదారుకు మంజూరు చేయవచ్చు.

ఎ) చట్టంలోని 3వ విభాగాన్ని ఉల్లంఘించినట్లు ఆరోపించబడిన సంస్థల కూటమి ఉనికికి సంబంధించి ప్రథమ దృష్ట్యా నమ్మదగే అభిప్రాయం ఏర్పరుచుకోవడానికి సంఘానికి వీలు కల్పిస్తూ సంస్థల కూటమి సాక్ష్యం సమర్పించడం ద్వారా ముఖ్యమైన సమాచారం వెల్లడి చేయడంలో దరఖాస్తుదారు మొదటి వ్యక్తి అయినట్లయితే మరియు అట్టి అభిప్రాయం ఏర్పరచుకోవడానికి దరఖాస్తు సమయంలో తగినంత సాక్ష్యం సంఘం వద్ద లేనట్లయితే దరఖాస్తుదారునికి జరిమానాలో 100 శాతం వరకు లేదా సమానంగా తగ్గింపు ప్రయోజనం మంజూరు చేయవచ్చు.

అయితే దర్యాప్తులో ఉన్న అంశం విషయంలో చట్టంలోని 3వ విభాగం ఉల్లంఘనను నిరూపించే సాక్ష్యాన్ని సమర్పించడం ద్వారా ముఖ్యమైన సమాచారాన్ని వెల్లడించడంలో దరఖాస్తుదారు మొదటి వ్యక్తి అయినట్లయితే మరియు అట్టి ఉల్లంఘనను నిరూపించడానికి తగినంత సాక్ష్యం దరఖాస్తు సమయంలో సంఘం లేదా డైరెక్టరు జనరలు వద్ద లేనట్లయితే సంఘం 100 శాతం వరకు లేదా సమానంగా జరిమానాలో తగ్గింపు ప్రయోజనం మంజూరు చేయవచ్చు.

అంతేగాక దరఖాస్తు సమయంలో అట్టి ప్రయోజనాన్ని సంఘం మరే ఇతర దరఖాస్తుదారునికి మంజూరు చేయనప్పుడు మాత్రమే 100 శాతం వరకు లేదా సమానంగా జరిమానాలో తగ్గింపు ప్రయోజనానికి సంబంధించిన దరఖాస్తును పరిశీలించడమవుతుంది.

బి) సంఘం అభిప్రాయపడినట్టి సాక్ష్యం సమర్పించడం ద్వారా ప్రకటన చేయడంలో మొదటి దరఖాస్తుదారునికి తరువాత వచ్చే దరఖాస్తుదారులకు కూడా జరిమానాలో తగ్గింపు ప్రయోజనాన్ని మంజూరు చేయవచ్చు. చట్టంలోని 3వ విభాగాన్ని ఉల్లంఘించినట్టు ఆరోపించబడిన సంస్థల కూటమి ఉనికిని నిరూపించడానికి సందర్భానుసారంగా సంఘం లేదా డైరెక్టరు జనరలు వద్ద ఇప్పటికే స్వాధీనంలో ఉన్న సాక్ష్యానికి గణనీయమైన విలువ చేర్పును అందించవచ్చు.

**వివరణ** – ఈ నిబంధనావళికి సంబంధించినంత వరకు, "విలువ చేర్పు" అంటే చట్టంలోని 3వ విభాగాన్ని ఉల్లంఘించినట్టు ఆరోపించబడిన సంస్థల కూటమి ఉనికిని నిరూపించడానికి సమకూర్చిన సమాచారం సందర్భానుసారంగా సంఘం లేదా డైరెక్టరు జనరలు సామర్ధ్యాన్ని పెంచుతున్నట్టి పరిమాణం అని అర్థం.

సి) (బి) ఖండంలో నిర్దేశించిన ద్రవ్యరూప జరిమానాలో తగ్గింపు ఈ క్రింది క్రమంలో ఉంటుంది.

(i) ప్రాధాన్యతా స్థితిలో రెండవ వానిగా గుర్తించిన దరఖాస్తుదారునికి విధించదగు పూర్తి జరిమానాలో 50 శాతం వరకు లేదా సమానంగా ద్రవ్యరూప జరిమానా తగ్గింపును మంజూరు చేయవచ్చు.

(ii) ప్రాధాన్యతా స్థితిలో మూడవ వానిగా గుర్తించిన దరఖాస్తుదారు(ల)నికి విధించదగు పూర్తి జరిమానాలో 30 శాతం వరకు లేదా సమానంగా జరిమానా తగ్గింపును మంజూరు చేయవచ్చు.

## 5. తక్కువ జరిమానా విధింపు కార్యవిధానం :

(1) తక్కువ జరిమానా విధింపు ప్రయోజనానికి సంబంధించి, సంస్థల కూటమి ఉనికికి సంబంధించిన సమాచారం మరియు సాక్ష్యం సమర్పించడం కోసం దరఖాస్తుదారు లేదా దాని అధీకృత ప్రతినిధి అనుసూచిలో నిర్దిష్టపరచిన విధంగా ముఖ్యమైన సమాచారమంతటితో దరఖాస్తు చేయవచ్చు లేదా నియుక్త ప్రాధికార సంస్థను మౌఖికంగా లేదా ఇ-మెయిల్ లేదా ఫ్యాక్స్ ద్వారా సంప్రదించవచ్చు. నియుక్త అథారిటీ ఆ తరువాత, మూడు పనిదినాలలోపల ఈ అంశాన్ని పరిశీలన కోసం సంఘం సమక్షంలో ఉంచాలి.

(2) ఆ తరువాత సంఘం దరఖాస్తుదారుని ప్రాధాన్యతా స్థితిని గుర్తించాలి ఆ విషయాన్ని నియుక్త అథారిటీ టెలిఫోన్ ద్వారా గానీ లేదా ఇ-మెయిల్ లేదా ఫ్యాక్స్ ద్వారా గానీ తెలియజేయాలి.

(1)వ ఉపనిబంధన క్రింద అందిన సమాచారం మౌఖికం లేదా ఇ-మెయిల్ లేదా ఫ్యాక్స్ ద్వారా వచ్చినట్లయితే పదిహేను రోజులకు మించని వ్యవధిలోపల అనుసూచిలో నిర్ధిష్ట పరచిన విధంగా ముఖ్యమైన సమాచారమంతటితో కూడిన లిఖిత పూర్వక దరఖాస్తును సమర్పించాలని దరఖాస్తుదారుని సంఘం ఆదేశించాలి.

(3) సంఘంచే దరఖాస్తు స్వీకరణ తేదీ, సమయంగా నియుక్త అధారిటీచే నమోదు చేసినట్లుగా లేదా సర్వర్‌పై లేదా నియుక్త అధారిటీ నమూనా ప్రసార యంత్రంపై నమోదు చేసినట్లుగా తేదీ, సమయం ఉంటుంది.

(4) మొదటి సంప్రదింపు నుండి పదిహేను రోజుల లోపల లేదా సంఘం పొడిగించదగు విధంగా తదుపరి వ్యవధిలోపల అవసరమైన దస్తావేజులతో పాటు సంఘానికి దరఖాస్తు అందనపుడు దరఖాస్తుదారు ప్రాధాన్యతా స్థితిని, పర్యవసానంగా తక్కువ జరిమానా విధింపు ప్రయోజనాన్ని కోల్పోవచ్చు.

(5) సంఘం తన నియుక్త అధారిటీ ద్వారా దరఖాస్తు అందిన మీదట దరఖాస్తు ప్రాధాన్యతా స్థితిని తెలియజేస్తూ లిఖిత పూర్వక రసీదు ఇవ్వాలి. అయితే కేవలం దాని ఆధారంగా, తక్కువ జరిమానా విధింపుకు దరఖాస్తూదారు అర్హ్వత కలిగి ఉండరు.

(6) మొదటి దరఖాస్తుదారునిచే సమర్పించబడిన సాక్ష్యాన్ని మదింపు చేసినపుడు తప్పితే, తదుపరి దరఖాస్తుదారుని విషయాన్ని సంఘం పరిశీలించకూడదు.

(7) తక్కువ జరిమానా ప్రయోజనం లేదా ప్రాధాన్యతా స్థితిని కోరుతూ దరఖాస్తుదారు లేదా దాని అధీకృత ప్రతినిధి అనుసూచిలో నిర్ధేశించిన మరియు వివరించిన విధంగా లేదా సంఘం కోరిన విధంగా సంపూర్ణ మరియు వాస్తవ సమాచారం మరియు సాక్ష్యాన్ని వెల్లడి చేయలేదని సంఘం అభిప్రాయపడినపుడు కేసు వాస్తవాలు మరియు పరిస్థితులను పరిశీలించిన మీదట దరఖాస్తుదారుని దరఖాస్తును తిరస్కరించేందుకు సంఘం నిర్ణయం తీసుకోవచ్చు అయితే, సంఘం ఆ విధంగా చేయడానికి ముందు అట్టి దరఖాస్తుదారుడు విన్నవించుకునేందుకు ఒక అవకాశం ఇవ్వాలి.

(8) మొదటి దరఖాస్తుదారునికి ప్రాధాన్యతా స్థితి ప్రయోజనాన్ని మంజూరు చేయనపుడు సంఘంచే ప్రాధాన్యతా స్థితి మంజూరు కోసం ఆ తరువాత వచ్చే దరఖాస్తుదారులు ప్రాధాన్యతా క్రమంలో ముందు ఉంటారు. మొదటి దరఖాస్తుదారుని విషయంలో మాదిరిగా పైన నిర్ధిష్టపరచిన కార్యవిధానాన్ని సందర్భోచితంగా వర్తింపచేయాలి.

(9) తక్కువ జరిమానాకు సంబంధించిన దరఖాస్తును మంజూరు చేసే లేదా తిరస్కరించే విషయంలో సంఘం నిర్ణయాన్ని దరఖాస్తుదారుకు తెలియజేయడమవుతుంది.

**ఉదారత :**

**6. గోప్యత :**

**2009, భారత ప్రతిస్పర్థ సంఘం (సాధారణ) నిబంధనావళిలో ఏమి ఉన్నప్పటికీ, ఈ క్రింది విషయాల్లో తప్ప సంఘం దరఖాస్తుదారుని గుర్తింపును లేదా దాని నుండి పొందిన సమాచారాన్ని రహస్యంగా పరిగణించాలి, అంతేగాక, గుర్తింపును లేదా పొందిన సమాచారాన్ని బహిరంగ పరచకూడదు.**

**(ఎ) వెల్లడించడం అనేది చట్టరీత్యా అవసరమయినప్పుడు ; లేదా**

**(బి) దరఖాస్తుదారు ఆ విధంగా వెల్లడించడానికి వ్రాతపూర్వకంగా అంగీకరించినప్పుడు ; లేదా**

**(సి) దరఖస్తుదారు బహిరంగ పరచినప్పుడు.**

**7. ఇబ్బందిని తొలగించడం :**

**ఈ నిబంధనావళిలోని నిబంధనల అర్థ వివరణ లేదా అమలు విషయంలో ఏదేని సందేహం లేదా ఇబ్బంది ఏర్పడినప్పుడు, ఆ విషయాన్ని సంఘం సమక్షంలో ఉంచాలి మరియు ఈ విషయంపై సంఘం నిర్ణయానికి కట్టుబడి ఉండాలి.**

**అనుసూచి**

**దరఖాస్తులోని అంశాలు**

**(5వ నిబంధనలోని (1) మరియు (2)వ ఉప-నిబంధనలను చూడండి)**

**తక్కువ జరిమానాకు సంబంధించిన దరఖాస్తులో ఇతర విషయాలతో పాటు, ఈ క్రింది అంశాలను చేర్చాలి, అవేవంటే —**

**(ఎ) సంస్థల కూటమిలోని ఇతర సంస్థలన్నింటితోపాటు దరఖాస్తుదారు లేదా తన అధీకృత ప్రతినిధి పేరు మరియు చిరునామా ;**

**(బి) దరఖాస్తుదారు భారతదేశం వెలుపల ఉన్న సందర్భంలో, టెలిఫోను నంబర్లు మరియు ఇ-మెయిల్ చిరునామా మొదలైన వాటితోపాటు సమాచారం కోసం భారతదేశంలోని దరఖాస్తుదారు చిరునామా ;**

**(సి) తన లక్ష్యాలు, ఉద్దేశాలతో సహా ఆరోపిత సంస్థల కూటమి యొక్క సవివరమైన వివరణ మరియు అట్టి లక్ష్యాలు, ఉద్దేశాలను సాధించడానికి చేపట్టిన కార్యకలాపాలు మరియు కర్తవ్యాల యొక్క వివరాలు ;**

**(డి) ప్రమేయం గల వస్తువులు లేదా సేవలు ;**

**(ఇ) వర్తించే భౌగోళిక మార్కెటు ;**

**(ఎఫ్) సంస్థల కూటమి యొక్క ప్రారంభం మరియు కాలావధి.**

(జి) ఆరోపిత సంస్థల కూటమి వల్ల నష్టపోయిన అంచనా వేసిన వ్యాపార పరిమాణం ;

(హెచ్) దరఖాస్తుదారు తరపున ప్రమేయం ఉన్నట్టి ఆ వ్యక్తులతో పాటు దరఖాస్తుదారు పరిజ్ఞానం మేరకు ఆరోపిత సంస్థల కూటమికి సంబంధించిన వ్యక్తులందరి పేర్లు, హోదాలు, కార్యాలయాలు ఉన్న ప్రాంతాలు మరియు అవసరమయినచోట ఇంటి చిరునామాలు.

(ఐ) ఆరోపిత సంస్థల కూటమికి సంబంధించి సంప్రదించినట్టి లేదా సంప్రదించాలని ఉద్దేశించినట్టి ఇతర పోటీ ప్రాధికార సంస్థలు, ఫోరంలు లేదా కోర్టులు ఏవైనా ఉన్నట్లయితే ఆ వివరాలు.

(జె) తక్కువ జరిమానా కోసం దరఖాస్తుకు మద్ధతుగా సమకూర్చిన సాక్ష్యం యొక్క స్వభావం మరియు విషయాంశానికి సంబంధించిన సాక్ష్యం యొక్క వివరణాత్మక జాబితా.

(కె) సంఘం ఆదేశించు విధంగా ఏదేని ఇతర ముఖ్య సమాచారం.

**కార్యదర్శి, సిసిఐ**

# తరచుగా అడిగే ప్రశ్నలు

## తరచుగా అడిగే ప్రశ్నలు

ప్రశ్న నెం.1 **మార్కెటులో పోటీ అంటే ఏమిటి ?**

- మామూలు వాడుక భాషలో, మార్కెటులో పోటీ అంటే, లాభాన్ని (లేదా ఇతర వ్యాపార లక్ష్యాలను) గరిష్ట స్థాయికి పెంచడానికి కొనుగోలుదారుల మద్దతు కోసం స్వతంత్రంగా కృషిచేస్తున్న అమ్మకందారులు అని అర్థం.
- ఒక కొనుగోలుదారు తన ప్రయోజనాలను గరిష్ట స్థాయికి పెంచే ధర వద్ద ఉత్పత్తిని కొనుగోలు చేసేందుకు ప్రాధాన్యత ఇస్తారు. కాగా, తన లాభాన్ని గరిష్ట స్థాయికి పెంచే ధర వద్ద ఉత్పత్తిని విక్రయించేందుకు అమ్మకందారు ప్రాధాన్యత ఇస్తారు.

ప్రశ్న నెం.2 **మనకు మార్కెటులో పోటీ ఎందుకు అవసరం ?**

అధిక పోటీ ధరల వద్ద వినియోగదారు విస్తృత శ్రేణి సేవలను పొందగలిగేటట్లు చూసే ఉత్తమ సాధనంగా ప్రస్తుతం పోటీ దాదాపుగా విశ్వవ్యాప్త గుర్తింపును పొందింది. ఉత్పత్తిదారులు వారి ధరలను నవీకరించడానికి, తగ్గించడానికి మరియు వినియోగదారుని డిమాండును తట్టుకోవడానికి గరిష్ట ప్రోత్సాహకాన్ని కలిగి ఉంటారు. పోటీ తద్వారా కేటాయింపు మరియు ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంచుతుంది. అయితే, దీనికంతటికి ఆరోగ్యకరమైన మార్కెటు పరిస్థితులు కావాలి. అంతేకాకుండా పోటీని ప్రోత్సహించడానికి సముచిత నిబంధనావళి ద్వారా మార్కెటు లోపాలను తొలిగించడానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు ఎక్కువగా ప్రయత్నిస్తున్నాయి.

ప్రశ్న నెం.3 **అనుచిత పోటీ అంటే అర్థం ఏమిటి ?**

అనుచిత పోటీ అంటే, కుట్రపూరిత ధరల నిర్ధారణ, ధరలు పెంచడానికి వీలుగా ఉత్పాదకతలో ఉద్దేశపూర్వక తగ్గింపు, మర్కెట్లలో ప్రవేశించడానికి, కేటాయింపుకు అడ్డంకులను సృష్టించడం, అమ్మకాలలో ఒప్పందం, దోపిడి ధర, వివక్షపూరిత ధరలు మొదలైనటువంటి పద్ధతులను అవలంబించడం అని అర్థం.

ప్రశ్న నెం.4 **పోటీ చట్టం మరియు విధానంలో ఏమి ఉంటాయి ?**

పోటీ చట్టం మరియు విధానం అనే అంశాన్ని సామర్థ్యాన్ని పెంపొందించి, సంక్షేమాన్ని గరిష్టస్థాయికి పెంచాలనే దృష్ట్యా సంస్థల ప్రవర్తన మరియు పరిశ్రమ స్వరూపాన్ని ప్రభావితం చేసే ప్రభుత్వ చర్యలుగా నిర్వచించడమయింది.

అట్టి ప్రభుత్వ చర్యలలో రెండు ప్రాధమిక అంశాలు ఉన్నాయి ---

- **పోటీ విధానం** : మార్కెట్లలో పోటీని పెంచే విధానాలు, సరళీకృత వర్తక విధానం, సడలించిన, ఎఫ్.డి.ఐ విధానం, నియంత్రణ సడలింపు వంటి విధానాలను నిర్ధారించడం.
- **పోటీ చట్టం** : తక్కువ జోక్యంతో పోటీ నిరోధక పద్ధతులను నివారించడం.

ప్రశ్న నెం.5 **2002, ప్రతిస్పర్ధ చట్టం యొక్క లక్ష్యాలు ఏమిటి ? (సవరించినట్లుగా) (చట్టం)**

భారతదేశంలోని మార్కెట్లలో పోటీ నిరోధక పద్ధతులను నివారించడం, పోటీని ప్రోత్సహించడం మరియు సుస్థిరపరచడం, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడం మరియు స్వేచ్ఛా వర్తకాన్ని కట్టుదిట్టం చేయడం కోసం సంఘాన్ని ఏర్పాటు చేయడానికి సంబంధించిన చట్టమని ఈ ప్రస్తావన తెలియజేస్తున్నది.

ప్రశ్న నెం.6 **చట్టంలోని లక్ష్యాలను ఎలా సాధించాలి ?**

2003, అక్టోబరు, 14 నుండి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన భారత ప్రతిస్పర్ధ సంఘం (సిసిఐ) సహకారం ద్వారా ఈ చట్టంలోని లక్ష్యాలను సాధించాలని భావించడమయింది.

ప్రశ్న నెం.7 **సిసిఐ కర్తవ్యాలు ఏమిటి ?**

భారత ప్రతిస్పర్ధ సంఘం విచారణ / దర్యాప్తు ప్రక్రియ ద్వారా పోటీ నిరోధక ఒప్పందాలు మరియు ఆధిపత్య దుర్వినియోగాలను నిషేధించడం అంతేగాక విలీనాలను క్రమబద్ధం చేయడం (విలీనాలు లేదా సమ్మేళనాలు లేదా సముపార్జనలు) వంటివి చేయాలి.

ఏదేని చట్టం (చట్టబద్ధ సాధికార సంస్థ) / కేంద్ర ప్రభుత్వం / ఒక రాష్ట్ర ప్రభుత్వం క్రింద ఏర్పాటు చేయబడిన ఒక ప్రాధికార సంస్థ నుండి అందిన నిర్దేశంపై పోటీ అంశాలకు సంబంధించి తన అభిప్రాయాన్ని తెలియజేయాలి.

పోటీ వాదాన్ని చేపట్టడం, ప్రజా అవగాహనను కల్పించడం మరియు పోటీ అంశాలపై శిక్షణను ఇవ్వడానికి కూడా సిసిఐకి అధికారం ఉంది.

ప్రశ్న నెం.8 **చట్టరీత్యా "ఒప్పందం" అంటే ఏమిటి ?**

పార్టీల మధ్య కుదుర్చుకున్న ఏదేని ఏర్పాటు లేదా అవగాహన లేదా సంఘటిత చర్య "ఒప్పందం"లో చేరి ఉంటాయి. లిఖిత పూర్వక లేదా లాంఛనప్రాయ లేదా చట్టంలో అమలు పరచదగినదిగా దీనిని ఉద్దేశించనవసరం లేదు.

**ప్రశ్న నెం.9 పోటీ నిరోధక ఒప్పందం అంటే ఏమిటి ?**

పోటీ నిరోధక ఒప్పందం అంటే పోటీపై గుర్తించదగిన ప్రతికూల ప్రభావం కలిగి ఉన్న ఒప్పందం అని అర్థం. పోటీ నిరోధక ఒప్పందంలో క్రింది అంశాలు చేరి ఉంటాయి. అయితే, వాటికే పరిమితం కాదు —

- ఉత్పత్తి మరియు / లేదా సరఫరా పరిమితికి ఒప్పందం ;
- మార్కెట్లను కేటాయించడానికి ఒప్పందం ;
- ధరను నిర్ణయించడానికి ఒప్పందం ;
- బిడ్ రిగ్గింగు లేదా మోసపూరిత బిడ్డింగు ;
- షరతుపై కొనుగోలు / అమ్మకం (ఏర్పాటు ఒప్పందం) ;
- ప్రత్యేక సరఫరా / పంపిణీ ఏర్పాటు ;
- పునర్ విక్రయ ధర నిర్వహణ ; మరియు
- నిర్విహించేందుకు తిరస్కరణ :

**ప్రశ్న నెం.10 ఆధిపత్య దుర్వినియోగంలో ఏమి చేరి ఉంటాయి ?**

పోటీ శక్తులను స్వతంత్రంగా నిర్వహించడానికి లేదా తన పోటీదారులు లేదా వినియోగదారులు లేదా మార్కెటును అనుకూలంగా ప్రభావితం చేయడానికి సంస్థకు వీలుకల్పించే సామర్థ్య స్థితిని ఆధిపత్యం నిర్దేశిస్తున్నది. ఆధిపత్య దుర్వినియోగ స్థితి సంస్థల మధ్య నిష్పాక్షిక పోటీని ఆటంకపరుస్తుంది. వినియోగదారులను దోపిడీ చేస్తుంది మరియు యోగ్యతను బట్టి ఆధిపత్య సంస్థతో పోటీపడడానికి ఇతర భాగస్వాములకు ఇది ఇబ్బందులను సృష్టిస్తుంది. ఆధిపత్య దుర్వినియోగ స్థితిలో ఈ క్రిందివి చేరి ఉంటాయి :

- అనుచిత షరతులు లేదా ధరలను విధించడం.
- దోపిడి ధర.
- ఉత్పత్తి / మార్కెటు లేదా సాంకేతిక అభివృద్ధిని పరిమితం చేయడం.
- ప్రవేశంలో అడ్డంకులను సృష్టించడం.
- అదేవిధమైన లావాదేవీలకు సారూప్యత లేని షరతులను వర్తింప చేయడం.
- మార్కెటు ప్రవేశ సౌలభ్యాన్ని నిరాకరించడం, మరియు
- ఒక మార్కెటులో ఆధిపత్య స్థితిని మరో మార్కెటులో లాభం పొందడానికి వినియోగించడం.

**ప్రశ్న నెం.11 పోటీ నిరోధక ఒప్పందాలు / ఆధిపత్య దుర్వినియోగంపై సంఘం ఎప్పుడు విచారణ ప్రారంభించవచ్చు ?**

- తన స్వాధీనంలోని సమాచారం మరియు పరిజ్ఞానం ఆధారంగా స్వతంత్రంగా ప్రారంభించవచ్చు లేదా
- సమాచారం అందిన మీదట, లేదా
- కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం లేదా చట్టబద్ధ ప్రాధికార సంస్థ నుండి నిర్దేశం అందిన మీదట.

**ప్రశ్న నెం.12 సమాచారం ఎవరు అందిస్తారు ?**

పోటీ నిరోధక ఒప్పందాలు మరియు ఆధిపత్య దుర్వినియోగ పరిస్థితికి సంబంధించిన సమాచారాన్ని ఎవరేని వ్యక్తి, వినియోగదారు, వినియోగదారు సంఘం సమకూర్చవచ్చు.

- వ్యక్తి, హిందు అవిభాజ్య కుటుంబం (హెచ్.యు.ఎఫ్), కంపెనీ, సంస్థ, వ్యక్తుల సంఘం (ఎఓపి), వ్యక్తుల మండలి (బిఓఐ), చట్టబద్ధ కార్పొరేషను, సహకార సంఘం, న్యాయ దృష్ట్యా కల్పిత వ్యక్తి, స్థానిక అథారిటీ మరియు దేశం వెలుపల నమోదైన సంస్థ మొదలైన వాటిలో చేరి ఉండే వ్యక్తి.
- వినియోగదారు అంటే, వ్యక్తిగతంగా వినియోగించుకోవడానికి లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉత్పత్తులను (వస్తు, సేవలు) కొనే వ్యక్తి.
- మధ్యస్థ ఖాతాదారులు కూడా సమాచారాన్ని అందించవచ్చు.

నిర్ణీత రుసుముతో పాటు నిర్ణీత ఫార్మెట్ ప్రకారంగా సమాచారాన్ని నిర్ధారించాల్సి ఉంటుంది. ప్రశ్న నెం.30, 31ల సమాధానాన్ని చూడండి.

**ప్రశ్న నెం.13 విచారణ కోసం ఎవరు నిర్దేశిస్తారు ?**

కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం లేదా ఏదేని చట్టం క్రింద ఏర్పాటు చేసిన అథారిటీ విచారణ కోసం నిర్దేశించనగును. కేంద్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి కంటే తక్కువ స్థాయి కాని అధికారి నిర్దేశంపై సంతకం చేయాలి.

**ప్రశ్న నెం.14 సంఘం స్వంతంగా విచారణ ప్రారంభించవచ్చా ?**

అవునండీ, తన స్వాధీనంలో ఉన్న సమాచారం లేదా పరిజ్ఞానం ఆధారంగా సంఘం స్వంతంగా విచారణ ప్రారంభించవచ్చు.

**ప్రశ్న నెం.15 సంఘం విచారణ ఏ విధంగా చేపడుతుంది ?**

స్వంతంగా లేదా సమాచారం లేదా నిర్దేశం అందిన మీదట, ప్రథమ దృష్ట్యా నమ్మదగిన కేసు అని సంఘం అభిప్రాయ పడినట్లయితే ఆ విషయాన్ని దర్యాప్తు చేసి, తనుకనుగొన్న విషయాలను సంఘానికి తెలియచేయాలని చట్టం క్రింద నియుక్తులైన డైరెక్టర్ జనరల్‌ను ఆదేశించాలి.

**ప్రశ్న నెం.16 దర్యాప్తు తరువాత సంఘం ఏమి చేస్తుంది ?**

డైరెక్టర్ జనరల్ (డిజి) నుండి దర్యాప్తు నివేదిక అందిన తరువాత

- సంఘం సంబంధిత కక్షిదారులకు దీనిని పంపవచ్చు.
- చట్టబద్ధ అథారిటీకి చెందిన నిర్దేశంపై దర్యాప్తు చేసినట్లయితే, సంబంధిత అథారిటీకి నివేదికను పంపడం తప్పనిసరి.
- డిజి, నివేదిక చట్టంలోని ఏదేని ఉల్లంఘనను కనుగొననట్లయితే, సంబంధిత కక్షిదారుల నుండి సంఘం అభ్యంతరాలను కోరాలి.
- అందిన ఏవేని అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత, సంఘం డిజి నివేదికను ఆమోదించ వచ్చు లేదా తదుపరి దర్యాప్తు చేయాలని డిజిని కోరవచ్చు లేదా స్వయంగా విచారణ చేయవచ్చు.
- పై స్థూల ప్రక్రియల ముగింపుగా, ఇది పోటీ నిరోధక ఒప్పందమా లేక ఆధిపత్య దుర్వినియోగమా లేదా రెండూనా అనే విషయాన్ని సంఘం నిర్ధారించాలి మరియు సంబంధిత కక్షిదారులను విచారించిన తరువాత, సముచిత ఉత్తర్వులను జారీ చేయాలి.

**ప్రశ్న నెం.17 పోటీ నిరోధక ఒప్పందాలు మరియు ఆధిపత్య దుర్వినియోగం అయిన సందర్భంలో సంఘం ఏ ఉత్తర్వులను జారీ చేయవచ్చు ?**

- విచారణ సమయంలో, పోటీ నిరోధక ఒప్పందం లేదా ఆధిపత్య దుర్వినియోగాన్ని కొనసాగించకుండా పార్టీని నిలుపుదల చేస్తూ సంఘం మధ్యంతర ఉత్తరువును జారీ చేయవచ్చు.
- సంస్థ యొక్క గత 3 (మూడు) ఆర్థిక సంవత్సరాల సగటు టర్నోవర్‌లో 10 శాతం కన్నా ఎక్కువ కాకుండా జరిమానాను సంఘం విధించవచ్చు. సంస్థల కూటమి విషయంలో, సంస్థల కూటమిలోని ప్రతి సభ్యునిపై అట్టి ఒప్పందం కొనసాగించిన ప్రతి సంవత్సరానికి తన లాభంలో మూడింతల వరకు లేదా అట్టి ఒప్పందం కొనసాగించిన ప్రతి సంవత్సరానికి తన టర్నోవర్‌లో 10 శాతం వరకు వీటిలో ఏది ఎక్కువైతే ఆ మొత్తాన్ని జరిమానాగా సంఘం విధించవచ్చు.

- విచారణ తర్వాత, పోటీ నిరోధక ఒప్పందం లేదా తన ఆధిపత్య దుర్వినియోగాన్ని నిలిపివేయాలని మరియు తిరిగి ప్రారంభించరాదని అపరాధి సంస్థను సంఘం ఆదేశించవచ్చును. అట్టి ఒప్పందాన్ని సవరించాలని కూడా సంఘం ఆదేశించవచ్చు.
- ఒక వేళ ఆధిపత్య స్థితిని అనుభవిస్తునట్లయితే అట్టి సంస్థ తన ఆధిపత్యాన్ని దుర్వినియోగం చేయకుండా చూడడానికి సంస్థను విభజించాలని సంఘం ఆదేశించవచ్చు.

**ప్రశ్న నెం.18 చట్టరీత్యా కాంబినేషన్ అంటే ఏమిటి ?**

**2011**, మార్చి 4వ తేదీగల ప్రకటన ద్వారా, కాంబినేషన్‌కు సంబంధించిన నిబంధనలు అమలులోకి వచ్చే తేదీగా **2011**, జూన్ 1వ తేదీని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

స్థూలంగా, అజమాయిషీ, వాటాలు, ఓటు హక్కులు లేదా ఆస్తులు సంపాదించడం, ఒక సంస్థపై ఒక వ్యక్తి అజమాయిషీని సంపాదించడం, పోటీ వ్యాపారంలో నిమగ్నమై ఉన్న ఇంకొక సంస్థపై అట్టి వ్యక్తి నియంత్రణ కలిగి ఉండటం మరియు ఆస్తులు లేదా టర్నోవర్ పరంగా చట్టంలో పేర్కొన్న పరిమితులను అధిగమించే సంస్థల మధ్య లేదా సంస్థలలో విలీనం మరియు సమ్మేళనం వంటివి కాంబినేషన్‌లో చేరి ఉంటాయి. కాంబినేషన్ భారతదేశంలోని సంబంధిత మార్కెట్ పరిధిలో పోటీపై గుర్తించదగిన తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తుందని లేదా కలిగించే అవకాశం ఉన్నట్లయితే, దీనిని సంఘం నిషేధించి, పరిశీలించవచ్చు.

**ప్రశ్న నెం.19 కాంబినేషన్ల విషయంలో పరిధులు ఏమిటి ?**

సంఘానికి ఆదేశిక ప్రకటన కోసం ఆస్తులు / టర్నోవర్ రూపంలో తగినన్ని ఎక్కువ పరిమితులకు ఈ చట్టం వీలుకల్పిస్తున్నది. టోకు ధర సూచి (హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్) లో మార్పులు లేదా రూపాయి లేదా విదేశీ కరెన్సీ మారకం ధరలలో హెచ్చు తగ్గులు ఆధారంగా, ప్రకటన ద్వారా, సంఘాన్ని సంప్రదించి, ప్రభుత్వం ప్రతి రెండు సంవత్సరాలకు పరిమితుల పరిధులను సవరించడానికి కూడా ఈ చట్టం వీలుకల్పిస్తున్నది.

విలీనమవుతున్న కక్షిదారుల ఉమ్మడి ఆస్తులు / టర్నోవర్ నిమిత్తం ప్రస్తుత పరిమితులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

- **సంస్థ స్థాయిలో :** భారతదేశంలో విలీనమవుతున్న సంస్థల ఉమ్మడి ఆస్తుల విలువ ఐఎన్ఆర్ **2,000** కోట్లకు మించుతుంది లేదా విలీనమవుతున్న సంస్థల ఉమ్మడి టర్నోవర్ ఐఎన్ఆర్ **6,000** కోట్లకు మించుతుంది. ఒక వేళ విలీనమవుతున్న సంస్థలలో ఒకటి లేదా రెండూ భారతదేశం వెలుపల కూడా ఆస్తులు / టర్నోవర్ కలిగి ఉన్న సందర్భంలో, విలీనమవుతున్న సంస్థల ఉమ్మడి ఆస్తుల విలువ భారతదేశంలో కనీసం ఐఎన్ఆర్ **1000** కోట్లతో సహా

**1000 మిలియన్ యుఎస్ డాలర్లు మించుతుంది. లేదా ఉమ్మడి టర్నోవరు విలువ భారతదేశంలో కనీసం ఐఎన్ఆర్ 3000 కోట్లతో సహా 1000 మిలియన్ యుఎస్ డాలర్లు మించుతుంది.**

- **బృందం స్థాయిలో : సముపార్జన తరువాత సంస్థకు సంబంధించిన నియంత్రణ, వాటాలు, ఆస్తులు లేదా ఓటింగు హక్కును సంపాదించుకుంటున్న బృందం లేదా విలీనం లేదా సమ్మేళనం తర్వాత మిగిలి ఉన్న సంస్థకు సంబంధించినట్టి బృందం భారతదేశంలో ఐఎన్ఆర్ 8000 కోట్ల కంటే ఎక్కువ విలువగల ఆస్తులు లేదా భారతదేశంలో ఐఎన్ఆర్ 24000 కోట్ల కంటే ఎక్కువ టర్నోవరు కలిగి ఉంటుంది. ఆ బృందం భారతదేశంలోను అలాగే భారతదేశం వెలుపల ఉన్నట్లయితే కనీసం ఐఎన్ఆర్ 1000 కోట్లతో పాటు 4 బిలియన్ యుఎస్ డాలర్లు కంటే ఎక్కువ ఆస్తులు లేదా భారతదేశంలో కనీసం ఐఎన్ఆర్ 3000 కోట్లతో పాటు 12 బిలియన్ యుఎస్ డాలర్లు కంటే ఎక్కువ టర్నోవర్ కలిగి ఉంటుంది.**

**ఈ చట్టంలో 'బృందం' నిబంధనను వివరించడమయింది. 'బృందాని' కి చెందిన రెండు సంస్థలలో ఒకటి 26 శాతం ఓటు హక్కును ఉపయోగించుకొనే స్థితిలో లేదా కనీసం 50 శాతం డైరెక్టర్లను నియుక్తులను చేసే స్థితిలో లేదా మరొక సంస్థ నిర్వహణ లేదా వ్యవహారాలను నియంత్రించే స్థితిలో ఉన్నట్లయితే, 2016, మార్చి, 4వ తేదీగల ప్రకటన ఎస్.ఓ.673 (ఇ) ద్వారా, ప్రకటనను ప్రచురించిన తేదీ నుండి ఐదు సంవత్సరాల గడువు కోసం చట్టంలోని 5వ విభాగంలో గల నిబంధనల ద్వారా ఇతర సంస్థలో ఓటింగు హక్కును యాభై శాతం కంటే తక్కువ వినియోగిస్తున్న "బృందాన్ని" ప్రభుత్వం మినహాయించింది.**

**పై పరిమితులను దిగువ పట్టిక రూపంలో చూపడమయింది.**

| | వర్తింపు చేయదగినవి | ఆస్తులు | | టర్నోవరు | |
|---|---|---|---|---|---|
| భారతదేశంలో | వ్యక్తిగత పార్టీలు | రూ.2,000 కోట్లు | | రూ.6,000 కోట్లు | |
| | బృందం | రూ.8,000 కోట్లు | | రూ.24,000 కోట్లు | |
| భారతదేశంలో మరియు భారతదేశం వెలుపల | | ఆస్తులు | | టర్నోవరు | |
| | | మొత్తం | మొత్తంలో కనీస భారతీయ భాగం | మొత్తం | మొత్తంలో కనీస భారతీయ భాగం |
| | వ్యక్తిగత పార్టీలు<br><br>బృందం | 1 బిలియన్ యుఎస్ డాలరు<br>4 బిలియన్ యుఎస్ డాలర్లు | రూ. 1000 కోట్లు<br><br>రూ. 1000 కోట్లు | 3 బిలియన్ యుఎస్ డాలర్లు<br>12 బిలియన్ యుఎస్ డాలర్లు | రూ. 3000 కోట్లు<br>రూ. 3000 కోట్లు |

**1 కోటి = 10 మిలియన్**

వస్తువు లేదా సేవల విక్రయాల విలువలను లెక్కలోకి తీసుకోవడం ద్వారా టర్నోవరును నిర్ధారించాలి. ఆర్థిక సంవత్సరంలో ఏదేని విలువ తగ్గింపు ద్వారా తగ్గించిన విధంగా వర్తింపులో తక్షణ పూర్వ ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదిత విలీనం వచ్చే తేదీన సంస్థ ఆడిట్ చేయబడిన ఖాతా పుస్తకంలో చూపిన విధంగా ఆస్తుల యొక్క పుస్తక విలువను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ఆస్తుల విలువను నిర్ధారించాలి. చట్టంలోని 5వ విభాగంలోగల (సి) వివరణలో నిర్దేశించబడిన బ్రాండు విలువ, సుహృద్భావ విలువ, లేదా మేథోసంపత్తి హక్కులు మొదలైనవి ఆస్తుల విలువలో చేరి ఉండాలి.

సంస్థ లేదా విభాగం లేదా వ్యాపారంలో ఒక భాగాన్ని సముపార్జిస్తూ స్వాధీనం చేసుకున్నప్పుడు మరో సంస్థలో విలీనమయిన లేదా సమ్మేళనమయిన సదరు భాగం లేదా విభాగం లేదా వ్యాపారం మరియు లేదా దానికి ఆపాదించే ఆస్తుల విలువ చట్టంలోని 5వ విభాగం క్రింద పరిమితుల లెక్కింపు ప్రయోజనం కోసం పరిగణనలోకి తీసుకొనే ఆస్తులు మరియు టర్నోవరుకు సంగతంగా ఉంటుందని 2017, మార్చి 29వ తేదీగల ప్రకటన నెం.ఎస్.ఓ 988 (ఇ) ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించింది.

ప్రశ్న నెం.20. **ఒక సంస్థ విలీనానికి ప్రతిపాదిస్తున్నప్పుడు సంఘానికి తెలియచేయాలా ?**

కాంబినేషన్ కుదుర్చుకోవడానికి ప్రతిపాదిస్తున్న ఒక సంస్థ డైరెక్టర్ల మండలి లేదా ఏదేని ఒప్పందాన్ని చేసుకోవడం లేదా ఇతర అధికార పత్రం[17] రాసుకోవడం ద్వారా అట్టి ప్రతిపాదన ఆమోదాన్ని పొందడానికి 30 రోజుల లోపల ప్రతిపాదిత కాంబినేషన్ వివరాలను వెల్లడిచేస్తూ నిర్ధారించిన నమూనాలో సంఘానికి తేలియజేయాలి.

ప్రశ్న నెం.21 **కాంబినేషన్ అమలులోకి రావడానికి నిర్బంధ నిరీక్షణ కాలం ఉంటుందా** ?

అవును. సంఘానికి తెలియజేసే తేదీ నుండి 210 రోజుల వ్యవధి వరకు లేదా సంఘం ఒక ఉత్తరువును జారీ చేసే వరకు ఇందులో ఏది ముందు అయితే అంతవరకు ప్రతిపాదిత విలీనం అమలులోకి రాలేదు. సదరు 210 రోజుల వ్యవధిలో సంఘం ఉత్తరువును జారీ చేయనట్లయితే విలీనాన్ని ఆమోదించినట్లుగా భావించడమవుతుంది.

[17] 30 రోజుల లోపల కాంబినేషన్ ను తెలిపే విషయం మినహాయింపుకు సంబంధించి 2017, జూన్ 29వ తేదీగల ప్రకటన విషయంలో ప్రకటన తేదీ నుండి ఐదు సంవత్సరాల కాలపరిమితి కోసం చట్టంలోని 6వ విభాగం మరియు 43 ఎ విభాగంలో గల (2 ఎ) ఉప విభాగంలోని నిబంధనలకు లోబడి చట్టంలోని 6వ విభాగంలో గల (2)వ ఉప విభాగంలో పేర్కొన్న ముప్పై రోజుల లోపల నోటీసు ఇవ్వడం నుండి ప్రతి వ్యక్తి లేదా సంస్థను కేంద్ర ప్రభుత్వం మినహాయించింది.

**ప్రశ్న నెం.22 కాంబినేషన్ దర్యాప్తుకు సంబంధించిన కార్యవిధానమేమిటి ?**

విలీనం ఆయా సంబంధిత మార్కెట్లో పోటీపై ప్రతికూల ప్రభావాన్ని కలిగించే అవకాశం ఉందని లేదా కలిగి ఉందని సంఘం అభిప్రాయపడినట్లయితే, అట్టి విలీనం విషయంలో ఎందుకు దర్యాప్తు నిర్వహించకూడదని పార్టీలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలి. సమాధానం వచ్చిన మీదట, పోటీపై విలీనం గుర్తించదగిన ప్రతికూల ప్రభావం కలిగి ఉందని లేదా కలిగిస్తుందని సంఘం ప్రథమ దృష్ట్యా అభిప్రాయపడినట్లయితే ప్రజల నుండి అభ్యంతరాలను ఆహ్వానిస్తూ వివరాల ప్రచురణకు, వాటి విచారణకు ఆదేశించవచ్చు. విలీనం వల్ల ప్రభావితం కాబోయే ఎవరేని వ్యక్తికి తన అభ్యంతరాలను దాఖలు చేయమని సంఘం ఆహ్వానించవచ్చు. నోటీసులో వెల్లడించిన సమాచారం ఖచ్చితమైనదేనా మరియు విలీనం పోటీపై ప్రతికూల ప్రభావం చూపబోతుందా అనే విషయాన్ని కూడా సంఘం విచారించవచ్చు.

**ప్రశ్న నెం.23 కాంబినేషన్ విషయంలో సంఘం ఎలాంటి ఉత్తరువులను జారీ చేయవచ్చు ?**

- ఆయా సంబంధిత మార్కెట్లో పోటీపై గుర్తించదగిన ప్రతికూల ప్రభావం కనుగొననట్లయితే విలీనాన్ని సంఘం ఆమోదించాలి.
- పోటీపై గుర్తించదగిన ప్రతికూల ప్రభావం ఉన్నట్లయితే విలీనాన్ని సమ్మతించకూడదు.
- తగిన మార్పులు ప్రతిపాదించవచ్చు.

**ప్రశ్న నెం.24 పోటీ నిరోధక ఒప్పందంపై సమాచారం ఇచ్చే ఎవరేని వ్యక్తికి సంబంధించి ఏదేని ఉదారతను కల్పించడమవుతుందా ?**

చట్టంలోని 46వ విభాగం సంస్థల కూటమి గురించి సంపూర్ణ, వాస్తవ, కీలక సమాచారం అందించే సంస్థల కూటమి సభ్యునిపై తక్కువ జరిమానా విధించడం ద్వారా ఉదారత చూపే అధికారాన్ని సంఘానికి కల్పిస్తుంది. సంస్థల కూటమిని కనుగొని, దర్యాప్తు చేయడంలో దోహదపడేలా ఏదేని పోటీ నిరోధక ప్రవర్తనకు పాల్పడకుండా పార్టీలను ప్రోత్సహించడానికి ఈ పథకాన్ని రూపొందించడమయింది.

**ప్రశ్న నెం. 25 పార్టీల తరుపున సంఘం సమక్షంలో ఎవరు ప్రాతినిధ్యం వహిస్తారు ?**

ఒక వ్యక్తి లేదా సంస్థ స్వయంగా గానీ లేదా ఎవరేని తన అధికారుల ద్వారా గానీ హాజరు కావచ్చు. లేదా ఒకరు లేదా అంత కంటే ఎక్కువ మంది చార్టర్డ్ అకౌంటెంట్స్ లేదా కంపెనీ సెక్రటరీలు లేదా కాస్ట్ అకౌంటెంట్స్ లేదా లీగల్ ప్రాక్టీషనర్లకు సంఘం సమక్షంలో ఆయన లేదా సంస్థ కేసుకు ప్రాతినిధ్యం వహించేందుకు అధికారం కల్పించవచ్చు.

ప్రశ్న నెం.26 **పోటీ విధానంపై ఎవరు నిర్దేశం చేయవచ్చు ?**

పోటీకి సంబంధించి లేదా ఏదేని ఇతర విషయంలో పాలసీ రూపకల్పనలో కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం సంఘానికి నిర్దేశించడం ద్వారా సంఘం అభిప్రాయం కోరవచ్చు.

ప్రశ్న నెం.27 **పోటీ అంశం పై ఎవరు నిర్దేశం చేయవచ్చు ?**

కార్యవ్యవహారాల మేరకు పార్టీ ఉత్తరువుపై గానీ లేదా తన స్వంత ప్రతిపాదనపై గానీ తన సమక్షంలో కార్యవ్యవహారాలు జరుగుతుండగా ఉత్పన్నమయ్యే పోటీ అంశంపై అభిప్రాయం కోసం ఏదేని శాసనబద్ధ సంస్థ సంఘానికి నిర్దేశం చేయవచ్చు.

ప్రశ్న నెం.28 **చట్టబద్ధ ప్రాధికార సంస్థకు ప్రతిస్పర్ధ సంఘం నిర్దేశాన్ని చేయవచ్చా ?**

కార్యవ్యవహారాల మేరకు పార్టీ ఉత్తరువుపై గానీ లేదా తన స్వంత ప్రతిపాదనపై గానీ తన సమక్షంలో కార్యవ్యవహారాలు జరుగుతుండగా ఉత్పన్నమయ్యే సంబంధిత అంశంపై అభిప్రాయం కోసం సంఘం శాసనబద్ధ సంస్థకు నిర్దేశం చేయవచ్చు.

ప్రశ్న నెం.29 **ప్రతిస్పర్ధ సంఘం యొక్క ఏదేని ఉత్తరువుపై అప్పీలు నిబంధనలేమిటి ?**

చట్టంలోని నిర్దిష్ట విభాగాల క్రింద విలీన ప్రకటన, సంఘం విచారణ మరియు జరిమానాలకు సంబంధించిన ఉత్తరువుల వంటి సంఘం జారీ చేసిన ఏదేని ఆదేశం, చేసిన నిర్ణయం లేదా జారీచేసిన ఉత్తరువుపై అపీళ్ళను విచారించి పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ కంపెనీ న్యాయ అప్పిలేటు ట్రిబ్యునల్ (ఎన్.సి.ఎల్.ఏ.టి) ను ప్రకటించింది.

సంఘం ఉత్తరువు / ఆదేశం / నిర్ణయం అందిన 60 రోజుల లోపల అప్పీలును దాఖలు పరచాల్సి ఉంటుంది.

ఎన్.సి.ఎల్.ఏ.టి ఆదేశం, నిర్ణయం లేదా ఉత్తరువు వల్ల నష్టపోయిన వ్యక్తి ఆదేశం, నిర్ణయం లేదా ఉత్తరువు అందిన తేదీ నుండి 60 రోజుల లోపల భారత సుప్రీంకోర్టుకు అప్పీలు చేయవచ్చు.

ప్రశ్న నెం.30 **సమాచారం ఎలా దాఖలు చేయాలి ?**

- పిన్ కోడ్, టెలిఫోన్ & ఫాక్స్ నెంబరు మరియు ఇ-మెయిల్ అడ్రస్సుతో మీ పూర్తి పోస్టల్ చిరునామాను తెలపండి. చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించినట్లు అరోపించబడిన సంస్థ (ల) చట్టబద్ధమైన పేరు మరియు చిరునామా(ల)ను పేర్కొనండి.

- వాస్తవాంశాల వివరణ నమూనాలో అధీకృత వ్యక్తి సమాచారంపై తగువిధంగా సంతకం చేయాలి. చట్టంలోని ఆరోపిత ఉల్లంఘనల వివరాలను అందులో పొందుపరచాలి. దీనితో పాటు సమర్థ దస్తావేజులు, అఫిడవిట్లు మరియు సాక్ష్యం ఉండాలి.
- సంఘానికి తెలిపే ఏదేని సమాచారం లేదా నిర్దేశం లేదా సమాధానాలను కార్యదర్శి లేదా అధీకృత అధికారిని సంభోదించి స్వయంగా లేదా రిజిస్టర్డు పోస్టు లేదా కొరియర్ సర్వీసు లేదా నకలు ద్వారా కార్యదర్శికి పంపాలి.
- కొత్త ఢిల్లీలోని భారత ప్రతిస్పర్థ సంఘం (పోటీ నిధి) పేరిట చెల్లించదగు డిమాండు డ్రాఫ్టు లేదా పే ఆర్డరు లేదా బ్యాంకు చెక్కు లేదా కొత్త ఢిల్లీ, భికాజి కామా ప్లేస్ లోని పంజాబ్ నేషనల్ బ్యాంకులో గల భారత ప్రతిస్పర్థ సంఘం (పోటీ నిధి) ఖాతా నెంబరు **1988002100187687** కు ఎలక్ట్రానిక్ క్లియరెన్స్ సర్వీసు (ఇసిఎస్) ద్వారా నేరుగా జమచేయడం ద్వారా రుసుము చెల్లించిన రుజువు సంఘానికి మీరు దాఖలు చేసే సమాచారంతో పాటు ఉండాలి.
- సమాచారం దాఖలు చేయడానికి సంబంధించిన నిర్దిష్ట కార్యవిధానం యొక్క పూర్తి వివరాల కోసం "సమాచారం ఎలా దాఖలు చేయాలి"? అనే పేరుగల బుక్‌లెట్‌ను లేదా సంఘం వెబ్‌సైట్‌లో లభ్యంగా ఉన్నట్టి 2009, భారత ప్రతిస్పర్థ సంఘం (సాధారణ) నిబంధనలను కూడా దయచేసి చూడండి.

ప్రశ్న నెం.31 **నిర్ధారిత రుసుములు ఏమిటి ?**

నిర్ధారిత రుసుములు క్రింది విధంగా ఉన్నాయి :

ఎ) వ్యక్తిగత, లేదా అవిభాజ్య హిందూ కుటుంబం (హెచ్.యు.ఎఫ్), లేదా ఆయా చట్టాల క్రింద తగువిధంగా నమోదైన ప్రభుత్వేతర సంస్థ (ఎన్.జి.ఓ), లేదా వినియోగదారు సంఘం, లేదా సహకార సంస్థ, లేదా ట్రస్టు విషయంలో రూ.5000/- (ఐదు వేల రూపాయలు మాత్రమే).

బి) గత సంవత్సరంలో రూ. ఒక కోటి వరకు టర్నోవరు కలిగి ఉన్న సంస్థలు, కంపెనీల విషయంలో రూ.20,000 (ఇరవై వేల రూపాయలు మాత్రమే), మరియు

పైన పేర్కొన్న (ఎ) లేదా (బి) ఖండం వర్తించని సందర్భంలో రూ. 50,000/- లు (యాభై వేల రూపాయలు మాత్రమే).

## నిబంధనలు


### భారతీయ ప్రతిస్పర్థ సంఘం ప్రకటించిన నిబంధనలు

| సంఖ్య | శీర్షిక | నిబంధనల తేదీ |
|---|---|---|
| 1. | 2016, సిసిఐ (కాంబినేషన్‌లకు సంబంధించిన వ్యాపార లావాదేవీల విషయంలో కార్యవిధానం) సవరణ నిబంధనలు. | 07-01-2016 |
| 2. | 2015, సిసిఐ (కాంబినేషన్‌లకు సంబంధించిన వ్యాపార లావాదేవీల విషయంలో కార్యవిధానం) సవరణ నిబంధనలు. | 01-07-2015 |
| 3. | 2014, సిసిఐ (నిపుణులు మరియు వృత్తి నిపుణులను నియమించడానికి కార్యవిధానం) సవరణ నిబంధనలు. | 21-11-2014 |
| 4. | 2014, సిసిఐ (ద్రవ్య సంబంధ జరిమానాను తిరిగి రాబట్టే విధానం) సవరణ నిబంధనలు. | 30-07-2014 |
| 5. | 2014, సిసిఐ (కాంబినేషన్‌లకు సంబంధించిన వ్యాపార లావాదేవీల విషయంలో కార్యవిధానం) సవరణ నిబంధనలు. | 08-03-2014 |
| 6. | 2013, సిసిఐ (సాధారణ) సవరణ నిబంధనలు (2013 లో నెం. 2) | 08-10-2013 |
| 7. | 2013, సిసిఐ (కాంబినేషన్ లకు సంబంధించిన వ్యాపార లావాదేవీల విషయంలో కార్యవిధానం) సవరణ నిబంధనలు. (2013 లో నెం.1) | 04-04-2013 |
| 8. | 2012, సిసిఐ (కాంబినేషన్‌లకు సంబంధించిన వ్యాపార లావాదేవీల విషయంలో కార్యవిధానం) సవరణ నిబంధనలు. (2012 లో నెం. 1). | 23-02-2014 |
| 9. | 2011, సిసిఐ (సాధారణ) సవరణ నిబంధనలు (2011లో నెం.2) | 22-11-2011 |
| 10. | 2011, సిసిఐ (కాంబినేషన్‌లకు సంబంధించిన వ్యాపార లావాదేవీల విషయంలో కార్యవిధానం) నిబంధనలు. (2011 లో నెం. 3) | 11-05-2011 |
| 11. | 2011, సిసిఐ (సాధారణ) సవరణ నిబంధనలు (2011లో నెం. 1) | 04-04-2011 |
| 12. | 2011, సిసిఐ (ద్రవ్య సంబంధిత జరిమానాన్ని తిరిగి రాబట్టే విధానం) నిబంధనలు (2011 లో నెం. 1) | 08-02-2011 |
| 13. | 2010, సిసిఐ (సాధారణ) సవరణ నిబంధనలు (2010 లో నెం. 1) | 20-10-2010 |
| 14. | 2009, సిసిఐ (ఉత్పత్తి వ్యయ నిర్ధారణ) నిబంధనలు (2009 లో నెం. 6) | 20-08-2009 |
| 15. | 2009, సిసిఐ (సాధారణ) సవరణ నిబంధనలు (2009 లో నెం. 5) | 20-08-2009 |
| 16. | 2009, సిసిఐ (తక్కువ జరిమానా) నిబంధనలు (2009 లో నెం. 4) | 13-08-2009 |
| 17. | 2009, సిసిఐ (సాధారణ) నిబంధనలు (2009 లో నెం.2) | 22-05-2009 |
| 18. | 2009, సిసిఐ (వ్యాపార లావాదేవీల కోసం సమావేశం) నిబంధనలు (2009 లోనెం.3) | 21-05-2009 |
| 19. | 2009, సిసిఐ (నిపుణులు మరియు వృత్తి నిపుణులను నియమించడానికి కార్యవిధానం) నిబంధనలు (2009 లో నెం. 1) | 15-05-2009 |

# Advocacy Booklets

by


Competition Commission of India

























Above booklets are available at
www.cci.gov.in

Fair Competition
For Greater Good

COMPETITION COMMISSION OF INDIA

10th Floor, Office Block - 1, Kidwai Nagar (East),
Opposite Ring Road, New Delhi: 110023, India
EPABX Board Number011-24664100,
FAX Number 011-20815022
Web: cci.gov.in
Email: advocacy@cci.gov.in